# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, డిసెంబరు 7, 2005

**12 వ శా. స. V స. వాల్యూం -- VIII నంబరు --4**

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 16

## WEDNESDAY, THE 7th DECEMBER, 2005

**12 L.A. V S. VOL-- VIII No. - 4**

**16 - Agrahayan , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీమతి కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. అశోక్‌రావు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

## ( ఐదవ సమావేశము : నాల్గవరోజు )

## బుధవారము, డిసెంబరు 7, 2005

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
4 నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)
5. ప్రకటన

6. సభా సమక్షములో ఉంచిన పత్రములు
7. సభా సమక్షంలో పెట్టిన పత్రములు
8. జీరోఅవర్
9. సంతాప ప్రతిపాదన
    1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ గారి మృతి పట్ల
    2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సి. నారాయణ రెడ్డి గారి మృతి పట్ల
10. సభా కార్యక్రమము
11. లఘు చర్చ

అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమము, రిజర్వేషన్ల గురించి

----------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Eight adjournment motions have been received. First adjournment motion given notice of by Sri T.Devender Goud Garu and others regarding failure of the Government in supplying power to the Rabi crop, is disallowed.

The other adjournment motion given notice of by Dr.G.Vijaya Rama Rao Garu and others regarding free power supply for 12 hours a day to the ryots depending on irrigation bore wells in Telangana region, is disallowed.

The other adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding forcible collection of electricity charges from Scheduled Castes, Scheduled Tribes and other weaker sections in the State, is disallowed.

The other adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding reconstitution of Regional Development Boards for development of Telangana region, is also disallowed.

The other adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding illegal action of A.P.C.P.D.C.L. in fixing the meters of domestic power consumers on the electrical poles in Hyderabad City, is also disallowed.

The other adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding various problems like severe traffic, law and order, drainage system etc., faced by the people of twin cities of Hyderabad and Secunderabad, is also disallowed.

The other adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding formation of Metpalli Revenue Division, is also disallowed.

The last adjournment motion given notice of by Sri L.Raja Rao Garu regarding filling up of backlog vacancies of Scheduled Castes, Scheduled Tribes and Backward Classes in the State, is disallowed.

So all the eight adjournment motions have been disallowed. Hon'ble Members may use the other options to raise the issues.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) : తెలంగాణ ప్రాంతీయ బోర్డును ఏర్పాటు చేయాలి. 610 జి.ఓ.ను అమలుపరచాలి అధ్యక్షా.

డా.జి. విజయరామారావు (ఘన్‌పూర్): అధ్యక్షా, గతంలో ప్రభుత్వం అనేకసార్లు చెప్పింది. రబీ పైరుకు సంబంధించి ఉచిత విద్యుత్ ఇస్తామని, నిరంతరాయంగా, నిర్విరామంగా విద్యుత్ ఇస్తానని గతంలో ప్రభుత్వం వాగ్దానం చేసింది. తద్వారా తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న మెట్ట ప్రాంత రైతాంగానికి ........

మిస్టర్ స్పీకర్ : అవునండీ, ఈరోజు.. we have identified some issues to be posted under Short Discussion. Some of them will be covered today. The other issues which are not covered, will be taken up under different rules.

SRI AKBARUDDIN OWAISI(చాంద్రాయణ గుట్ట) : Sir, the action of A.P.C.P.D.C.L. in fixing the meters on the electrical poles is illegal.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమయత్‌నగర్) : హైదరాబాద్ సిటిలో ట్రాఫిక్ సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి....

డా.జి. విజయరామారావు : రాష్ట్రంలో జలాశయాలన్నీ నిండి ఉన్నాయి. కాబట్టి తగినంత జల విద్యుత్ ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం మనకు ఉంది. కాబట్టి నిరంతరాయంగా రైతులకు రబీ పంటలో విద్యుత్ ఇవ్వడానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? విద్యుత్ ఉత్పత్తి చేయకుండా రైతులకు ఇవ్వకుండా చేయాలని తీసుకున్న ప్రభుత్వం నిర్ణయం రైతాంగ వ్యతిరేక నిర్ణయం.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు షార్ట్ డిస్కషన్ కింద కొన్ని లిస్ట్ అయి ఉన్నాయి. దాంట్లో కవర్ కాని ఇష్యూస్ ఉంటే మీరు వేరే రూల్ కింద రండి. There are lots of problems. But the problem here is to regulate the time of the House.

డా.జి. విజయరామారావు : అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం రీకన్సిడర్ చేయాలి. రైతులకు అనుకూలంగా మెట్ట ప్రాంత రైతులకు అనుకూలంగా వ్యవసాయానికి నిరంతరాయంగా, నిర్విరామంగా విద్యుత్ సరఫరా చేయవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఈరోజు ఎనిమిది అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. మీ ఇష్యూస్ గురించి I know that these issues are all important. I am not disputing. అయితే వాటిని ఏ రూల్ కింద టేకప్ చేయాలో నిర్ణయం చేద్దాము. Some of them are already covered under Short Discussion. Adjournment motions have been disallowed. Let us go ahead with Question Hour.

(అన్ని ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు)

(తెలంగాణ ప్రాంతీయ బోర్డును ఏర్పాటు చేయాలి, 610 జి.ఓ.ను అమలుచేయాలి అంటూ సి.పి.ఐ. కి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

మిస్టర్ స్పీకర్ :అవునండీ మీకు అవకాశం వస్తుంది. మీకు ఉన్న ఆప్షన్స్ యుటిలైజ్ చేసుకోండి.

( "రబీ వరి సాగుపై విధించిన ఆంక్షలు పూర్తిగా వెంటనే ఎత్తి వేయాలి " అని వ్రాసి ఉన్న ప్లకార్డులను టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రదర్శించసాగారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

(తెలంగాణ రైతాంగానికి రోజుకు 12 గంటలపాటు విద్యుత్ ఇవ్వాలి అని వ్రాసి ఉన్న ప్లకార్డులను టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రదర్శించసాగారు)

(తెలంగాణ ప్రాంతీయ బోర్డును ఏర్పాటు చేయాలి, 610 జి.ఓ.ను అమలుచేయాలంటూ సిపిఐ కి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

మిస్టర్ స్పీకర్ : స్లోగన్స్ ఇవ్వడేమిటండీ? You please take it up in a proper form. After the Question Hour, meet me in my chamber. I will find a way-out. You are losing time. First Hour is Question Hour. You will lose Question Hour. You give me notice under a different rule. I will examine it.

డా.జి. విజయరామారావు : విద్యుత్ ఇవ్వరాదని నిర్ణయం తీసుకోవడంతో తెలంగాణ ప్రాంత మెట్ట రైతాంగాకి తీవ్రమైన అన్యాయం జరుగుతుంది........

మిస్టర్ స్పీకర్ : అవునండీ, క్వశ్చన్ అవర్ తరువాత అవన్నీ వస్తాయి. Question Hour is important. You will lose your Question Hour. First we have to complete Question Hour. Meet me in my chamber after Question Hour. I will suggest in which form you can take it up. ప్రశ్నోత్తరాల తరువాత come to my chamber. కాని ఈ విధంగా చేస్తే, you will lose time.

(ప్రతిపక్ష సభ్యులు నిలబడి అంతరాయం కొనసాగిస్తూనే ఉన్నారు)

I cannot allow discussion. Eight adjournment motions are received. ఈ రోజు ఎనిమిది అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. అవన్నీ టేకప్ చేయాలంటే ఎట్లా?

DR. G. VIJAYA RAMA RAO: Is it not a pertinent issue, Sir?

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు 8 అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఉన్నాయి. How can we reach a consensus when eight different issues are raised at the same time?

శ్రీ పి. కేశవ్ ((ఉరవకొండ): ప్రధానంగా అన్నీ ఒకే అంశం మీద ఉన్నాయి సార్.

మిస్టర్ స్పీకర్ : అన్ని ఇష్యూలు ఇంపార్టెంటే. I am not saying that yours alone is important and others are not. You are well within your right. But I have to find a way-out.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

You meet me in my chamber. I will suggest a way-out. Each party has got allocated time. Under different provisions you can use that. You meet me in my chamber. There is nothing more than that. మీరు ఇచ్చిన వాయిదా తీర్మానాలను చదివి వినిపించాను. ఆ వాయిదా తీర్మానాలను ఏ రూపంలో చర్చకు తీసుకోవాలో నేను మీకు సలహా ఇస్తాను. You meet me in my chamber. It is now Question Hour. You already lost ten minutes. We will take up Question Hour. That is enough now.

డా.జి. విజయరామారావు : రబీలో వరి పంటకు విద్యుత్ సరఫరా చేయమని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తెలంగాణ ప్రాంతానికి విద్యుత్ ఇవ్వకుండా, రైతులకు వ్యతిరేకంగా ప్రత్యేకంగా తెలంగాణ ప్రాంత రైతులకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం అది.

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. That's enough. మీకు మార్గాలు చెప్పాను. I said that I would find a way-out. చర్చించడానికి మార్గాలు చూపిస్తాను. Kindly cooperate with me. I will find a way-out.

(అన్ని ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

You are losing time. I will take up Question Hour now.

శ్రీ పి.కేశవ్ : హర్యానా బియ్యం తినిపిస్తున్నారు సార్ రోశయ్యగారు. హర్యానా నుండి తెప్పించుకుంటున్నారు.

Now I am going on to Question Hour. I request the members to take their seats. మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, 610 జి.ఓ.ను అమలు చేయాలి. తెలంగాణ ప్రాంతీయ బోర్డు ఏర్పాటు చేయాలి.

మిస్టర్ స్పీకర్ : మీ ఆవేదన నాకు అర్థమయింది. మీరు నా ఛాంబర్స్‌కు వచ్చి కలవండి. I will find a way-out. I cannot take it up immediately because it has already been disallowed. It cannot be allowed.
ఉ.8.40

MR.SPEAKER: It cannot be allowed. ప్రశ్నోత్తరాలు టేకప్ చేద్దాం. నేను చెప్పాను, you meet me in my chamber. I will find a way-out.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా కలక్టరేట్స్ వద్ద ఆందోళనలు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : వెంకట రెడ్డి గారూ, విజయరామారావు గారూ, You cooperate with me. You meet me in my chamber. I will find a way-out. మీరు లేవనెత్తిన అంశాలను ఏ రూలు కింద ఏ విధంగా తీసుకోవాలో we will find a way-out. ఇది ప్రశ్నోత్తరాల సమయం, ప్రశ్నోత్తరాలే తీసుకుందాం. Kindly cooperate with me.

డా. జి. విజయరామారావు : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంటు.

మిస్టర్ స్పీకర్ : నా ఛాంబర్సులో కలవండి. I will definitely suggest a way-out. వెంకట రెడ్డి గారూ, You meet me in my chamber. ఏ రూలు, ప్రొవిజన్‌లో వస్తుందో చూసి, ఏదో ఒక రూలు కింద I will try to help you.

( సభ్యులు శ్రీ పల్లా వెంకటరెడ్డి, శ్రీ జి. దేముడు, శ్రీ ఇ. రాజేందర్ తమ సీట్ల నుంచి ముందుకు వచ్చి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ, 'ప్రాంతీయ బోర్డులను ఏర్పాటు చేయాలి', ' 610 జీవోను అమలు చేయాలి' అంటూ నినాదాలు చేయసాగేరు.)

మిస్టర్ స్పీకర్ : వినండి. Issue is important. ఒకేసారి అందరూ మాట్లాడితే ఎలా? 8 అడ్జర్నుమెంటు మోషన్సు వచ్చాయి. వాటిని డిసెలవ్ చేస్తూ, I have advised you that I would help you in finding a way-out. ఇద్దరు మాట్లాడితేనే వినబడదు, 8 మంది మాట్లాడితే ఎలా వినబడుతుంది? ఇక్కడ కూర్చుని మాట్లాడటానికి వీలుండదు కదా? You meet me in my chamber. You should appreciate the Chair's concern to facilitate you. మీరు కూర్చోండి. మీరు ఎడ్వయిజ్ చేయండి. You meet me in my chamber.

శ్రీ చాడా వెంకట రెడ్డి : గవర్నమెంటుని రియాక్షను చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంటు జవాబు చెప్పేది ఏమీ లేదు. కూర్చోండి. This is Question Hour. ఇప్పటికే 15 నిమిషాలు దాటి పోయింది. గౌరవ సభ్యులు దయచేసి మీ సీట్సులో కూర్చోండి. నేను మీకు సజెస్టు చేశాను. That is enough. There is nothing more than that.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ప్రాంతీయ బోర్డులను ఏర్పాటు చేయాలి.

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డి గారూ, మీరు లేవనెత్తిన ఇష్యూలోకి పోవడం లేదు. దానిని ఏ విధంగా చర్చించాలో అనేది మాట్లాడండి. I will find a way-out. మీ టైము, మిగతా వారి టైము అంతా ఛాంబర్సులో ఫైనలైజ్ అవుతుంది. అక్కడ కలవండి.

డా. జి. విజయ రామారావు : వరి పంటకు సంబంధించిన అంశం సార్.

డా.(శ్రీమతి) జె. గీతారెడ్డి : అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం అవునండి.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారూ, ఒక్క నిముషం ఆగండి. I have made my stand very clear. నేను చెప్పాను. ఈ రోజు 8 అడ్జర్న్‌మెంటు మోషన్సు వచ్చాయి. అన్నింటికీ రియాక్టు కావడానికి this is not the forum because they have been disallowed. మీరు లేవనెత్తిన అంశాలను ఏ రూలు కింద తీసుకోవాలో I have suggested to you to meet me in my chamber and we will finalise. I will facilitate these issues in the proper form. దీనికి సహకరించండి. ఇప్పటికే మనం 15 నిముషాల సమయం కోల్పోయాం. I cannot continue in the state of this pandemonium. అందుకోసం దయచేసి, మీరు లేవనెత్తిన అడ్జర్నుమెంటు మోషన్సును అన్నింటినీ నేను చదివి, హౌసు ముందుకు తెచ్చాను. తర్వాత డిసెలవ్ చేశాను. I said I will take up in different forms after Question Hour. ఇన్ని ప్రొవిజన్సు పెట్టుకున్నాక why should you insist on adjournment? దానికి మీకు అవకాశాలున్నాయి. ఉన్న తర్వాత why should you be in a state of pandemonium? అవకాశాలు లేకపోతే I will agree. If the issue is of more important nature, you raise it in Zero Hour. Government will take note of it. మీరంతా సీనియర్ మెంబర్లు . ఏ రూలు కింద మాట్లాడాలో నేను చెప్పాల్సిన అవసరం లేదు. As a matter of principle you should agree. Don't compel the Chair to be harsh. This is not proper.

నేను మీకు మార్గాలు చూపించాను వెంకటరెడ్డి గారూ. No this is not proper. నేను మీకు చెప్పాను. ప్రభుత్వం రియాక్టు కావాలంటే ఎట్లా? మీరు లేవనెత్తిన అంశాలన్నీ ఏ విధంగా చర్చ చేయాలో, as the Chair has come forward to facilitate the subject to be discussed, చర్చించడానికి అవకాశం ఉంది. జీరో అవర్లో మీకున్న హక్కును నేను ఎందుకు ఆపుతాను? You are well aware of the rules. I need not enlighten the Hon'ble Members. If you have any difficulty, I will definitely guide you on that. పోయి కూర్చోండి. You can take it up in Zero Hour.

డా. జి. విజయ రామారావు : మాది ప్రత్యేకమైన అంశమండి.

MR.SPEAKER: Please meet me in my chamber then.

## నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విశాఖపట్నంలో ఫార్మాసిటీ ఏర్పాటు

ప్రశ్న నెం. 21(3978)

సర్వశ్రీ ఆర్. సూర్యప్రకాశరావు,(రాజమండ్రి) ఎస్. ఉదయభాను,(జగ్గయ్య పేట) కె. వెంకటరెడ్డి(నల్గొండ) – గౌరవనీయులైన పర్యాటక, భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ప్రభుత్వం విశాఖపట్నంలో జవహర్లాల్ నెహ్రూ ఫార్మా సిటీని నెలకొల్పుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఫార్మాసిటి ప్రస్తుతం ఏ దశలో ఉంది? ఎప్పటిలోగా నెలకొల్పుతారు?

**పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి ( డా.(శ్రీమతి) జె. గీతారెడ్డి ) :**

అ. అవునండి.

ఆ. 2005, ఏప్రిల్ కేంద్ర ప్రభుత్వం నుండి పర్యావరణ ఆమోదాన్ని పొందడమయింది. ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాలను పరిష్కరించడం కోసం కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు (సిఇటిపి) అండ్ ల్యాండ్‌ఫిల్‌కు సంబంధించిన పనులు

ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇవి 2006, జూన్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. ఇవి పూర్తయిన తర్వాత, ఫార్మా సిటీలో ఫార్మాయూనిట్లు తమ వ్యక్తిగత ప్లాంట్లను నెలకొల్పగలవు.

## సభా కార్యక్రమము

( డా. జి. విజయ రామారావు నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీకు వేరే రూల్సు లేవా? You are a senior member. If you think that the matter is of utmost importance, your party will get an opportunity. అది ఏ రూలు కింద ఉందో You meet me in my chamber. నేను ఆప్షన్సు క్లోజ్ చేయలేదు కదా? ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, we will have to decide and I will talk to you. మీరు ప్రశ్నోత్తరాలను కోల్పోతున్నారు. Each member cannot stall the House like this. It is not proper. ఈ విధంగా చేస్తూ పోతే బాగుండదు. ఒక్కొక్క పార్టీ ఈ హౌసును ఈ విధంగా స్టాల్ చేస్తూ పోతే ఎట్లా? This is the agenda we have finalised. అందరం కూర్చుని నిర్ణయం తీసుకున్నాం.

డా. జి. విజయ రామారావు : ఇది సీరియస్ మేటర్ కాదా?

MR.SPEAKER: If it is a serious matter, you take it up in Zero Hour. Who is stopping you? You cannot get into a situation like this. నేను మీకు చెప్పేను కదా? మీరు లేవనెత్తిన అంశాలు సీరియస్ కాదని ఎవరూ చెప్పడం లేదు. If it is of utmost importance, I will give top most priority. You meet me in my chamber.
ఉ.8.50

మిస్టర్ స్పీకర్ : మీరు లేవనెత్తిన అంశం ముఖ్యమైంది కాదని నేను అనడం లేదు. I am not closing this.

డా. జి.విజయ రామారావు : రేపు ఎజెండాలో తీసుకుంటారా ?

MR. SPEAKER: You please meet me in my Chambers. We can't discuss here. This is a bad precedent. I have been repeatedly assuring you. Whenever your Party turn comes, it will come up.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

శ్రీ ఆర్.సూర్య ప్రకాశరావు : అధ్యక్షా, స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఈ సభను, ఎన్నో ఆశలతో ప్రజలు తమ ఆశలు నెరవేరుతాయని ఆశిస్తున్న ఈ సభను ఆర్డర్‌లోకి తెచ్చినందుకు తమకు ముందర కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. వెనుకబడిన ప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలలో ఫార్మాసిటీ మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వెనుకబడిన ఈ ప్రాంతాల లో త్వరితగతిన ఫార్మాసిటీ రావలసి వుంది. ప్రస్తుతం ఉత్తరాంచల్, హిమాచల్ ప్రదేశ్, చండీఘర్, జమ్మూ అండ్ కాశ్మీర్ వంటి రాష్ట్రాలలో, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలకు ఆకర్షించబడి అక్కడకు మన పరిశ్రమలు తరలిపోయే ప్రమాదం వుంది. అక్కడి ప్రభుత్వాలు అమ్మకం పన్ను 12 శాతం, ఎక్సైజు పన్ను 16 శాతం రాయితీలు, ఇంకా విద్యుత్ రాయితీలు వంటివి ఇవ్వడం వల్ల మన వద్ద నుంచి పరిశ్రమలు అక్కడకు వెళ్లిపోతున్న మాట వాస్తవమా

కాదా ? అటువంటి పరిస్థితులలో ఫార్మాసూటికల్ ఇండస్ట్రీకి ఇక్కడ అమ్మకం పన్ను, ఎక్సైజు పన్ను, విద్యుత్ ఛార్జీలు వంటి రాయితీలను కల్పించే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా ?

చైనా దేశంలో కూడా రాయితీలు ఇస్తున్నందువల్ల రావలసిన ఫార్మాసూటికల్ కంపెనీలు అక్కడకు వెళ్లిపోతున్నాయన్న మాట వాస్తవమేనా ? ఎన్.ఆర్.ఐ.లను ప్రత్యేకంగా ఆహ్వానించే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా ? గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిన, నిరుద్యోగులైన యువకులు ఎంతోమంది ఎన్నో ఆశలు పెట్టుకున్న ఫార్మాసిటీని త్వరితగతిన పూర్తి చేస్తారా ? ఎప్పటిలోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారని అడుగుతున్నాను.

డా. జె.గీతారెడ్డి : సర్, సూర్య ప్రకాశరావు గారు చెప్పింది నిజమే. జార్ఖండ్, ఉత్తరాంచల్, హిమాచల్ ప్రదేశ్‌లలో రాయితీలు మన కన్నా ఎక్కువగా వున్నాయి. హిల్ ఏరియాలకు స్పెషల్‌గా కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా మనం కూడా ఇక్కడ మన రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో వున్న పరిశ్రమలకు రాయితీలు ఇవ్వాలని మన ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని ప్రధాన మంత్రి గారికి కూడా వ్రాయడం జరిగింది. వారి నుంచి జవాబు కొరకు మనం వేచి వున్నాము. వారి నుంచి త్వరలోనే పాజిటివ్‌గా రిప్లయ్ వస్తుందని ఆశిస్తున్నాము.

ఇక డిలే అవుతోందని వారు చెప్పిన మాట కూడా వాస్తవమే. 24-9-2001 నాడు ఇది అప్రూవ్ అయింది. డవలప్‌మెంట్ ఆఫ్ ఫార్మాసిటీ ఎట్ పరవాడ, విశాఖపట్నం అనేది కార్యరూపం దాల్చలేదు. కాని 2005లో మన ముఖ్యమంత్రి గారి చొరవతో, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వచ్చింది. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని, సంబంధిత మంత్రి గారితో మాట్లాడినందువల్ల 2005 ఏప్రిల్‌లో క్లియరెన్స్ వచ్చింది. దిస్ పర్టిక్యులర్ ఫార్మాసిటీని 2001లో ప్లాన్ చేసినప్పటికీ ఈ విషయంలో కదలిక వచ్చింది మనకు 2005 ఏప్రిల్ నెలలో మాత్రమే. అప్పుడే క్లియరెన్సులు వచ్చాయి. This is the first of its kind. This is a unique that happened for us.

ఎందుకంటే ఒక్కొక్క యూనిట్‌కూ సెపరేట్ క్లియరెన్స్ కాకుండా, ఈ ఫార్మాసిటీకి టోటల్‌గా క్లియరెన్స్ వచ్చింది. The whole pharma city has been given clearance. For each and every one, the entrepreneur cannot go round. ఇది చాలా మేజర్ ఎవెంట్. ఇక్కడ రాంకీ అసోసియేట్స్ వారు బిడ్డింగ్‌లో వచ్చారు, వారు పని చేస్తున్నారు. కామన్ ఎఫ్లుయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ తయారవుతోంది. Out of hundred 46 people have come forward. అరులో ముగ్గురు మాత్రమే కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టారు. 2006 ఆగస్ట్ కల్లా we are hoping that the whole city will be ready.

శ్రీ గండి బాబ్జీ (పరవాడ) : అధ్యక్షా, 1996లో ఈ ఫార్మాసిటీని పెడతామని చెప్పి సుమారు 2,500 ఎకరాల భూమిని అక్వైర్ చేయడం జరిగింది. అప్పటి నుంచి ఎంతోమంది రైతుల దగ్గర సుమారు ఒక లక్ష, లక్షన్నర రూపాయలకు, రెండు లక్షల రూపాయలకు, భూములను సేకరించడం జరిగింది. అప్పటి నుంచి మనకు ఫార్మాసిటీ వస్తే మనకు ఉద్యోగాలు దొరుకుతాయని నిరుద్యోగులు తమ భూములను కూడా వదులుకుని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కాని ఫార్మాసిటీ మాత్రం కనుచూపు మేరలో కనిపించడం లేదు.

ఎప్పుడు దీనిని పూర్తి చేస్తారు, ఎన్ని కంపెనీలు ముందుకు వచ్చాయి ? ఎంతో కాలం నుంచీ, ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు ఎప్పుడు అవకాశం కల్పిస్తారు ?

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంచల్, జార్ఖండ్ రాష్ట్రాలలో సెంట్రల్ ఎక్సైజు, ఇంకా ఇతర రాయితీలు ఇస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో కూడా ఫార్మాసూటికల్ కంపెనీలకు ఏర్పాటు చేసే వారికి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర

ప్రభుత్వం వ్రాసినట్లుగా చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేసే ఫార్మాసూటికల్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా అన్ని రాయితీలనూ ఇస్తారా ? మన రాష్ట్రంలో ఎటువంటి సదుపాయాలూ, రాయితీలూ కల్పించనందువల్ల ఇక్కడ ఏర్పాటు కావలసిన అనేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లాయి. ఆ రకంగా తరలి వెళ్లకుండా వారికి రాయితీలు కల్పిస్తారా ? విశాఖపట్నంలో బల్క్ డ్రగ్స్ కంపెనీ ఏర్పాటుకు సంబంధించి హైదరాబాదులో ప్రతిపాదనలు ఏమైనా మీ దగ్గర వున్నాయా ?

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : అధ్యక్షా, విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న ఫార్మాసిటీకి సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన విషయంలో చాలా జాప్యం జరుగుతోంది. మంత్రి గారు దానికి సమాధానం చెప్పాలి. రెండో విషయం ఏమిటంటే, చాలా మంది ఫార్మాసిటీ ప్రాజక్ట్‌కు తమ భూములను ఇచ్చారు. వారికి సరియైన మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వల్ల మనకు ఇచ్చిన భూములలోనే వారు ఇంకా నివాసం వుంటున్నారు. వారికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టి, ఎప్పుడు భూమిని హాండోవర్ చేసుకుని, ఈ ప్రాజక్ట్‌ను ఎప్పుడు వేగవంతం చేస్తారు ? ఇంకా 4,500 ఎకరాల భూమిని సేకరించ వలసి వుంది.

వెనుకబడిన ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఈ ప్రాజక్ట్‌పై ప్రభుత్వం కొద్దిగా దృష్టిని పెట్ట వలసిన అవసరం వుంది. 2004లో శంకుస్థాపన చేసాము. ఇప్పటికి ఇంకా 30 శాతం కూడా పూర్తి కాలేదు. రోడ్లు వేస్తున్నారు కాని, అసలు ప్లాంట్ ఇంకా పూర్తి కాలేదు. ప్రభుత్వం ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేసుకుని దీనిని పూర్తి చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. జె.గీతారెడ్డి : సర్, ఇప్పటి వరకూ ఈ సబ్జక్ట్ మీద గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నలన్నీ సిమిలర్‌గానే వున్నాయి. బాబ్జీ గారు మాట్లాడుతూ,1996వ సంవత్సరంలో 2000 ఎకరాల ల్యాండ్ ఎక్వైర్ చేసారు, అప్పటి నుంచి 2001 వరకూ ఎటువంటి కదలికా లేదని అన్నారు. ల్యాండ్ అక్వైర్ అయిపోయింది. వారికి అందుకు పరిహారంగా 5 కిలోమీటర్ల దూరంలోనే దాదాపు 550 ఇళ్లను 34 ఎకరాల భూమిలో కట్టించడం జరిగింది. త్వరలోనే మంత్రి గారు వాటిని ఇనాగ్యురేట్ చేయబోతున్నారు. వారేమి చేసారంటే, to get a better deal out of it మ్యారీడ్ సన్స్‌కు కూడా ఇళ్లు కావాలని చెప్పారు. ఇంకొక 405 ఇళ్లు కట్టాలని అడిగారు కాబట్టి దానికి ఇంకొక 22 ఎకరాలు తీసుకోబోతున్నాము. మేము తీసుకున్న 2002 ఎకరాలలో కేవలం 92 ఎకరాలకు సంబంధించి మాత్రమే వివాదం వుంది. అది కూడా త్వరలోనే క్లియర్ అయిపోతుంది. వితిన్ ఎ వీక్ ఆ ల్యాండ్‌ను అప్పజెబుతామని కలెక్టర్ చెప్పారు.

దాదాపు 30,000 మందికి ఇందులో ఉపాధి కల్పన జరుగుతోంది. ఆ గ్రామాలను షిఫ్ట్ చేసిన తరువాత, సుమారు 10వ తేదీ నాటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంకా స్పీడప్ అయిపోతుంది. అక్కడ రోడ్లు అన్నీ మొదలయ్యాయి. వారి రీహాబిలిటేషన్ అయిన తరువాత పని వేగవంతం అవుతుంది. ఇక ఎందుకు డిలే అయిందీ అంటే, 1996 నుంచి 2005 వరకూ ఎటువంటి కదలికా లేదు.

ఉ.9.00

గత సంవత్సరం సెప్టెంబరులో ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. అక్కడి వారికి కాంపెన్సేషన్ కూడా ఇచ్చాము. They are all very happy. There is no problem for the Government. We are going ahead with this very unique and beautiful factory which is the first of its kind in India. Unique అని ఎందుకంటున్నామంటే, కామన్ అఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎక్కడా లేదు. మనరాష్ట్రానికి రాయతీలు తెప్పించే ప్రయత్నం మన ముఖ్యమంత్రి గారు చేశారు. This is going to be a feather in the cap of the Government.

## నిజాం వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటంపై పాఠాలను పాఠ్య పుస్తకాలలో చేర్చుట

ప్రశ్న నెం.22(4233)

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు సాగించిన స్వాతంత్ర్య సమరానికి చెందిన అంశాలను పాఠ్య పుస్తకాలలో చేర్చాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా ?
ఆ) అయితే ఈ ప్రతిపాదనలను ఎప్పటిలోగా అమలు చేస్తారు.

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి ):**

అ) లేదండి. అయితే స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకున్న తెలంగాణాలోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పాఠాలను 5వ తరగతి సాంఘీక పాఠ్య పుస్తకరంలోనూ, 6వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో ఇప్పటికే చేర్చడమయింది.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇ. రాజేందర్ :- అధ్యక్షా, ఏదేశానికైనా, ఏ జాతికైనా, స్వాతంత్ర్య సంబరాలు జరుపుకొనే స్వేచ్ఛ ఉంటుంది. కానీ, 1956 నవంబరు ఒకటవ తేదీన, తెలంగాణా ప్రాంతాన్ని విలీనం చేసిన తరువాత, మా తెలంగాణా ప్రాంత విమోచన దినం సెప్టెంబరు 17న...... తెలంగాణా జాతి ఆ రోజన ఈ స్వాతంత్ర్యం జరుపుకొనే అవకాశం కోల్పోయింది. మన రాష్ట్రం నుండి విడిపోయిన కొన్ని జిల్లాలు మహారాష్ట్రలో ఈ వేడుకలను జరుపుకొంటూ సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఇక్కడ ఉన్న మనం ఏం తప్పు చేశామని ఆ అవకాశం లేకుండా చేశారని అడుగుతున్నాను. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో మని ఓరియంటెడ్, పొలిటికల్ ఓరియంటేషన్, ఎథికల్ ఓరియంటేషన్, ప్యాట్రియాటిక్ భావాలు ప్రజల్లో తగ్గుతున్నాయని చెప్పుకొంటున్నాము. ఈ రోజు అన్ని రాజకీయ పార్టీల నాయకులు మర్చిపోతున్న సందర్భం ఉంది. రాబోయే తరాల వారిలో దేశభక్తి భావాలు, ప్రజల ఓరియంటేషన్‌లో వారు చేసిన త్యాగాలు, వారు అవలంబించిన విధానాలను విద్యార్థి లోకానికి అందించకపోతే, రాబోయే కాలంలో గ్యాప్ ఏర్పడే అవకాశం ఉంది. 17 సెప్టెంబర్‌ని తెలంగాణా విమోచన దినంగా పాటించండి. రెండవది, ఈ పోరాటాలకు సంబంధించిన సారాంశాలను కూడా పాఠ్యపుస్తకాలో చేర్చాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా,స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకున్న తెలంగాణాలోని ప్రముఖ స్వాతంత్ర్య యోధులకు సంబంధించిన పాఠాలను చేర్చారని మంత్రి గారు చెప్పారు. తెలంగాణా పోరాటాన్ని ప్రభుత్వ గుర్తించిందా, గుర్తిస్తే, పాఠ్యాంశాల్లో ఇప్పటి వరకు ఎందుకు చేర్చలేదు. తెలంగాణాలో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా, తెలంగాణా ప్రజలు సాగించిన సమరానికి సంబంధించిన అంశాలను పాఠ్య పుస్తకాల్లో ప్రభుత్వం ఇప్పటికైనా చేర్చే ఆలోచన చేస్తుందా?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూల్) :- అధ్యక్షా, తెలంగాణా పోరాటం నిజాం ప్రభుత్వాని వ్యతిరేకంగా జరిగింది. మంత్రిగారు కొంత మంది ప్రముఖుల చరిత్రలో పెట్టారు. 'ఆంధ్ర మహాసభ' అనే ఆర్గనైజేషన్, ఆ రోజుల్లో సాయుధ పోరటాన్ని ఆర్గనైజ్ చేసి పోరాటం చేశారు. ఆ పోరాటంలో నాలుగు వేల మంది చనిపోయారు. దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఇది ఒక మహత్తర ఘట్టం అని తెలియజేస్తున్నాను. ఇది ప్రపంచ చరిత్రలోనే అరుదైన సంఘటన. ఆ మహానుభావుల చరిత్ర ఒకటి కూడా పాఠ్యాంశంగా లేదు.

నాలుగు వేల మంది పోరాటంలో చనిపోయిన విషయం ప్రభుత్వానికి గుర్తులేదా? ఆదర్శవంతమైన వ్యక్తుల జీవితాలను చూపిస్తామని అంటున్నారు. కానీ కేవలం ఒక వర్గానికి చెందిన వారినే కాకుండా, ఎవరైతే ప్రాణాలు కోల్పోయారో వారిని కూడా రిప్రజంట్ చేయాలి. ఆంధ్ర మహా సభని గుర్తించారా? లేదా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :-అధ్యక్షా, రాజేందర్ గారు, వెంకటరెడ్డి గారు, గఫూర్ గారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెపుతాను. ఆనాడు జరిగిన సాయుధ పోరాట యోధుదుల సమాచారం నా దగ్గర ఉంది. ఇప్పటికి కొంత మందిని మాత్రమే పాఠ్యాంశాలుగా చేర్చాము. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణా సాయుధ పోరాటానికి సంబంధించిన అంశాల్లో భాగంగా 5వ తరగతి సాంఘిక శాస్త్రంలో బూర్గుల రామకృష్ణారావు గారి గురించి, ఆరవ తరగతితెలుగు పాఠ్యపుస్తకంలో జమలాపురం కేశవరావు గురించిన పాఠాలు ఉన్నాయి. 8వ తరగతిలో సరవరం ప్రతాపరెడ్డి గారి పాఠం ఉంది. ప్రస్తుతం ఈ పాఠ్యాంశాన్ని పుస్తకాల్లో మిగతా వారిని చేర్చే అవకశారం లేదని చెప్పడం జరిగింది. 5వ తరగతి పరిసరాల విజ్ఞానం -1 యునిట్ 4లో భారత జాతీయోద్యమానికి సంబంధించిన వివరాలు ఉన్నాయి. ఇందులో ప్రస్తావించిన 18 మంది జాతీయ నాయకులు జీవిత చరిత్రల్లో 'బూర్గుల రామకృష్ణారావు' గురించి సంక్షిప్తంగా పొందుపరచడం జరిగింది. వీరంతా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. ఎంత మంది నాయకులుపాల్గొన్నారో వారి పేర్లను కూడా చెప్పగలను. ముఖ్యమైన వారిని తీసుకొంటే,రావి నారాయణరెడ్డి, కాళోజీ నారాయణరావు, కోమరిగిరి నారాయణరావు, కోదాటి నారాయణరావు, పి.వి.నర్శింహారావు, కొండాలక్ష్మణ బాపూజీ, స్వామి రామానంద తీర్థ, కె.వి. రంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు, దేవులపల్లి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి నర్శింహారెడ్డి, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, మల్లు స్వరాజ్యం, జమలాపురం కేశవరావు, మగ్దుం మొహియుద్దీన్, సరవరం ప్రతాపరెడ్డి, వట్టికోట ఆళ్వారుస్వామి, ధర్మభిక్షం, ఆరుట్ల కమాలదేవి మొదలైన 43 మంది ప్రముఖ స్వాత్వంత్ర్య సమరయోధులు ఉన్నారు. తెలంగాణా వైపు నుండి కాకుండా ఆంధ్రా నుండి కూడా చాలా మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నారు. వీరందరిని పాఠ్యాంశాలో చేర్చడం జరుగుతుందా ఆలోచించాల్సిన విషయం. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న పాఠ్య పుస్తకాల పునః ముద్రించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది 2007-08కి సంబంధించిన విద్యా సంవత్సరం నుండి అమలులోకి వస్తాయి. అప్పుడు తెలంగాణా సాయుధ పోరాటానికి సంబంధించిన అంశాలు పాఠ్య పుస్తకాల్లో చేర్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ ఇ. రాజేందర్ :- అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. స్వాతంత్ర్య పోరాటం దేశం కోసం జరిగితే, జాతి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటం ఆ రోజు తెలంగాణాలో సాయుధ పోరాటంతో జరిగిందని చెపుతున్నాము. తెలంగాణా సాయుధ పోరాటంలో రావి నారాయణ రెడ్డి, చాకలి ఐలమ్మ వంటి గొప్ప గొప్ప వారు ఉన్నారు. కాబట్టి వీరి జీవితాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- 2007-08వ సంవత్సరంలో పాఠ్యపుస్తకాల్లో మార్పులు తెస్తున్నాము. అప్పుడు ఈ అథాలను చేర్చడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Q.No.23(4247) Postponed at the request of the Member.

## మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యాధుల కారణంగా గొర్రెల మరణాలు

ప్రశ్న నెం.24(4138)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య,(నక్రికల్) ఎం.ఎ.గఫూర్, టి. వీరభద్రం,(ఖమ్మం) పాటూరు రామయ్య, జె.రంగారెడ్డి(నిడుమోలు), కె.వెంకట నరసయ్య,(మధిర) ఎం. నర్శింహ,(ఇబ్రహింపట్నం) కె.లక్ష్మణ మూర్తి,(నాగూరు) సున్నం రాజయ్య (భద్రాచలం) – గౌరవనీయులైన పశు సంవర్ధన , పాడి పరిశ్రమాభివృద్ధిశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) బ్లూ టంగ్, ఫుట్ అండ్ మౌత్, ఇతర వ్యాధులతో రాష్ట్రంలోని లక్షలాది గొర్రెలు మరణించిన విషయం ప్రభుత్వందృష్టికి వచ్చిందా :

ఆ) మహబూబ్‌నగర్ జిల్లాలో3 లక్షలకు పైగా గొర్రెలు మరణించినందువల్ల గొర్రెల కాపరులు సుమారుగా రూ.30 నుండి 75 కోట్ల వరకు నష్టపోయిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా :

ఇ) అయితే, వారికి నష్టపరిహారం చెలించే ప్రతిపాదన ఏదైనాప్రభుత్వం వద్ద వున్నదా

ఈ) భవిష్యత్తులో గొర్రెల సంపదను పరిరక్షించడానికి వీలుగా గొర్రెలకు గ్రూప్ ఇన్స్యూరెన్స్‌ను ప్రవేశ పెట్టే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా ;

**పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధిశాఖ మంత్రి ( శ్రీ జి. సూర్యారావు)ః**

అ) అవునండి.

ఆ) రూ.17 కోట్ల విలువైన 1.14 లక్షల గొర్రెలు మరణించినట్లుగా తెలియవచ్చింది. రూ.29 కోట్ల విలువైన 1.95 లక్షల గొర్రెలను అయినకాడికి అమ్మివేయడం జరిగింది.

ఇ) నష్ట పరిహారం చెల్లించడానికి ఎలాంటి ఏర్పాటు లేదు. అయితే, వ్యాధుల కారణంగా గొర్రెలను కోల్పోయినట్టి గొర్రెల కాపరులకు ఉదారంగా రుణాలను ఇవ్వవలసిందిగా బ్యాంకర్లను కోరడమయింది.

ఈ) భవిష్యత్తులో అంటు వ్యాధుల వల్ల గొర్రెల కాపరులకు కలిగే ఆర్థిక నష్టాలను తగ్గించడానికి గొర్రెలు, మేకలకు పంటల భీమా పాలసీని పోలిన నేషనల్ ఇన్స్యూరెన్స్ పాలసీని రూపొందించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదనను సమర్పించడమయింది.

ఉ.9.10

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం ఇప్పుడు ఇచ్చిన సమాధానం, ఇప్పుడు ఉన్న పరిస్థితి, జరిగిన ఇంత బీభత్సాన్ని కూడా , జరిగిన దాన్ని అతి తక్కువ చేసి పెద్ద కొండను చిన్న అద్దంలో చూపించినట్లుగా ఉంది. నేను ఎందుకు అలా అంటున్నానంటే రూ. 17 కోట్ల విలువైన ఒక లక్షా 14 వేల గొర్రెలు అంటే అది ఎంత అన్యాయమండీ. అన్ని పత్రికలూ దీని గురించి ఘోషిస్తున్నాయి. ఆ విషయం అందరికీ తెలుసు. మొత్తానికి మొత్తం గొర్రెల వృత్తి నాశనం అయిందని అందరికీ తెలుసు. మరి మంత్రి గారి లెక్క సత్యానికి ఎంత దూరంగా ఉందో చెప్పడానికి వీలు లేదు. అలా ఉంది. ఇప్పుడు వారు చెప్పవలసింది, 840 మండలాలలో 9,049 గ్రామాలలో 11, 13,000 గొర్రెలు చనిపోయిన మాట వాస్తమా కాదా? అది మీ దృష్టిలో ఉందా లేదా? ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 3 లక్షల పైచిలుకు గొర్రెలు చనిపోయిన మాట మీ దృష్టిలోకి రాలేదా? 1,16,900 కుటుంబాలకు రూ. 221 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. నాకు తెలిసి పది సంవత్సరాల కాలంలో ఎప్పుడూ కూడా ఇంత నష్టం జరగలేదు. 10 సంవత్సరాలకు పూర్వం ఏమైనా వచ్చిందేమో నాకు తెలియదు. ఇప్పుడు ఇంత బీభత్సం

జరిగితే మంత్రి గారి సమాధానం మాత్రం చాలా ప్రశాంతంగా ఉంది. నేను అనేది, గొర్రెల పెంపకం దారులు ఇది విని ఏమంటారు? ఏమనుకుంటారు?

దీని మూలంగా నిజానికి ప్రభుత్వానికి రూ. 200 లేక 300 కోట్లు ఆదాయం వస్తుంది. కానీ మీరు వారికి వచ్చిన నష్టం గురించి చెప్పి నష్టపరిహారం గురించి అడిగినప్పుడు ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు అంటున్నారు. మీరు చెప్పినటువంటి సమాధానంలో నష్టపరిహారం చెల్లించడానికి ఎలాగూ ఏర్పాటు లేదు అంటున్నారు. ఎందుకు వీలు లేదు? ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగితే ఉంది. మరి అన్ని లక్షల కుటుంబాలు ఇప్పుడు నష్టాల పాలు అవుతూ ఉంటే మీరు వారికి నష్టపరిహారం ఇవ్వడానికి అవకాశం లేదు అంటున్నారు. రూ. 200 కోట్ల పై చిలుకు ఆదాయం ఉన్నటువంటి మొత్తం గొర్రెలు చనిపోయి, సుమారు 60 వేల కుటుంబాలు వీధినపడితే మీరు ఏమీ ఇవ్వలేమంటే ఏమనుకోవాలి? అంటే ఎన్నికల ముందు మీరు ఏమి చెప్పారు ? గొర్రెల పెంపకం దారులను ఏ ప్రభుత్వం కూడా ఇంతవరకూ ఆదుకోలేదు , మేము వారిని చూస్తామని , ఆదుకుంటామని అన్నారు. ఆ ఆలోచన విజయ భాస్కర రెడ్డి గారు ఉండగా వచ్చింది, అప్పుడు కొద్దో గొప్పో జిఓలు కూడా తెచ్చారు. అందువల్ల ప్రజలు మిమ్మల్ని నమ్మారు. ఎన్నుకున్నారు. మిమ్మల్ని ఆశతో అడిగారు. మీరు ఇప్పుడు ఒక్క పైసా ఇవ్వం అంటే ఏమౌతుంది? ఖచ్చితంగా గొర్రె ఒక్కింటికీ రూ. 2 వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. ఆ విధంగా జరగాలి. పశువులకు సంబంధించిన హాస్పటల్స్‌లో వెటర్నరీ డాక్టర్సు 1000 మంది పోస్టులు ఖాళీగా ఉన్నా ఒక్క డాక్టరు కూడా లేరు. పోస్టులు మాత్రం ఖాళీగా ఉన్నాయి. పోయిన అసెంబ్లీలో మంత్రి గారు అదే మైకు నుంచి ఈ విషయం చెప్పారు. సుమారు రూ. 60 లక్షల విలువ చేసే మందులను ఇవ్వబోతున్నాం అని చెప్పారు.

గొర్రెలకు వ్యాధులు, రోగాలు రాకుండా కాపాడతాం అని కూడా అన్నారు. మరి అవేమి మాటలు? అవి మీరు చెప్పిన మాటలు కావా? మీరు సభలో ఇచ్చిన వాగ్దానం కాదా? సభలో మీరు ఇస్తామన్న రూ. 60 లక్షలలో విడుదల అయిందా లేదా? ఇప్పుడు వారికి ఉన్న ఆందోళన మాత్రం చాలా పెద్దగా ఉంటుంది. ఎందుకంటే ''ఓడ దాటేంత వరకూ ఓడ మల్లయ్య, ఇక అది దాటిన తర్వాత ఓడ మల్లయ్య కాస్త బోడి మల్లయ్యగా '' మారినట్లుగా, వారు ప్రజలకు జవాబు చెబుతారు. మేము అడుగుతున్నాం, ముఖ్యమంత్రి గారు ప్రజలను అనేక రకాలుగా ఆదుకుంటున్నాం, ఆదుకున్నాం, రైతులను ఆదుకుంటున్నాం అంటున్నారు. మరి ఇది కూడా రైతులకు సంబంధించిన ఉప వృత్తి. మరి ఈ వృత్తి నాశనం అయింది. కాబట్టి, దీని కోసం మీరు ఆలోచించవలసి ఉందని మేము చెబుతున్నాం . ఈ విధంగా వారు మాట్లాడితే, ఈ సభను చూసిన ప్రజలు ఏమనరుకుంటారు?

ఇప్పుడు ఇన్స్యూరెన్సుకు సంబంధించి వేరే చెబుతున్నారు. ఇన్స్యూరెన్సు గురించి వేరే వారికి ఎవరికో చెప్పాలి అంటున్నారు. ఈ విధంగా చెప్పడం మీ బాధ్యతా రాహిత్యం కాదా అని నేను అడుగుతున్నాను? ఇన్స్యూరెన్సును ప్రయివేటుగా కాపర్లు చేసుకుని చనిపోయిన ఆ గొర్రెలను పోస్టు మార్టెం చేసిన తర్వాత డాక్టర్సు ఇచ్చిన రిపోర్టు వచ్చిన తర్వాత డబ్బులు ఇస్తున్నారు. ఈ విషయం మంత్రి గారికి అర్థం కావడం లేదు.

అందుకే మేమంటున్నాము, అసలు రాష్ట్రంలో వేయి వెటర్నరీ డాక్టర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏ మండలంలో కూడా ఒక్క డాక్టరు కూడా లేదు. గొర్రెలు చనిపోయిన తర్వాత వారం రోజులు ఉంటుందా? ఇప్పటికి రూ. 2 కోట్ల విలువ చేసే గొర్రెలు చనిపోయాయి. మీరు 2 శాతం ప్రీమియం ఇచ్చినా రూ. 4 కోట్లు అవుతుంది. అందులో కాపరులు రూ. 2 కోట్లు అంటే సగం పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. మీరు రూ. 200 కోట్ల ఆదాయం అందించే వారికి రూ. 2 కోట్లు ఇన్స్యూరెన్సు చేయలేరా? అందుకోసం ఈ ప్రభుత్వం ఏ విధమైన ఆలోచన చేసిందో ఆ వివరాలు తమ ద్వారా తెలియజేస్తే బాగుంటుంది. అప్పుడు గొర్రెల కాపర్లలో కొంత ఆందోళన తగ్గుతుంది. లేకపోతే ఆ మొత్తం కుటుంబాలు ఆత్మహత్యలు

చేసుకుంటాయి. అందులోనూ , కర్నూలు, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలలో ఆ వృత్తి వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులున్నాయి.

శ్రీ జి. సూర్యా రావు : అధ్యక్షా, రాష్ట్రంలో 2,13,73,0563 గొర్రెలు ఉన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. చాలా దురదృష్టం 10 సంవత్సరాల క్రితం వచ్చినటువంటి ఒక భయంకరమైన వ్యాధి ఈ నాడు రాష్ట్రంలో మరల రావడం జరిగింది. " బ్లూ టంగ్ ( నీలి నాలుక ) " అనే ఈ వ్యాధి సహజంగా ప్రకృతి పరిణామాల మూలంగా వచ్చే వ్యాధి. సాధారణ పరిస్థితులలో, లేక సహజమైన పరిస్థితులలో ఈ వ్యాధి రాదు. అసాధారణ పరిస్థితులలో , విపరీతమైన వర్షాలు కురిసిన సందర్భంలో, పశువులకు గాలి సోకి, విపరీతమైన దోమలు చెలరేగిన సందర్భంలో కూడా ఈ వ్యాధి వస్తుంది. దీనికి చికిత్స లేదు. ఎలాంటి పరిస్థితిలో ఈ వ్యాధి వచ్చినప్పటికీ, ఈ వ్యాధి గొర్రెలకు సోకిన వెంటనే మాకు తెలియజేసిన వెంటనే, తెలియగానే మేము తగిన చర్యలు తీసుకుంటాము. ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లాలో అయితే 194 టీమ్స్ సుమారు 1,387 గ్రామాలలో రూ. 15 లక్షలు ఈ రోజు ఏదయితే డబ్బులు పంపిణీ చేయడం కూడా జరుగుతోంది. ఒక నెలా 15 రోజులలో ఈ వ్యాధిని అరికట్టడం కోసం మేము సుమారు రూ. 15 లక్షలు ఖర్చు చేశాము. ఎక్కడా ఏ విధమైన టువంటి అజాగ్రత్త గాని, అశ్రద్ధగానీ మాకు లేదు. పశువులను రక్షించుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. అందుచేత పెద్దలు నర్సింహయ్య గారు చెప్పినట్లు మేము పాలసీ గురించి ఆలోచిస్తాము. కొంతమంది లబ్ధిదారులకు ప్రభుత్వపరంగా ఈ గొర్రెలను ఇస్తున్నప్పుడు పాలసీ వాళ్ల చేత చేయించడం జరిగింది. కాబట్టి అట్టి వారికి ఈ బీమా ద్వారా నష్ట పరిహారం వస్తున్నది. కొంత మంది వద్ద గొర్రెలు చనిపోతే వాళ్ల దగ్గర పాలసీ ద్వారా డబ్బులు ఇచ్చే అవకాశం లేదు. ప్రభుత్వ పరంగా లబ్ధిదారులకు పేద వర్గాలకు మేము గొర్రెలను ఎక్కడయితే ఇస్తున్నామో , అక్కడ వాళ్లందరికీ పాలసీ వర్తిస్తుందని, కారణం అధికారులు గొర్రెలను ఇచ్చేప్పుడు వారిచేత పాలసీ కట్టించుకొన్నారు. అందువల్ల గొర్రెలు చనిపోతే పాలసీ ద్వారా నష్ట పరిహారం మనం వారికి ఇస్తున్నాము. అందుచేత ఎక్కడా కూడా ఒక్క క్షణం కూడా మేము అశ్రద్ధ చేయడం లేదు. చాలా అప్రమత్తంగా ఉన్నాము. మొత్తం రాష్ట్రంలో ఏ ఏ జిల్లాలలో గొర్రెలు ఈ వ్యాధి మూలంగా చనిపోయాయో అది తెలుసుకుని మేము చాలా బాధపడుతున్నాము. 2 లక్షల 32 వేల గొర్రెలు ఈ రోజు వరకూ చనిపోయాయి.

మా ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల , ఈ క్లిష్టమైన కష్టకాలంలో ప్రభుత్వం నుంచి విడుదల చేయవలసిన ధనాన్ని విడుదల చేయడంలో ఒక్క క్షణం కూడా ఆలశ్యం కాలేదు. ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు ఈ విషయాలలో అందర్నీ ఎలర్ట్ చేస్తున్నారు. రూ.65 లక్షలను మేము ఏ జిల్లాలో ఎవరికి ఎంత ఇచ్చామో చెప్పాలని సభ్యులు అడిగారు. మహబూబ్ నగర్ జిల్లాలో రూ. 15 లక్షలు ఇవ్వడం జరిగింది. మేము ఈ విషయమై అవేర్‌నెస్ క్యాంప్స్ కూడా పెట్టాము. గొర్రెలు చనిపోయాయని మావద్దకు వచ్చి చెప్పిన వారికి డబ్బులు ఇచ్చి, ఉచితంగా భోజనం ఏర్పాటు చేసి, ఈ గొర్రెల విషయంలో అవేర్‌నెస్ క్యాంప్స్ పెట్టడం జరుగుతోంది. ఈ రోజు ఇలాంటి పరిస్థితిలో గొర్రెలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎలాంటి సహాయం కావాలో ప్రభుత్వానికి వారు చెబితే , అలాంటి వారికి సహాయం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. వారికి అవేర్‌నెస్ కార్యక్రమాలు మేము ఏర్పాటు చేస్తున్నటువంటి సందర్భాలు కూడా చాలా ఉన్నాయి.

శ్రీ జె. రంగా రెడ్డి (మిర్యాలగుడా): అధ్యక్షా, ఈ గొర్రెలు, మేకల పెంపకం దారులు మన రాష్ట్రంలో చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. రెండవ అంశం మాంసాహారం. ఈ నాడు మాంసాహారం అందరూ తింటున్నారు. ఈ కులం, ఆ కులం అన్న మాట, వారు వీరు అని కాకుండా అందరూ మాంసాహారం తింటున్నారు. ప్రతి పెండ్లిలో, డిన్నరులో , ప్రతి ఫంక్షనులో ఈ మాంసాహారం ఉపయోగిస్తున్నారు. అందువల్ల అవి ఆరోగ్యంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాము. లేకుంటే లేదు. జంతువులకు అవసరమైన మందులు కావాలి. భారీ వర్షాల సందర్భంగా పెద్ద మొత్తంలో గొర్రెలు చనిపోయాయి. గొర్రెల కాపరులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి నష్ట పరిహారం ఇప్పించ వలసిన అవసరం ఉంది . రెండు దానికి ఇన్స్యూరెన్సు చేయించాలి.

అది అందుబాటులో ఉంది. కానీ అమలు చేయడంలో లోపాలున్నాయి. రాష్ట్రంలో ఈ విషయమై అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలి. ఎందుకంటే ఇది ప్రజలందరికీ ఉపయోగపడుతుంది. కాబట్టి ఇన్స్యూరెన్సు అందరికీ వర్తింప చేయాలి.

డా. ఎన్. జనార్దన రెడ్డి(నాగర్ కర్నూల్) : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం మరింత పూర్తిగా సత్యదూరంగా ఉంది. మహబూబ్ నగర్ జిల్లాలో దాదాపుగా నేను కొన్ని గ్రామాలలో ఈ గొర్రెల కాపరుల వద్దకు వెళ్లి ఆ క్యాంప్సును నేను చూడటం జరిగింది.

ఉ.9.20

మేము అక్కడే ఉన్నప్పుడు 3,4 గొర్రెలు చనిపోయాయి. ఒక గొర్రెల కాపరి దగ్గర 100 గొర్రెలు వుంటే 50 గొర్రెలు చనిపోయాయి. 194 క్యాంపులు పెట్టామని చెప్పారు. గతంలో ఇదే పరిస్థితి మా జిల్లాలో వస్తే గత ప్రభుత్వం కోటి రూపాయలు విడుదల చేసి టి.వి.లు పెట్టి మొత్తం బ్లూ టంగ్ వ్యాధి గురించి వివరించాము. గడ్డల దగ్గర చర్మం ఊడిపోయి, పురుగులుపడి ఈరోగం వచ్చేది . నోట్లో వచ్చే మొత్తం అల్సర్‌వల్ల అంబలి ఏ విధంగా త్రాగించాలి, ఏ విధంగా రక్షించుకోవాలి, సపోర్టు ట్రీట్‌మెంటు ఏమిటి అనేది పూర్తిగా అప్పుడు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. డైరక్టుగా అక్కడికి గొర్రెల కాపరులను తీసుకొనివెళ్లి టి.వి.లు పెట్టి వాటిని చూపించడం జరిగింది. మొన్న కూడా ప్రభుత్వ డబ్బు లేదు అంటే జిల్లా పరిషత్తు నుంచి 20 లక్షల రూపాయలు మందుల కోసం విడుదల చేయడం జరిగిందని నేను గౌరవ మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఈ రోజు చనిపోయిన గొర్రెలు బయట వుంటే కుక్కలు పీక్కు తింటాయని చెప్పి మా దగ్గర బావుల్లో నీళ్లు లేకపోతే చనిపోయిన గొర్రెలతో బావులు నింపారు. అది కూడా మంత్రిగారు మా జిల్లాకు వస్తే బొక్కలు, వాటిని చూపిస్తాను. దాదాపు 3 లక్షల గొర్రెలు చనిపోయాయి. చనిపోయిన గొర్రెలన్నిటినీ ఎన్యూమరేషన్ చేయించమని చెబుతున్నాను. ఒక్కొక గొర్రెకు 2 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని కోరుతున్నాను. బ్యాంకులలో రుణాలు విరివిగా ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి . డాక్టర్సు పోస్టులు అన్ని భర్తీ చేయాలి.

మిస్టర్ స్పీకర్: కామన్ డిమాండ్స్ వస్తున్నాయి, క్వొశ్చన్ ఏది?

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఒన్లీ లోన్స్ తీసుకున్న వాళ్లకే ఇన్సూరెన్సు వున్నది. కాని జనరల్ వాటిని ఇన్సూరెన్సు కల్పించాలని కోరుతున్నాను. వ్యాక్సిన్, జన్మభూమిలో ప్రతి 3 నెలలకు ఒకసారి వాళ్లకి మందులు అందించే వాళ్లం . ఇవాళ ఈ ప్రభుత్వం పూర్తిగా వదిలి వే సింది.

శ్రీ జి.సూర్యారావు: అధ్యక్షా, గొర్రెలు ఎక్కడా మరణించ లేదనే మాట నేను చెప్పలేదు. గొర్రెలు మరణించాయి అది భయంకరమైన వ్యాధి, భయంకర వర్షాలు, విపరీతమైన వరదలు, ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలువల్ల గొర్రెలు మరణించాయి. సుమారు రెండు లక్షలు గొర్రెలు మరణించాయి. ఇప్ప టికే 65 లక్షల రూపాయలు ఖర్చు చేశాము. కొన్ని కొన్ని జిల్లాలో క్లియరెన్సు మాదగ్గర నుంచి వెళ్లడం లేటు అవుతుందని , మీరు ఖర్చు చేయండి తప్పకుండా డబ్బు మరల జమ చేస్తామని చెప్పి కలక్టర్సుకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చాము. గొర్రెలు పేదవర్గాలకు చెందినటువంటి వాళ్లు తీసుకున్నారు, వాళ్ల అందరికి కూడా ఇన్సూరెన్సు పాలసీ క్రింద ఆర్థిక సహాయం అందుతుంది. ప్రభుత్వ పరంగా తీసుకొనేటటువంటి లబ్దిదారులు వ్యక్తిగతంగా గొర్రెలు ఉన్నటువంటి వాళ్లకి ఈ పాలసీ వచ్చే అవకాశం లేదు. మేము వాళ్లలో ఒక రకమైన ఎవేర్‌నెస్ తీసుకొనివస్తున్నాము. గొర్రెలు చిన్న చిన్న కులాల వారివద్ద లేకపోతే కష్టపడి పనిచేసే వాళ్ల దగ్గరనే వుంటున్నాయి. పాలసీ కూడా వీళ్లకి ఎడాప్టు చేసుకొనే పరిస్థితులు మాకు అవకాశాలు కల్పించాలనే మాట కేంద్ర ప్రభుత్వానికి లెటరు ద్వారా తెలియచేయడం జరిగింది. దాని పైన

అవసరమైతే ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వ్యక్తిగతంగా గొర్రెలు కల్గినటువంటి రైతులు పాలసీ ద్వారా ఆర్థిక సాయం వచ్చే పరిస్థితులు తీసుకురావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరు దయచేసి మా ఆంధోళన అర్థం చేసుకోమని కోరుతున్నాను. వారు 2 లక్షల గొర్రెలు అన్నారు. 11 లక్షల 13 వేల గొర్రెలు ఉన్నాయని చెప్పి అంటున్నాను. జిల్లాల వారిగా ఒకసారి సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో 40 వేల గొర్రెలు చనిపోయాయి, విజయనగరం 30 వేలు, విశాఖపట్టణం 20 వేలు, తూర్పు గోదావరి 5 వేలు, పశ్చిమ గోదావరి 20 వేలు, కృష్ణా 40 వేలు, గుంటూరు 45 వేలు, అనంతపురం 45 వేలు, కర్నూలు 45 వేలు, మహబూబ్‌నగర్ 3 లక్షలు, రంగారెడ్డి 60 వేలు, మెదక్ 30 వేలు, నిజామాబాదు 15, కరీంమ్‌నగర్ 20 వేలు, వరంగల్ 53 వేలు, నల్గొండ 2 లక్షలు, ఖమ్మం 35 వేలు. ప్రభుత్వం ఒక స్పష్టమైన ఆలోచనతోటి క్లీన్ హ్యాండ్స్ ఉండాలి. ఇంత కలుషితమైనటువంటి మాట మాట్లాడితే ఎట్లా? 11 లక్షల గొర్రెలు చనిపోయాయి అని అంటే రెండు లక్షలు అంటే ఎట్లా? ఒప్పుకోడానికి ఏమైనా నామోషా, ఇటువైపున వున్నప్పుడు ఒంటికాలిపైన లేచేది, ఇప్పుడు మంత్రి పదవులు వచ్చిన తరువాత చప్పుడు చేయడం లేదు. కళ్ల వెంబడే నీళ్లు వస్తున్నాయి, ఒక వైపు నుంచి ఆలోచించాలి. ఇప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలో కలక్టర్ ఆఫీసును దిగ్బంధం చేశారు. చచ్చిపోయిన గొర్రెలు తీసుకొని వచ్చారు. ప్రభుత్వానికి పట్టకపోతే, ఇక్కడ మొత్తుకోకపోతే, ఎక్కడ మొత్తుకోవాలి,.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, వారు ఫర్దర్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు, దానిపైన ప్రభుత్వ రియాక్షన్ చెప్పండి,

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మేము అడిగేది ఒకటే ఇప్పుడు ఉన్న పరిస్థితులలో 11 లక్షల పైచిలుకు చనిపోయాయని నేను జిల్లాల వారిగా ఫిగర్సు ఇచ్చాను. అవునా కాదా తేల్చి చెప్పమనండి, వారికి సమాచారం రాకపోతే వాళ్ల అధికారులు ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పమనండి, నేను చెప్పింది నిజం కాకపోతే మళ్లీ మీకు అవపడను. దానికి చాలెంజ్ చేస్తారా? చేయమనండి మంత్రిగారిని. నేను ఒకటే అడగదల్చుకున్నాను. ఇప్పటికి వెయ్యి డాక్టర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ఎప్పటి లోపల భర్తీ చేస్తారు? 11 లక్షల గొర్రెలకు వివరాలు తెస్తారా? ఇప్పటికే 30 లక్షల గొర్రెలు జిల్లాలో వైద్యం లేక జీవచ్చంలాగా ఇళ్ల ముందర పడిఉన్నాయి, వీటి కోసం ఏమి చేస్తారు? చైతన్య సదస్సులు పెట్టామని అంటున్నారు. ఏ జిల్లాలో అయినా చైతన్య సదస్సులు పెడితే గొర్రెలు చచ్చిపోవడం దాదాపుగా 20 శాతం ఆగిపోతాయి. ఏ జిల్లాలో పెట్టినారో కనీసం వివరాలు ఇవ్వమనండి. ఇక్కడ అసత్యాలు చెప్పడానికి కాదు కదా, వాస్తవాలు చెప్పమనండి.

శ్రీ జి. సూర్యారావు: అధ్యక్షా, పెద్దలు నోముల నరసింహయ్యగారి ఆందోళన నాకు తెలుసు . ఆయన ఆ సామాజిక వర్గం నుంచి వచ్చిన వ్యక్తి. సహజంగా ఆయన స్పందన కాని రియాక్షన్ కాని నేను అర్థం చేసుకొనే మనిషినే . వారి యొక్క సహకారం డైరక్షన్, అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా గొర్రెల కాపారులు విషయం తీసుకున్నాము. ఆయన సలహా ఎప్పుడు పాటిస్తాము. నేను ఏ యొక్క అసత్యాన్ని చెప్పడం లేదు. ఒక వేళ అధికారులు నిర్లక్ష్యం వలనో తెలియకో ఇచ్చారని అనుకోవడం లేదు. ఎప్పుడు నేను ఎలర్టుగా వుంటున్నాను. ప్రశ్న వచ్చింది ఆ ప్రశ్న కోసం సమాచారం సేకరించామని కాదు. 2,32,425 గొర్రెలు మాత్రమే, కాదు అనేటటువంటి పద్ధతుల్లో చెబుతున్నారు. మళ్లీ ఎంక్వైరీ చేయిస్తాను. కొన్ని చనిపోయేముందే ఇలాంటి వ్యాధి వస్తుందని కొన్ని గొర్రెలను అమ్ముకొనేటటువంటి విషయాలు కూడా ఉన్నాయి. నిజంగా 20 గొర్రెలు వుంటే 10 గొర్రెలు అమ్మేసుకున్నారు. 2,3 చనిపోతే లేకపోతే 10 చనిపోతే వాటిని కాపాడుకోడానికి, ప్రాణాన్ని రక్షించడానికి ప్రయత్నించాము. ఎక్కడ మాయొక్క నిర్లక్ష్యం కాని మా కృషిలో కాని ఉన్నటువంటి చిత్తశుద్ధిలో కాని లోపం లేదు. అనేక సందర్భాలలో నోముల నరసింహయ్య గారు మమ్ములను అభినందించిన సందర్భాలు కూడా ఉన్నాయి. డాక్టర్సు కొరత ఉన్నటువంటి మాటా చాలా సందర్భాలలో చెప్పాము. ఇప్పటికే 205 మంది డాక్టర్సును ఈ యొక్క 18 నెలలోనే నా డిపార్టుమెంటు ద్వారా భర్తీ చేశాము.

ఉ.9.30

ఈనాడు భూతద్దం వేసి చూసినా వెటర్నరీ గ్రాడ్యుయేట్స్ ఎక్కడా కన్పించటంలేదు. చదువు పూర్తిచేసి వచ్చిన వెంటనే పిలిచి ఉద్యోగాలు ఇస్తున్నాము. కొందరు పెద్దపెద్ద ఉద్యోగాలకు పోతాము, ఐ.ఎ.ఎస్. మరియు ఐ.పి.ఎస్. ఉద్యోగాలకు వెళతాము అనుకునేవారిని మరియు వారి తల్లిదండ్రులను కన్విన్స్‌చేసి తీసుకువచ్చి సుమారు 205 ఉద్యోగాలు ఇచ్చాము. నెలాఖరుకు సుమారు 500 మంది వెటర్నరీ అసిస్టెంట్స్ ట్రైనింగ్ పూర్తిచేసుకుని బయటకు వచ్చే అవకాశం ఉన్నది. వారికి ఉద్యోగాలు ఇస్తాము. రిటైర్ అయినటువంటి సుమారు300 మంది డాక్టర్స్ సర్వీసెస్ కూడా తీసుకోమని ఆదేశాలు ఇచ్చాము. డాక్టర్స్ కొరత తీర్చటానికి ప్రయత్నిస్తున్నాము. ఈ డాక్టర్స్ కొరతను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు ఒక డైరెక్షన్ ఇచ్చారు. వెటర్నరీ మొబైల్ క్లినిక్స్ ఎస్టాబ్లిష్ చేసుకోవాలని ముఖ్యమంత్రిగారు చెప్పటం జరిగింది. తద్వారా డాక్టర్స్ కొరత ఉన్న ప్రదేశాలలో ఒక వ్యాన్‌ను ఏర్పాటుచేసి, మందులను సమకూర్చి ఒక డాక్టర్‌ను ఆ మొబైల్ వ్యాన్‌లో వారానికి ఆరు రోజులపాటు ఆరు రూట్లలో తిరిగేట్లు చేయగలిగితే ఉపయోగకరంగా ఉంటుందన్న ఆలోచనను వ్యక్తపరచటం జరిగింది. దూరప్రాంతాలలో ఉన్నవారు, పశువైద్యశాల లేక ఇబ్బందులుపడుతున్నవారికోసం ఈ సంచార పశువైద్యశాల ఎస్టాబ్లిష్ చేసుకుందాము. 41 రూట్లలో వీటిని త్రిప్పటంద్వారా ఈ క్రైసిస్‌ను మీట్ అవ్వాలని చూస్తున్నాము. డాక్టర్స్ కొరత విషయమై ఒక విషయాన్ని నిర్దిష్టంగా చెప్పదలచాను. ఫిబ్రవరి, మార్చి నాటికిగాని విద్యార్థులు చదువుపూర్తిచేసుకుని రారు. వారు చదువు పూర్తిచేసుకుని వస్తేనే మనం ఉద్యోగాలు ఇవ్వగలుగుతాము. డాక్టర్ల కొరత తీర్చటానికి రిటైర్డ్ డాక్టర్స్ సేవలు కూడా ఉపయోగించుకుంటున్నాము. ఎక్కడా ఒక్క మాట అబద్ధం చెప్పవలసిన అవసరం మాకు లేదు. అబద్ధంచెప్పి సభను తప్పుదోవ పట్టించవలసిన అవసరం నాకుగాని, ప్రభుత్వానికిగాని లేదు. నావద్ద ఉన్న లెక్కల ప్రకారం చనిపోయిన గొర్రెల సంఖ్య సుమారు రెండు లక్షల వరకు ఉన్నది. కాదని మీరు అంటున్నారు కాబట్టి ఈరోజే రీజనల్ డైరెక్టర్స్‌కుచెప్పి జిల్లాలవారీగా మరలా సమాచారాన్ని క్రోడీకరిస్తాను. నిజంగా ఈమధ్య కాలంలో ఎక్కడైనా ఈరకంగా చనిపోయిన గొర్రెలు ఉంటే గుర్తించమని ప్రత్యేకంగా కోరతానని మనవిచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ప్రభుత్వం తరపున మాట్లాడుతూ ఏ ఒక్క గొర్రె కూడా చనిపోలేదని అనలేదు. It is a fact that there was an epidemic. ఈ ఎపిడమిక్‌లో గొర్రెలు మరణించాయి. రాష్ట్రం మొత్తం మీద సుమారు 2,13,73,563 గొర్రెలు ఉన్నట్లు లెక్కలు ఉంటే అందులో సుమారు 2,32,425 గొర్రెలు చనిపోయాయని లెక్కలు చెబుతున్నాయి. It constitues almost 1.08%. ఎక్కువ గొర్రెల మరణాలు సంభవించింది కర్నూలు జిల్లాలో. ఇక్కడ 2.145% గొర్రెలు చనిపోయాయి. మహబూబ్‌నగర్‌లో 3.392%, గుంటూరులో 2.172%, ప్రకాశం జిల్లాలో 1.604%, విశాఖపట్నం జిల్లాలో 1.771% గొర్రెలు చనిపోయాయి. రాష్ట్రం మొత్తంమీద లెక్క వేసుకుంటే 1.087% గొర్రెలు చనిపోయాయి. అంటే ఉన్న గొర్రెల్లో ప్రతీ వంద గొర్రెలకు ఒక గొర్రె చనిపోయింది. This figure is not at all a small figure.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అది రాంగ్ ఫిగర్.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మీవద్ద వేరే ఫిగర్ ఏదైనా ఉంటే ఇవ్వండి. జనార్దనరెడ్డిగారూ, మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి లెక్కలు చూపించారో అంతకంటే మర్యాదకరమైన లెక్కలే చూపిస్తున్నాము. మీరు సుమారు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. మీరు ఏమేరకైతే లెక్కలు వేసుకుంటూ వచ్చారో అందరికీ తెలుసు. ఆ విషయమై నేను కూడా అప్పుడు చాలా గట్టిగా అడిగాను. అందువల్లనే లెక్కల విషయంలో చాలా కేర్‌ఫుల్‌గా ఉండమని మావారికి ఒకటికి పదిసార్లు నేను గట్టిగా చెబుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అదే యంత్రాంగం ఇప్పుడు కూడా ఉంది సర్. Machinery of the Government is the same.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: కరెక్ట్, అదే యంత్రాంగం ఉన్నది. అయితే మాకు తప్పుడుదారి చూపించవద్దని మేము వారికి గట్టిగా చెప్పాము. మీరు చెప్పిన దాని ప్రకారం రీవెరిఫై చేయిస్తామని మంత్రిగారు అన్నారు. నేను ఇంతకుముందు మావద్ద ఉన్న లెక్కల ప్రకారమే అన్నాను. Even you can verify my statement what I have made about 5 minutes back. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు మందులకొరకు వారు కేటాయించిన బడ్జెట్ రూ.9 కోట్లు. 2004-05లో దానిని రూ.11 కోట్లకు పెంచాము. 2005-06లో, అనగా ఈ సంవత్సరం దానిని రూ.15 కోట్లకు పెంచాము. అత్యవసరమైనప్పుడు కొంత డబ్బు ఎడిషనల్‌గా రిలీజ్‌చేయటానికి కూడా వెనుకాడటంలేదు. నాకు గుర్తున్నంతవరకు, ప్రత్యేకంగా ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ లేక త్రోట్ , టంగ్ డిసీజ్‌కు సంబంధించి ఎడిషల్‌గా రూ.65 లక్షల డబ్బు కావాలంటే ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా వెంటనే రిలీజ్‌చేశాము. ఇటువంటి ఎపిడమిక్స్ వచ్చినప్పుడు అవసరమైన డబ్బు వెంటనే శాంక్షన్ చేయమని చెప్పాము. మాకు తెలిసి సమస్యలు ఉన్నాయి. గత 8, 10 సంవత్సరాలుగా డ్రౌట్ వచ్చింది. ఆ సమయంలో కేటిల్ బ్రీడింగ్ అనేది ఆల్టర్‌నేటివ్ సోర్స్ ఆఫ్ ఇన్‌కమ్. కరువు వచ్చినప్పుడు మనుష్యులను ఆదుకునేవి అవే. కేటిల్ కొరకు అప్పు ఇవ్వాలని చెప్పాము. డ్వాక్రా క్రింద ఋణాలు తీసుకునే ప్రతి ఇంటిలో విధిగా ఒక గొర్రె, బర్రె ఉండాలని చెప్పాము. ఆవిధంగా చెప్పి అప్పులు ఇప్పిస్తున్నాము. ప్రధానమైన సమస్య మరొకటి ఉన్నాది. బ్యాంకులు కేటిల్‌కు ఋణాలు ఇచ్చేప్పుడు గొర్రెలకు, బర్రెలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ అడుగుతోంది. అప్పుడు ఖచ్చితంగా వాటికి ఇన్సూరెన్స్ ఉంటుంది. ఎప్పుడైతే ఋణం తీరిపోతుందో, గొర్రెలు పెంపకందార్ల సొంతమవుతాయో అప్పుడు వాటికి ఇన్సూరెన్స్ ఉండటంలేదు. అదేవిధంగా ఇన్సూరెన్స్ ప్రీమియం ఎక్కువగా ఉంటోందన్న అభిప్రాయం కూడా ఒకటి ఉన్నది. కేంద్రప్రభుత్వం ఒక కమిటి ఏర్పాటుచేసింది. I am Chairman of that Committee. మూడు, నాలుగు రోజుల్లో ఆ కమిటి మీటింగ్ ఉన్నది. 11వ తేదీన ఆ కమిటి మీటింగ్ ఉన్నది. దీనికి సంబంధించి కాంప్రహెన్సివ్ పాలసి ఒకటి ఏర్పాటుచేసి ప్రతి షీఫ్, గోట్ మొదలైన మిల్క్ క్యాటిల్‌కు ఇన్సూరెన్స్ చేయించే కార్యక్రమం చేయించాలి. దానికి సంబంధించి ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలి. అవసరమైన మేరకు ఇన్సూరెన్స్ ప్రీమియం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భరించాలనే ప్రపోజల్ ఇవ్వబోతున్నాము. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో ఈవిధంగా రికమెండ్ చేయాలని అనుకుంటున్నాము. షీప్స్‌కు సంబంధించి షెపర్డ్స్ ఫెడరేషన్ ఒకటి ఏర్పాటుచేశాము. గొర్రెల పెంపకందార్ల ఫెడరేషన్ ఏర్పాటుచేశాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అది ఇంకా అమలులోకి రాలేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: కార్యక్రమం జరుగుతూ ఉంటుంది. ఏర్పాటుచేశామని అంటున్నాను. దానికి సంబంధించి ఛైర్మన్‌ను ఎవరిని పెట్టాలనే విషయంపై నర్సింహయ్యతో మాట్లాడాను.
ఉ.9.40

అధ్యక్షా, తరువాత మేము ఇజ్రేల్‌కు వెళ్లినప్పుడు కూడా చూశాము. అక్కడ గొర్రెల పెంపకం చాలా ఫాస్ట్‌గా జరుగుతున్నది. They are putting in lot more weight. అక్కడి మాదిరిగా స్టాల్స్ లాగా పెట్టుకునే కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాము. అందుకోసం కొంత శాంపుల్ షీప్స్‌ను అక్కడి నుండి ఇంపోర్ట్ చేయించి ప్రోగ్రెసివ్ ఫార్మర్స్‌ను ఎవ్విరి డిస్ట్రిక్ట్‌లో ఐడెంటిఫై చేయించి కనీసం ఒక్కొక్క జిల్లాలో ఒకరినో ఇద్దరినో ఐడెంటిఫై చేసి ఒక్కొక్క చోట 50, 100 గొర్రెల చొప్పున పెంపకం చేపట్టేలాగా స్టాల్ ఫీడింగ్ చేసుకోగలిగితే మరింత ఆదాయం వస్తుందనే విషయాన్ని పరిశీలన చేస్తున్నాము. వాటిని ఇజ్రేల్ నుండి తెప్పించుకోవడం కోసం పర్మిషన్ ఇవ్వమని ఇప్పటికే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రాశాము.

అధ్యక్షా, ప్రతి చోట కూడా ఎక్కడ ఏవిధమైన అవకాశముంటే గ్రామాల్లో ఆర్థిక మేళ్లు జరగడం కోసమై ఆ కార్యక్రమాలు తప్పకుండా చేయాలని, గొర్రెల పెంపకంను మరింత పెంచాలని, మరింత లాభదాయకంగా చేయాలనే ప్రయత్నాలు చాలా గట్టిగా

చేస్తున్నాము. బట్, స్టిల్ ఇంత పెద్దయెత్తున లైవ్‌స్టాక్ వున్నప్పుడు ఏదో ఒక విధంగా గొర్రెలకు ఎప్పుడో ఒకసారి జబ్బులు రాకతప్పదు. ఎపిడిమిక్స్ రాకతప్పదు. కనుక వీలున్నంత వరకు ప్రివెంటివ్ మెడిసిన్స్ వాడాలి. ఎనాక్యులేషన్స్ వాడాలి. ఏవైనా జబ్బులు వచ్చినప్పుడు డబ్బు కోసం వెనకా, ముందు చూడకుండా గట్టిగా చర్యలు తీసుకోవడం కోసం డబ్బు ప్రొవైడ్ చేశాము. సరిగా రెండు సంవత్సరాల క్రింద 2003-04 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న చివరి సంవత్సరంలో మందుల కోసం ప్రొవైడ్ చేసిన డబ్బుల కంటే కూడా మేము ఎక్కువ ప్రొవైడ్ చేశాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

లెక్కలున్నాయయ్యా. కాదని చెప్పండి మీరు. మీకు అంత ఓపిక లేకపోతే ఎలా? మీకంటే బాగా చేశామని చెప్పడం కూడా తప్పేనా? మీకంటే బాగా చేశామయ్యా. మీకంటే బాగా చేశామని చెప్పడం మీకు ఏమైనా బాధగా వుందా? వుంటే వుండొచ్చు కాని నేనేమీ సహాయం చేయలేను. ఐ కాన్ట్ హెల్ప్ ఇట్. కాని నేను ప్రజలకు అన్ని వివరాలు చెప్పాలి కదా. ఇంత పెద్ద ఎపిడిమిక్ వచ్చినప్పుడు తప్పకుండా మేము అన్ని విధాలుగా ప్రొటెక్ట్ చేసే కార్యక్రమాలలో ఏమాత్రం వెనుకపడము. తప్పకుండా ఈ రాష్ట్రానికి సంబంధించి సర్వతోముఖమైన అభివృద్ధి కోసమై, మరీ ముఖ్యంగా గ్రామాల్లో ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం కోసమై గొర్రెలు, బర్రెలు, క్యాటిల్ పెంచే కార్యక్రమాలలో ఏమాత్రం వెనకపడము. తప్పకుండా ప్రతి విషయంలోనూ ప్రొటెక్ట్ చేస్తాము.

( సిపి ఎం మరియు తెలుగుదేశంపార్టీ సభ్యులచే అంతరాయం )

MR. SPEAKER : Question No. 25(4032) has been postponed at the request of the Member. మినిస్టర్ గారు జవాబు చెప్పారు. The Chief Minister has given further information. ఇది చర్చ కాదు క్లారిఫికేషన్స్ అడగడానికి. ఇది క్వశ్చన్ అవర్.

( సిపి ఎం మరియు తెలుగుదేశంపార్టీ సభ్యులచేమళ్లీ అంతరాయం )

లేదండీ మీ ప్రశ్నకు మినిస్టర్ గారు జవాబు చెప్పారు. దానిపై Chief Minister has given further information. Now, please take your seats. That is enough. It is not a short discussion. If you have any further information, you can pass it on. We cannot go on and on. I am sorry. No more on this.

## కరీంనగర్ జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు

ప్రశ్న నెం.26( 4190)

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ. కరీంనగర్ జిల్లా మునిసిపల్ ప్రాంతాలలోని ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రులలో అధికారులు ప్రజలకు సరి అయిన వైద్య సేవలను అందించడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయంలో ఏవైనా చర్యలను చేపట్టారా?

ఇ. లేనట్లయితే ఎప్పటిలోగా చర్యలను చేపడతారు?

**ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి(శ్రీ కె. రోశయ్య ):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ.	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

( సిపి ఎం మరియు తెలుగుదేశంపార్టీ సభ్యులచేమళ్లీ అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ మూడు సార్లు సప్లిమెంటరీస్ అడిగారు. మినిస్టర్ గారు జవాబు చెప్పారు. దానిపై సి ఎం గారు కూడా ఫర్దర్‌గా యాడ్ చేసి చెప్పారు. ఇంకా క్లారిఫికేషన్స్ కావాలంటే ఇది డిబేట్ కాదండీ. క్వశ్చన్ అవర్. It is not a Short Discussion.

( సిపి ఎం మరియు తెలుగుదేశంపార్టీ సభ్యులచేమళ్లీ అంతరాయం )

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, నేను సమాధానాన్ని మళ్లీ రిపీట్ చేస్తున్నాను. ఎ ప్రశ్నకు సమాధానం లేదండీ. బి ప్రశ్నకు సమాధానం ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. సి ప్రశ్నకు సమాధానం ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

( సిపి ఎం మరియు తెలుగుదేశంపార్టీ సభ్యులచేమళ్లీ అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః వాటార్ ది రీజన్స్ ఫార్ ప్రొటెస్ట్ అండీ? There is no disagreement here. డిస్ అగ్రిమెంట్ ఏమీ లేదు ఇక్కడ. మీ దగ్గర ఇంకా ఏమైనా సమాచారం వుంటే అందజేయమంటున్నారు. దానికి కూడా ప్రొటెస్ట్ చేస్తామంటే ఎలా?

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేనదేమేంటే ముఖ్యమంత్రి గారు చెప్పిన దానిని స్వాగతిస్తున్నాము. కాని రు.221 కోట్ల నష్టం జరిగింది. ఇప్పటికే చనిపోయిన గొర్రెలకు సంబంధించి దాదాపు రు. 221 కోట్ల మేరకు నష్టపోయిన పరిస్థితి వుంది కాబట్టి .......

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ, మీరు నిరసన తెలుపుతామన్నారు. కాని మళ్లీ సబ్జెక్టులోకి పోయి మాట్లాడుతున్నారు. You are again converting it into a Debate. I am sorry. మీరు ప్రొటెస్ట్ చేయాలనుకుంటే చేయండి. ఇది క్వశ్చన్ అవరండీ. షార్ట్ డిస్కషన్ కాదు. ఐ యాం సారీ. I have to withdraw the mike. I cannot function like this. The Chief Minister has intervened to supplement his Minister. If you want to protest, you are well within your right. I need not enlighten you on everything.

శ్రీ నోముల నర్సింహయ్యః అధక్షా, నేను చెప్పేదేమంటే ప్రొటెస్ట్ చేయడానికి మేము సిద్దంగా లేము. ముఖ్యమంత్రి గారితో ఆయా వర్గాల వారికి తగిన విధంగా సహాయ సహకారాలందించేవిధంగా చేయించాలన్నది నా తాపత్రయం. ఇప్పటికే రు. 221 కోట్ల మేరకు నష్టం జరిగిపోయింది. నేచురల్ కలామిటీస్ వచ్చినప్పుడు ఏవిధంగా ఆదుకుంటారో ఆ విధంగా ఇప్పుడు జరిగిపోయిన ఈ నష్టాన్ని కూడా ఆ విధంగా ఆదుకోవాలని నా కోరిక. మీరు జిల్లాలవారీగా రెవిన్యూ అధికారులకు అన్ని రకాలుగా ఆదేశాలిచ్చి enumeration చేయించి కొద్దోగొప్పో సహాయం చేయమని కోరుతున్నాను. ఇక ఇన్సూరెన్స్‌కు సంబంధించి ముఖ్యమంత్రి గారేమో కేంద్ర ప్రభుత్వమని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ, రిపిటీషన్ వస్తున్నది. మీరు ఇంతకుముందు చెప్పిందే మళ్లీ చెబుతున్నారు. ఎన్యూమరేషన్ చేయండని మీరు అడుగుతున్నారు. గవర్నమెంట్ ఏమి చెప్పింది? మా దగ్గరున్న సమాచారం మేము చెప్పాము. మీ దగ్గరేమైనా ఫర్దర్‌గా సమాచారం వుంటే వుయ్ ఆర్ విల్లింగ్ అని చెబుతున్నారు కదా? మళ్లీ రిపిటీషన్ ఎందుకు చెప్పండి? మీరు చెప్పిన దానికి దేహేవ్ అగ్రీడ్. మీ ఇద్దరి మధ్య అగ్రిమెంట్ వున్న తరువాత ఇంకా ఇబ్బంది ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఈ జబ్బు చాలా తీవ్రంగా వుండి గొర్రెల కాపరులు విపరీతంగా నష్టపోయారు. వాళ్లకు కొద్దగొప్పో సహాయం అందించాలని తప్ప నాకు వేరే వుద్దేశం లేదు. ఎవరినీ హర్ట్ చేసే ఆలోచన లేదు. ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. గతంలో రామకృష్ణుడు గారు రు. 86 కోట్లు ఇస్తామని చెప్పి ఆరు కోట్ల రుపాయలు మాత్రమే ఇచ్చారు సార్. అప్పుడు ఎంత గొడవ చేసినా ఇవ్వలేదుసార్. వీళ్లు ఇస్తామంటున్నారు కాబట్టి అడుగుతున్నాము సార్. మేమడిగేదేమంటే గొర్రెల

కాపరులు నష్టపోయిన రు. 221 కోట్ల రుపాయలలో కొద్దో గొప్పో సహాయం చేయమని కోరుతున్నాము. బ్యాంకులకు సూచిస్తే వాళ్లు ఇవ్వడం లేదు. ప్రభుత్వాన్ని ఇనీషియేషన్ తీసుకోమనండి. ఇక రెండవదేమంటే ఇన్సూరెన్స్‌కు సంబంధించి గొర్రెల కాపరులు సగం చెల్లించడానికి సిద్ధంగా వున్నారు కాబట్టి మిగతా సగం భరించడానికి కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పకుండా రాష్ట్రమే భరించేలా చర్యలు తీసుకోండి. వీరందరినీ వెంటనే పనుల్లోకి తీసుకొస్తే వారికి ఉపాధి దొరుకుతుంది కదా?

శ్రీ జి, సూర్యారావుః అధ్యక్షా, ఏదైతే గొ ర్రెల కాపరులు నష్టపోయారో వారికి ప్రభుత్వం ద్వారా, బ్యాంకుల ద్వారా మరియు ఇన్సూరెన్స్ ద్వారా .........

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. Let him complete.

శ్రీ జి. సూర్యారావుః గౌరవ సభ్యులు నర్సింహయ్య గారు చెప్పినట్లు ఆ వర్గాలకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలందించడం జరుగుతుంది. ఎవరైతే గొర్రెలను కోల్పోయారో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పరంగా డి ఆర్ డి ఎ మరియు వెలుగు ప్రాజెక్టుల ద్వారా మరియు ఇతరత్రా వెల్ఫేర్ ఏజెన్సీల ద్వారా ప్రతి లబ్దిదారునికి ఏదోరకంగా బ్యాంకుల ద్వారా రుణాలిప్పించి వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇన్సూరెన్స్ గురించి ముఖ్యమంత్రి గారు క్లియర్‌గా చెప్పారు. తప్పకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇన్సూరెన్స్ చేయించేందుకు చర్యలు తీసుకుంటాము.

డా. ఎన్.జనార్ధన్ రెడ్డిః సార్ గొర్రెల కాపరుల పట్ల ఈ ప్రభుత్వం చులకనగా మాట్లాడడం మాకు చాలా బాధను కలిగిస్తున్నది. గతంలో ముఖ్యమంత్రి గారు ఏదో ఒక గొర్రెపిల్లను పెంచుకొని ముద్దాడి నట్లు కాదు సార్. ఈ రోజు రాష్ట్రంలో ఎన్నో గొర్రెలు చనిపోయాయి. వంద గొర్రెలున్న చోట 50, 60 వరకు చనిపోయాయి. అందులో మూడు శాతం వరకు మా జిల్లాలోనే చనిపోయాయని చెబుతున్నారు. మీరు ఎన్యూమరేషన్ సరిగా చేయించండి. మళ్లీ సరిగా ఎన్యూమరేషన్ చేయించి నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరముంది. వారికి సరియైన రుణాలు అందించి ఈ సామాజిక వర్గానికి చెందిన వారిని ఆదుకోవాలి.గొర్రెల కాపరుల పట్ల ప్రభుత్వ పరంగా ఇంత చులకనగా మాట్లాడడం సరియైనది కాదు. గొర్రెల కాపరుల గురించి ప్రభుత్వం ఇంత నిందాపార్వకంగా మాట్లాడడం ఏమాత్రం సమంజసం కాదు. గొర్రెల కాపరుల పట్ల అనుసరిస్తున్న ప్రభుత్వ విధానం మంచిది కాదు సార్. గతంలో మేము మందుల కోసం కోటి 60 లక్షల రుపాయలు ఇచ్చాము. ప్రస్తుతం మీరిచ్చిన డబ్బుతో ఒక్కొక్క గొర్రెకు పది పైసలు కూడా రాదు. కాబట్టి ప్రస్తుతమున్న గొర్రెల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని కనీసం రు. 10 కోట్లయినా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఇన్సూరెన్స్ కూడా 50 శాతం మేరకు గొర్రెల కాపరులు చెల్లించడానికి సిద్ధంగా వున్నారు కాబట్టి మిగిలిన 50 శాతం రాష్ట్రప్రభుత్వం భరించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈనాడు గొర్రెల కాపరులు ఆర్థికపరమైన ఎన్నోఇబ్బందులనెదుర్కొంటున్నారు. వాళ్లను ఆదుకోకపోతే రైతుల మాదిరిగానే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి గొర్రెల కాపరుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. కాని ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది కాబట్టి గొర్రెల కాపరుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిరసన తెలుపుతున్నాము.

ఉ 9.50

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః అధ్యక్షా, గొర్రెల కాపరులను గాని, ఇంకెవరినైనా గాని ఎవరైనా నిందాపూర్వకంగా మాట్లా డారా? మేమేదో మాట్లాడినట్లు ఆయనగారు ప్రొజెక్ట్ చేస్తున్నారు, అది చాలా తప్పు . మేమెవ్వరమూ ఆవిధంగా మాట్లాడలేదు, ఏమి మాట్లాడాము, రికార్డులు చూడండి, మైకు ఇచ్చారు కదాని ఇష్టాపూర్వకంగా మాట్లాడితే ఎలా? గొర్రెల కాపరులంటే ఆయన కేదో బాగా సానుభూతి ఉన్నట్లు, మాకు లేనట్లు మాట్లాడుతున్నారు. నన్నే ఆయనగారు నిందాపూర్వకంగా మాట్లాడారు, నేనేదో

గొర్రెపిల్లను ఎత్తుకుని ముద్దు పెట్టుకున్నట్లు చెప్పారు. అవును, అందులో తప్పేముంది నాయనా? చచ్చిపోయిన గొర్రెలకు కాంపెన్జేషన్ ఇచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేయాలన్నారు. ఇంతకు ముందు పది సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు ఏమేరకు ఎంతమంది గొర్రెలకాపరులకు ఎంత కాంపెన్జేషన్ ఇచ్చారో దానికంటే డబుల్ కాంపెన్జేషన్ మేము ఇస్తాం, మీరు ఎంతమేరకు ఇచ్చారో చెప్పండి .

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నపుడు చనిపోయిన ఒక్కొక్క గొర్రెకు ఎంతెంత చొప్పున గొర్రెల కాపరులకు కాంపెన్జేషన్ ఇచ్చారో అంత కంటే డబ్బుల్ కాంపెన్జేషన్ ఇస్తాం, మీరెంత ఇచ్చారో చెప్పండి. మొన్న జరిగిన స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కాన్ఫరెన్స్‌లో ఈవిషయాన్ని నాఅంతకు నేనే రెఫర్ చేసి బ్యాంకర్స్‌కు చెప్పడం జరిగింది. రెండు కోట్లకు పైగా ఉన్న గొర్రెలలో దాదాపుగా ఒకశాతం అంటే రెండు లక్షల గొర్రెలు రాష్ట్రంలో చనిపోయాయి, దీనికి సంబంధించి మీరు అడిషనల్‌గా వారికి లోన్ ఫెసిలిటీస్ బాగా పెంచాలని బ్యాంకర్స్‌ను కోరడం జరిగింది. మేము చేసే కార్యక్రమాలు చేస్తున్నాం . రాష్ట్రంలో 8కోట్ల మంది మనుష్యులున్నారు. అలాగే పశు సంపద కూడా ఉంది, ఇంత పెద్ద రాష్ట్రంలో రకరకాల సమస్యలు వస్తుంటాయి. కాని సమస్యలు వచ్చినపుడు మేము సరిగా స్పందించామా లేదా? మేము ఏమైనా నీరో మాదిరిగా నిద్రబోతున్నామా? ప్రకృతి వైపరీత్యాలు వస్తాయి, జబ్బులు వస్తాయి, సమస్యలు వచ్చినప్పుడెల్లా వెంటనే స్పందిస్తున్నాం . మీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం సబబు కాదు, దయ చేసి మీరు గురువింద నీతిని గుర్తుకు తెచ్చుకోండి. మీకంటే మేము బాగా చేస్తున్నామా, లేదా? అనే విషయాన్ని చూసుకోండి. ఎప్పుడైనా, ఎక్కడైనా అర్థరాత్రి నిద్రలేపండి జనార్థన్‌రెడ్డిగారూ, మీకంటె ఎక్కువగా రెస్పాండ్ కావడానికి మేము ఏమాత్రం వెనక్కు బోము.

MR. SPEAKER: Q.No. 4032 has been postponed at the request of the Member. Now, Question No. 4190. మినిస్టర్‌గారూ, మీరు ఆల్‌రెడీ దీనికి సమాధానం ఇచ్చారు కాబట్టి ఇప్పుడు సప్లిమెంటరీ అడుగుతారు. కొమిరెడ్డి రాములు గారు మీరు మాట్లాడండి.

శ్రీ కొమిరెడ్డి రాములు : స్పీకర్ సార్, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న . మంత్రిగారు ఏదైతే జవాబు చెప్పారో ........

డా. ఎన్. జనార్థన్ రెడ్డి : సార్, మేము ప్రొటెస్ట్ చేస్తాం, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: The Minister has already replied. I cannot allow all such protests. Take advice from the Chair. You have already protested. Your protest has been registered.

(Interruptions)

శ్రీ కొమిరెడ్డి రాములు : సార్, ఇది కరీంనగర్ జిల్లాలోని వైద్య సేవలకు సంబంధించిన ప్రశ్న . డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య సేవల గురించి ప్రత్యేకమైన శ్రద్ధ వహించి మా జిల్లాకు అనేక నిధులు ఇచ్చారు . అయినప్పటికీ...............

(ఈదశలో బిజెపి సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి లేచి 'గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చెల్లించాలి' అనే బ్యానర్‌ను ప్రదర్శిస్తూ, మాట్లాడడానికి తనకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరుతున్నారు. )

MR. SPEAKER: Kishen Reddy garu, please resume your seat. You are not even signatory. Please take your seat.

శ్రీ కొమిరెడ్డి రాములు ః సార్, ఒక విషయాన్ని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను, దయచేసి మంత్రిగారు రెస్పాండ్ కావాలని కోరుతున్నాను. కరీంనగర్ ెలో ఉన్న జిల్లా ఆసుపత్రిలో సి.టి. స్కాన్ పని చేయడం లేదు. జగిత్యాలలో పూర్తి మెషినరీ లేదు. వైద్య సదుపాయాలు కావాలని మేము కోరుతున్నాం .

(బిజెపి సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ తనకు ప్రొటెస్ట్ చేసే అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరు తున్నారు. )

MR. SPEAKER : Kishan Reddy garu, this is not proper. ప్రతి ఒక్క సభ్యుడు లేచి ప్రొటెస్ట్ చేస్తాం, వాకౌట్ చేస్తాం, మాకవకాశం ఇవ్వమంటే ఎలా? I have already made it very clear. I am sorry. There has been a regular practice. You are not signatory. ఎవరైతే సిగ్నెటరీస్ ఉంటారో వారు మాట్లాడారు, మేజర్ పొలిటికల్ పార్టీ వాళ్లకు అభిప్రా యభేదాలుంటే ప్రొటెస్ట్ చేసి కూర్చుంటున్నారు. క్వశ్చన్ అవర్‌లో ప్రతి పార్టీ వాళ్లు లేచి నిరసన తెలపడమేమిటి? Inspite of it I have been giving you opportunity.ప్రతి ఒక్కరు లేచి మాట్లాడతామంటే ఎలా? This is not proper. Please take your seat. Kindly adhere to the Chair's advice. You are not even signatory. Your name has not been mentioned. I am sorry.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః మైకు లేకుండా – ఇది అన్యాయం సార్, నేను కూడా వెల్ లోకి రావాలా? అందరిలాగా నేను కూడా వెల్‌లోకి వస్తేనే మాట్లాడడానికి అవకాశం ఇస్తారా?

మిస్టర్ స్పీకర్ ః మీరు వెల్‌లోకి వస్తే అసలు మైకే రాదు. మీకు ఇంతకు ముందే చెప్పాను, సమయం వచ్చినపుడు మీకు తప్పకుండా అవకాశం ఇస్తాను, నాకు మైకు, నాకు మైకివ్వండని ఈవిధంగా పట్టుబడితే ఎలా? ప్రతి ప్రశ్నపై పది మంది సభ్యులు లేచి ప్రొటెస్ట్ చేస్తాం, వాకౌట్ చేస్తామంటే హౌస్ ఎలా నడుస్తుంది? Your point is well taken. Your protest is registered. This is not proper. I cannot allow like this. The Chair has said. Please take your seat. వెల్‌లోకి వస్తే మైకే రాదు.

SRI KOMIREDDY RAMULU: Sir, the question is: "Whether it is a fact that Officers are not providing proper medical service to the public in major Government Hospitals in the Municipal areas of Karimnagar district." లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని చెప్పారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః ( మైకు లేకుండా) సార్ , మీరు నన్ను అభినందించాలి, ఎందుకంటే నేను ఎప్పుడూ కూడా వెల్‌లోకి రాలేదు.

MR. SPEAKER: I have told you. Please take your seat. The Chair is appealing to you to take your seat. ఒక నిముషం, రెండు నిముషాలు కాదు. I have appreciated you. We have to go through certain practices. I cannot allow the House to move to sway. You have option. ఇది మంచి పద్ధతి కాదు. ఈ సబ్జెక్ట్ చాలా ముఖ్యమని మీరనుకుంటే మీకు అవకాశం వచ్చినపుడు టేకప్ చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః సార్, ఇది మొండి ప్రభుత్వం . I will not speak, I want to register my protest. మీరు అవ కాశం ఇస్తే ఇప్పటివరకు అయిపోయేది కదా సార్.

MR. SPEAKER: I am appealing to you to kindly bear with me. Please take your seat. In some other form I will see that you will raise it.

(గౌరవ సభాపతి సూచన మేరకు శ్రీ జి. కిషన్ రెడ్డి తన సీటులో ఆశీనులయ్యారు.)

ఉ.10.00

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, మంత్రిగారు దయచేసి రెస్పాండ్ కావాలి. కరీంనగర్ జిల్లాలోని మునిసిపల్ ప్రాంతాలలో వైద్య సదుపాయాలను గురించి ప్రశ్న వేయడం జరిగింది. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత కరీంనగర్ జిల్లాలో పేదలకు వైద్య సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. వైద్య సేవలను పేదలకు సరిగా అందించడం లేదని స్పెసిఫిక్ క్వశ్చన్ వేయడం జరిగింది. ప్రభుత్వ అధికారుల నుండి సహాయం అందడంలేదనేది ప్రశ్న. కరీంనగర్ డిస్ట్రిక్ట్ హెడ్క్వార్టర్స్ హాస్పిటల్‌లో సిటి శ్కాన్, యితర మెషినరీ లేదు. చాలా రోజులుగా ఫిజిషియన్ లేడు. సర్జన్ లేడు. గైనకాలజిస్ట్‌ను యివ్వవలసిందిగా కంటిన్యుయస్‌గా అడిగినా యివ్వడం లేదు. ఇప్పుడే టెలిఫోన్ చేసి తెలుసుకున్నాను. కుక్క కరిస్తే యిచ్చే యింజక్షన్స్ లేవు. మెడిసిన్స్‌కు సంబంధించిన బడ్జెట్ కూడా ఈ హాస్పిటల్స్‌కు తక్కువగా వుంది. కరీనగర్ జిల్లా హాస్పిటల్‌లో డాక్టర్ నరేంద్ర సర్జన్. నెలకు ఆయన వంద ఆపరేషన్స్ దాకా చేస్తారు. ఆయనవల్ల కొంత తప్పు జరిగి వుండవచ్చు. ఆయనను సస్పెండ్ చేసిన తరువాత ఆపరేషన్స్ కుంటుపడ్డాయి. అధ్యక్షా ఆయనపైన సస్పెన్షన్‌ను రివోక్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఆయన లేనందున పేషెంట్స్ బాధపడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, పెద్దలు రాములుగారికి వివరాలన్నీ చదివి వినిపించలేను. మీరు చెప్పినట్లుగా కొంతమేరకు డాక్టర్ల కొరత వున్న మాట నిజం . కానీ గుడ్డిలో మెల్ల అన్నట్లుగా కరీంనగర్ జిల్లాలో వున్న డాక్టర్ల సంఖ్య చాలా జిల్లాలలోని సంఖ్య కంటే మెరుగ్గా వుంది. అధ్యక్షా, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులు మొత్తం శాంక్షన్డ్ పోస్టులు 69 కాగా ఒక్క కరీంనగర్‌లోనే కాదు, కరీంనగర్ జిల్లా అంతటికి కలిపి 830 పడకలు గల హాస్పిటల్స్ వున్నాయి. డిస్ట్రిక్ట్ హాస్పి టల్, కరీంనగర్, జగిత్యాల ఏరియా హాస్పిటల్ – 100 పడకలు, గోదావరి ఖని ఏరియా హాస్పిటల్ – 100 పడకలు, ఏరియా హాస్పిటల్ , సిరిసిల్ల – 100 పడకలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మెట్‌పల్లి – 50 పడకలు, పిహెచ్‌సి, పెద్దపల్లి – 50 పడకలు, పిహెచ్‌సి , మహదేవ్‌పూర్ – 50 పడకలు, పిహెచ్‌సి, మంథని – 50 పడకలు , మొత్తం మీద జిల్లా అంతటా 830 పడకలు గల హాస్పిటల్స్ వున్నాయి. 69 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ శాంక్షన్డ్ పోస్టులు కాగా అందులో 39 మంది రెగ్యులర్ బేసిస్ మీద పనిచేస్తున్నారు. 21 మంది కాంట్రాక్ట్ బేసిస్ మీద పనిచేస్తున్నారు. 9 పోస్టులు వేకెంట్‌గా వున్నాయి. వాటిని కాంట్రాక్ట్ బేసిస్ మీద ఫిలప్ చేయడానికి ప్రయత్నిస్తూ వున్నాము. స్టాఫ్ నర్సులకు సంబంధించి శాంక్షన్డ్ పోస్టులు 176 కాగా 107 మంది రెగ్యులర్‌గా పనిచేస్తున్నారు. 35 మంది కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేస్తూ వుండగా 34 వేకెన్సీస్ వున్నాయి. ఈ వేకెన్సీస్ వుండవచ్చునని నేను సమర్థించడం లేదు. రానురాను అవసరాలు పెరుగుతున్నాయి. అంతే కాకుండా రాములు గారు ఒక మాట చెప్పారు. కరీంనగర్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో జరిగిన ఒక సంఘటన పత్రికల్లో ప్రముఖంగా వచ్చింది. దానిపై డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ చేసి కొంతమందిని సస్పెండ్ చేసిన మాట వాస్తవం . అయితే వెంకటరెడ్డి గారు కానీయండి, రాములు గారు కానీయండి, ఆ జిల్లా శాసనసభ్యులందరూ , పత్రికల్లో వచ్చిన వార్త వాస్తవం కాదని, వారు సర్వీస్ చేస్తున్నారని, వారి సస్పెన్షన్‌ను రివోక్ చేయవలసిందిగా సలహా యిచ్చారు. తప్పక వెంటనే చర్యలు తీసుకొని సస్పెన్షన్ రివోక్ చేసి వారి సేవలు ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదనే మాట మనవిచేస్తున్నాను. హాస్పిటల్స్‌లో కొంత ఎక్విప్‌మెంట్ లేని మాట నిజం . సిటి శ్కాన్ లేదని చెప్పారు. అన్ని డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో లేదు. అన్ని చోట్ల ఏర్పాటు చేయాలనేది మా ఆలోచన. దానికి కొంత సమయం పడుతుంది. అధ్యక్షా, ప్రత్యేకంగా అపోలో హాస్పిటల్ వారు ' టెలీ మెడిసిన్' పేరిట'' సిటి స్కాన్'' ఏర్పాటు చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు అది ప్రాపర్‌గా పనిచేయడం లేదు. అందువల్ల కొంత యిబ్బంది వుంది. ఇబ్బందిని తొలగించడానికి సాధ్యమైనంత త్వరలో చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, స్మాల్ సబ్మిషన్. మెట్పల్లి హాస్పిటల్ను వంద పడకల హాస్పిటల్గా చేయవలసిందిగా కోరుతున్నాను. అంతకంటే ముందుగా మెట్పల్లి హాస్పిటల్కు గైనకాలజిస్టును యివ్వాలని, ''సిటి స్కాన్'' యివ్వాలని కోరుతున్నాను. 100 గ్రామాలకు గైనకాలజిస్ట్ లేరు. అక్కడ ఎక్కువగా వున్న బీడీ కార్మికులు, లేబర్ ఎంతో బాధపడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మెట్పల్లిలో ఏమేమి అవసరాలు వున్నాయో రాములు గారు క్షుణంగా తెలుసుకొని మరీ అడిగారు. ముఖ్యంగా అక్కడ గైనకాలజిస్ట్ లేరని చెప్పారు. నేను ఆల్రెడీ ఆర్డర్స్ యిస్యూ చేశాను. త్వరలోనే – అంటే నెలలు కాదు – రెండు, మూడు రోజుల్లో గైనకాలజిస్టును పోస్ట్ చేయడం జరుగుతుంది. మరొక విషయం 50 పడకల నుండి 100 పడకలకు పెంచమని అడిగారు. జిల్లా మొత్తం మీద యిప్పుడున్న 830 పడకలకు సంబంధించి అదనపు సౌకర్యాలు కల్పించవలసియున్నది. అధ్యక్షా, 1994 నుండి యిప్పటివరకు అనేక హాస్పిటల్స్లో స్ట్రెంగ్త్ పెంచడం జరిగింది. పిహెచ్సిని 30 పడకల హాస్పిటల్ చేశాము. 30 పడకల హాస్పిటల్ను 50 పడకల హాస్పిటల్గా, 50 పడకల హాస్పిటల్ను 100 పడకల హాస్పిటల్గా , 100 పడకల హాస్పిటల్ను 200 పడకల హాస్పిటల్గా చేశాము. ఇలాంటివి పెద్ద సంఖ్యలో కుప్పలుకుప్పలుగా కాగితాలపైన వున్నాయి. వాస్తవ పరిస్థితులను రత్నాకరరావు గారు చెప్పారు. కోటి రూపాయల పైచిలుకు వ్యయపరచి అధునాతన సౌకర్యాలతో బిల్డింగ్ను ఏర్పాటు చేశారు. కానీ బెడ్ స్ట్రెంగ్త్కు సరిపోయే ఎక్విప్మెంట్ , డాక్టర్స్ లేరు. అందువల్ల ప్రభుత్వం ఎక్సర్సైజ్ చేస్తోంది. గత పది సంవత్సరాలలో ఎక్కడెక్కడైతే అప్గ్రేడెడ్ హాస్పిటల్స్ వుండి ఏమాత్రం సౌకర్యం లేకుండా కాగితాలకు పరిమితమైనాయో వాటికి స్పెషల్ అటెన్షన్ పే చేసి ఆ పోస్టులను ఫిలప్ చేయడానికి , ఎక్విప్మెంట్ యివ్వడానికి చూచి, ఆతరువాత ప్రయారిటీలో మెట్పల్లి గురించి, బెడ్ స్ట్రెంగ్త్ పెంచే విషయం ఆలోచిద్దాము.

## హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ భూముల లీజు

ప్రశ్న నెం . 27(3984)

శ్రీ మల్రెడ్డి రంగారెడ్డి (మలక్పేట) – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్కు చెందిన ఎంత పరిణామం గల భూమిని ప్రైవేట్ పార్టీలకు కౌలుకిచ్చారు?

ఆ) కౌలుదార్లు కౌలుమొత్తాన్ని చెల్లించకపోవడం వల్ల కార్పొరేషన్కు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతున్న విషయం వాస్తవమేనా?

ఇ) కౌలుదార్లు కార్పొరేషన్ అధికారులతో లాలూచీపడి కొన్ని కౌలుభూములను ఇతర పార్టీలకు అమ్మివేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు): అధ్యక్షా,**

అ) మొత్తం 41,264.80 చదరపు గజాల ( 8 ఎకరాల 22 గుంటలు ) విస్తీర్ణం గల భూమిని వివిధ వ్యక్తులకు / సంస్థలకు కౌలుకివ్వడమయింది.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) అయినప్పటికీ, ప్రతి కేసుయొక్క వాస్తవ పరిస్థితిని తనిఖీ చేయడానికి ప్రత్యేక సర్వే బృందాన్ని ఏర్పాటుచేయడమయింది.

ఉ.10.10

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, హైదరాబాదులోని 41 వేల గజాల పైచిలుకు భూమిని లీజ్‌కు యిచ్చారు సర్. లీజ్‌కు యిచ్చిన సమయంలో ఎప్పుడెప్పుడు ఏ సమయంలో ఏ పర్పస్‌కొరకు ఎంతమందికి యిచ్చారు? వారిలిస్ట్ మీ దగ్గర వుందా? వాళ్లకు లీజ్‌కు యిచ్చిన డేట్స్ ఏమిటి? లీజ్ పూర్తయిన డేట్స్ ఏమిటి? ఆ వివరాలు యివ్వగలుగుతారా? ఇప్పుడు ఏదో దర్యాప్తు చేస్తున్నామని అంటున్నారు. అది కరెక్ట్ కాదు. కొన్నిటిని ఏ పద్ధతిలో రెన్యువల్ చేశారు? రెన్యూవల్ చేయడానికి కారణాలు ఏమిటి? ఏ వుద్దేశంతో చేశారు? ఆ రోజు మంచి వుద్దేశంతో యివ్వగా, బినామీ పేర్లతో హైదరాబాదులో జరుగుతున్న విషయం వాస్తవమా, కాదా? దానివల్ల హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఏమయినా ఆదాయం వుందా? లేదా వ్యక్తిగతంగా కొందరు వ్యక్తులకు యిచ్చారా? హైదరాబాదు లోని చాలా విలువైన భూములు అన్యాక్రాంతంగా ఒక పేరు మీద ఎలాట్ అయి మరొక పేరు మీద , ఒక వ్యాపారం కోసం యిస్తే మరొక వ్యాపారానికి వినియోగం జరుగుతున్న విషయాలు చాలా వున్నాయి. వాటి వివరాలు మీ దగ్గర వుంటే యివ్వండి. మంత్రిగారు వివరాలు యిచ్చిన తరువాత మాట్లాడతాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, లీజ్‌కు తీసుకున్న వారి సంఖ్య 272. 99 సంవత్సరాల లీజ్‌కు తీసుకున్న వారి సంఖ్య రెండు, అవి యిన్‌స్టిట్యూషన్స్ . వాటిపేర్లు సహకార మజ్దూర్ యూనియన్ కోఆపరేటివ్ సొసైటీ, శ్రీ సత్య సాయి సేవాసమితి. వీరికి 1973లోనే లీజ్‌కు యివ్వడం జరిగింది. 30 సంవత్సరాల లీజ్‌కు తీసుకున్న వారి సంఖ్య 4. రెసిడెన్షియల్ పర్పస్‌కు లీజ్‌కు తీసుకున్న వారి సంఖ్య 100. కమర్షియల్‌గా తీసుకున్నవారి సంఖ్య 129. లీజ్ పీరియడ్ అయిపోయిన వారి సంఖ్య 50. కోర్టుకు పోయిన వారి సంఖ్య 10. సర్వే చేసి సమగ్రమైన రిపోర్టు యిచ్చినట్లయితే తప్పకుండా దానిపై చర్య తీసుకోవాలనే వుద్దేశంతో అక్టోబర్ 20వ తేదీ నాడు సర్వే పార్టీని అపాయింట్ చేశాము. ఆ సర్వే డిసెంబర్ ఆఖరు నాటికి అయిపోతుంది. లీజ్ పీరియడ్ అయిపోయిన వారికి తిరిగి లీజ్‌కు యివ్వలేదు. వారు కోర్టు ద్వారా స్టే తెచ్చుకున్నారు. మేము దానిపై కౌంటర్ వేయడం జరిగింది. కోర్టులో ఆ కార్యక్రమం జరుగుతూ వుంది. అందువల్ల మరలా లీజ్‌కు యివ్వలేదు. బినామీ లీజ్ విషయం ప్రస్తావించారు. వారు లీజ్‌కు తీసుకున్న తరువాత బినామీగా కొంతమందికి లీజ్‌కు యిచ్చిన మాట వాస్తవం . దానిపై రిపోర్టు తయారుచేయవలసిందిగా వివరంగా సర్వే పార్టీని నియమించడం జరిగింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, మనమంతా హైదరాబాదులో వున్నాము. ఎంసిహెచ్‌లో చాలా కాస్ట్లీ ఏరియాకు సంబంధించిన విషయం సర్. మంత్రిగారు అవకతవకలు జరిగిన విషయం వాస్తవం అని అన్నారు. లీజ్‌కు తీసుకున్న వారు తిరిగి కోర్టులకు పోతున్నారు. కోర్టులకు వెళ్లి రెన్యువల్ పీరియడ్ కంటే ఎక్కువ సమయం పొందే విధంగా కోర్టుల ద్వారా పోస్ట్‌పోన్ చేయించుకుంటున్నారు. ప్రభుత్వం తరఫున మునిసిపల్ కార్పొరేషన్ ఎందుకు ఊరుకుంటోంది సర్? అక్కడ బినామీ పేర్లతో చాలామంది వున్నారు. బినామీ ఆస్థుల నుండి వారిని వెంటనే తప్పించడానికి అవకాశం వుందా, లేదా? ఎందుకు తప్పించడం లేదు? మీరు సమగ్రంగా దర్యాప్తు చేసి బినామీ ఆస్థులకు సంబంధించి ఎంత కాలంలో చర్య తీసుకుంటారు? సమయం కరెక్ట్‌గా చెప్పమనండి. కమర్షియల్‌గా వాడుకునేందుకు యివ్వవలసిన అవసరం లేదు. కమర్షియల్‌గా చాలా యిచ్చారు సర్.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, అవకతవకలు జరగలేదు. అవకతవకలు మా ప్రభుత్వం ద్వారా జరిగినవి కావు. అధికారుల ద్వారా జరిగినవి కావు. లీజ్‌కు తీసుకున్న వారు సబ్‌లీజ్‌కు యిచ్చిన సంఘటనలు కొన్ని వున్నాయి. అవి మా దృష్టికి వచ్చాయి. సమగ్రమైన రిపోర్టు ద్వారా పూర్తి వివరాలు పొందిన తరువాత సరియగు చర్యలు తీసుకునే వుద్దేశంతో అక్టోబర్ 20వ తేదీనాడు ఒక సర్వే పార్టీని నియమించాము. గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. దీనిపై సమగ్రమైన రిపోర్టును తెచ్చుకొని ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది. 2006 మార్చ్ లోపల ఈ రిపోర్టును సేకరించి తప్పకుండా దీనిపై సరియగు చర్యలు తీసుకుంటాము. రంగారెడ్డి లాంటి గౌరవసభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

## హుస్సేన్ సాగర్ సరస్సుకు కంచె వేయుట

ప్రశ్న నం . 28(4187 )

సర్వ శ్రీ జి . సాయన్న, (సికింద్రాబాద్), సిహెచ్ బాబు రమేష్, (ఎల్లవరం), ఎ.యస్(చిత్తూరు) . మనోహర్, ఆర్.పి. భంజ్ దేవ్ (సాలూరు)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో జరుగుతున్న ఆత్మహత్యలలో 70 శాతం హైదరాబాదు నగరం నడిబొడ్డులో వున్న హుస్సేన్‌సాగర్‌లో చోటు చేసుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆత్మహత్యలను తగ్గించేందుకు హుస్సేన్ సాగర్ సరస్సు చుట్టు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందా?

ఇ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి): అధ్యక్షా,**

అ) లేదండీ.

ఆ) 3.6 కిలోమీటర్లు నెక్లెస్ రోడ్డు వైపున రెయిలింగ్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించడం అయినది. అందులో 2.3 కిలోమీటర్లు రెయిలింగ్ పూర్తి చేసి వున్నారు. 1.3 కిలోమీటర్లు యింకా వేయవలసివున్నది. దానితోబాటు ట్యాంక్‌బండ్ వైపు మొత్తం రెయిలింగ్ వేసి వున్నది. వఅయినప్పటికి ఆత్మహత్యల సంఘటనలకు సరస్సు చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం పరిష్కారం కాకపోవచ్చును. బాధితులను రక్షించడానికి హుస్సేన్ సాగర్‌చుట్టు లేక్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

ఇ) ఈ విషయంలో ప్రస్థుతం ఏవిధమైన ప్రతిపాదన లేదు.

శ్రీ జి. సాయన్న: అధ్యక్షా, హుస్సేన్ సాగర్ లేక్ జంటనగరాలకు చాలా బ్యూటిఫుల్ లేక్ సర్. భారత దేశంమొత్తంలోనే నగరం మధ్యలో లేక్ వుండడం అరుదు. ఈ లేక్‌లో బుద్ధ భగవానుడి విగ్రహంకూడా వుంది. ఈలోక్‌లో వారానికి కనీసం రెండు, మూడు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. దాదాపు 70 మంది ఆత్మహత్యలు చేసుకోగా 50 నుండి 55 మందిని రక్షించడం జరిగింది సర్. 2005 సంవత్సరం డిసెంబర్ 1 నాటికి 68 మంది ఆత్మహత్యలు చేసుకోగా 53 మందిని రక్షించడం జరిగింది సర్. క్షణికావేశానికి గురియై ఆటోలో లేదా బస్సులో కూర్చొని ట్యాంక్ బండ్ మీద నుండి దూకి సునాయాసంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మహిళలు, నిరుద్యోగులు ఈ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక్కడ కంచె ఏర్పాటు చేయాలి. లోతైన ప్రాంతంలో శవాలు కూరుకుపోయి చాలావరకు బయటకు రాలేకపోతున్నాయి. మెయిన్ రహదారి చుట్టు లోతైన ప్రాంతం వున్నందున అక్కడ ఫెన్సింగ్ వేస్తే కొంతవరకు ఆత్మహత్యలను అరికట్టగలుగుతాము. రైలుపట్టాలమీద పడి ఆత్మహత్యలు చేసుకోవాలంటే సమయానికి రైళ్లు రాకపోవచ్చు. లేదా యితరులు ఆపవచ్చు. మందుల షాపుకు వెళ్లి ఎండ్రిన్, పురుగుమందులు కొంటూవుంటే కొందరు వారించవచ్చు. నిప్పు అంటించుకోవాలంటే భయపడవచ్చు. అందువల్ల నీటిలో దూకి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారానికి ఒకటి, రెండు శవాలు హుస్సేన్ సాగర్ రోడ్డుపైన పడుకోబెడుతున్నారు. లోతైన ప్రాంతంలో సన్నటి మెష్ వేస్తే బాగుంటుంది. ఇది మునిసిపల్ శాఖ మంత్రికి సంబంధించిన విషయం . హుడా ఆధ్వర్యంలో బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు

ద్వారా చేస్తామని గతంలో మునిసిపల్ శాఖ మంత్రిగారు చెప్పారు. భార్యాభర్తల మధ్య తగాదాలు వచ్చినప్పుడు క్షణికావేశంలో, నిరుద్యోగులు క్షణికావేశంలో ఈ చెరువులో పడుతున్నారు.
ఉ 10.20

మన రాష్ట్రం అంతటా నిరుద్యోగులు కూడా ఇక్కడ హైదరాబాదుకు వచ్చి ఆత్మహత్యలకు గురవుతున్నారు కాబట్టి వారిని ఈ సంఘటన నుంచి తప్పించడానికి ప్రభుత్వం చొరవ తీసుకుని వారిని మానవతా దృక్పధంతో చూడాలని చెప్పడానికే కానీ ఇందులో ఎలాంటి రాజకీయం లేదు. తప్పకుండా ప్రభుత్వం చొరవ చూపాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ గారూ, టూరిజం వారిని అట్రాక్ట్ చేస్తున్నట్లు, సూయిసైడ్ చేసుకునే వారిని కూడా అట్రాక్ట్ చేస్తున్నట్లుగా ఉంది అని సభ్యులు అంటున్నారు.

శ్రీ కె. జానారెడ్డి:– సభ్యుడు సూచించిన విషయాన్ని మునిసిపల్ వారికి, హుడా వారికి నివేదించి పరిశీలించవలసిందిగా కోరతాము. అయినప్పటికీ ప్రస్తుతం సుప్రీం కోర్టు ఆదేశానుసారం హుస్సేన్‌సాగర్ చుట్టూ ఎటువంటి కన్‌స్ట్రక్షన్ చేయకూడదని ఒక ఆర్డర్ ఉంది. ఆ ఆర్డర్ దృష్ట్యా ప్రస్తుతం ఏమీ చేయడానికి వీలు లేదు. కాని భవిష్యత్తులో ఇది ఆలోచించడానికి సంబంధించిన శాఖకు నివేదిస్తాము.

శ్రీ జి. శాయన్న:– నెక్లెస్ రోడ్‌లో ఫెన్సింగ్ చేశామని హోం మినిస్టర్ గారు చెబుతున్నారు. అదే విధంగా మెయిన్ ట్యాంక్‌బండ్ చుట్టూ వేస్తే తప్పు ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– సుప్రీం కోర్టు ఆర్డర్ ఉంది అంటున్నారు.

శ్రీ కె. జానారెడ్డి:–కోర్టు ఆర్డరు రాకముందు వేసిన రెయిలింగ్ అది. ఆర్డర్ వచ్చింది కాబట్టి 1.3 కి. మీటర్లు ఆగి ఉంది. అంతకు ముందు వేసిన రెయిలింగ్ పూర్తి కాలేదు. ఒక పక్క కోర్టు ఆర్డరు ఉంది. ఇంకో వైపు మునిసిపల్ వారికి నివేదించడానికి ప్రయత్నం చేస్తాము.

## గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు ఉద్దేశించిననిధుల మళ్లింపు

ప్రశ్న నెం. 29 (3949)

సర్వశ్రీ పి. శంకర రావు(షాద్‌నగర్), డా. జి. కుతూహలమ్మ (వేపంజెరి), "బి. కృష్ణార్జున చౌదరి, (ఆలమూరు)ఆర్. సూర్య ప్రకాశరావు, ఏ. ఇంద్రకరణ్ రెడ్డి, (నిర్మల్)

వి. వసంతకుమార్ – గౌరవనీయులైన ఆర్థిక/ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సి. టి. స్కాన్, ఎం.ఆర్.ఐ మున్నగువంటి వివిధ పరికరాల సేకరణ కోసం హడ్కో, గాంధీ ఆసుపత్రికి రు.165 కోట్ల రుణాన్ని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) వైద్య విద్యా శాఖ డైరెక్టరు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులను మోసగిస్తూ, ఈ నిధులను రాష్ట్రంలోని వివిధ ఇతర ఆసుపత్రులకు మళ్లించిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆర్థిక,ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య)ః**

**అ)** లేదండి. ఈ మొత్తాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలకు , బోధనా ఆసుపత్రులకు మంజూరు చేయడమయింది.

**ఆ)** లేదండి.

**ఇ)** ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి):– ప్రశ్న పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది.

డా. పి. శంకర రావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నారు. వారు కూడా మెడికో. ఆంధ్ర రాష్ట్రంలో ఎన్ని టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయి.? ఎన్ని హాస్పిటల్స్‌లో సి.టి. స్కాన్, ఎమ్.ఆర్.ఐ ఉంది. By what time these facilities are going to be provided? ప్రత్యేకంగా నేను ముఖ్యమంత్రి గారిని ఇంటర్‌ఫియర్ అయ్యి అన్ని టీచింగ్ హాస్పిటల్స్‌లో సి.టి. స్కానర్, ఎమ్.ఆర్.ఐ ప్రొవైడ్ చేయడానికి ఎన్ని రోజులు తీసుకుంటారు? ఎప్పటివరకు ప్రొవైడ్ చేస్తారు? కనీసం వారి హయాములో ప్రొవైడ్ చేయాలని ముఖ్యమంత్రి గారిని, హెల్త్ మినిస్టర్ గారిని మీ ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Do you want C.T. scanners for all the hospitals?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, డా. శంకరరావు గారికి తెలుసు. రాష్ట్రంలో 10 టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయి. అన్నింటిలో సి.టి. స్కాన్ లేదు. ఇప్పటివరకు ఉన్న సి.టి. స్కాన్ హాస్పిటల్స్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్, అటానమస్ అయిన నిమ్స్‌లో ఉంది. రీసెంట్‌గా ఎస్.వి.వి.ఆర్ గవర్నమెంట్ హాస్పిటల్, తిరుపతి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ లో కూడా సి.టి.స్కాన్ ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన చోట ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎమ్.ఆర్.ఐ స్కాన్ ఉస్మానియాలో ఉంది. మెడికల్ లాంగ్వేజ్ కాబట్టి ఇంగ్లీషులో చెబుతాను. a) Osmania General Hospital, Hyderabad latest 64 rows multi-slice CT scanners in addition to the existing one C.T. scanner, b) permanent managed M.R.I. system with 0.3 Tesla or above capacity, 1000 MA digital sub-station angiography unit etc., దీనిలో ప్రొవిజన్ పెట్టుకుని దానిని ప్రొక్యూర్ చేసే ప్రయత్నంలో ఉన్నాము. ఎస్.వి.ఆర్.ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ తిరుపతిలో spiral C.T. scanner multi-slice four lines ఇవి ఉన్నాయి. రు.125 కోట్లు కుడా ప్రధానంగా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌కు కొంత ఎక్విప్‌మెంట్‌కు మరి కొంత ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు ఈ సంవత్సరంలో 2005 లో లోన్ కోసం ప్రయత్నం మొదలు పెట్టి 18.1.2005 న జి.ఒ ఇష్యూ చేసి ఈ లోను ప్రొక్యూర్ చేశాము. ఈ లోనును How best we can use it for improving the hospital condition- అని ప్రయత్నం చేస్తున్నాము. ఇది ఒక్కటే కాకుండా డి.ఎఫ్.ఐ.డి మరి కొంత సహాయం కోసం ప్రయత్నాలు సఫలీకృతం అంతిమదశలో ఉన్నాయి. అతి త్వరలో ఆ

సహాయం కుడా అందుతుంది. అవీ, ఇవీ కలిపి మన రాష్ట్రంలో ఉన్న వైద్యశాలలను మెరుగుపరచడానికి కొంతలో కొంత మేరకైనా తీర్చడానికి అవకాశం ఏర్పడుతుంది అనుకుంటున్నాను.

డా. జి. విజయరామా రావు:- గాంధీ హాస్పిటల్ గురించి ప్రస్తావన లేదు.

MR.SPEAKER: The matter is closed. గాంధీ హాస్పిటల్ గురించి చెప్పారు.

శ్రీ మందాడి సత్యనారయణ రెడ్డి(హనుమకొండ):- వరంగల్ హాస్పిటల్ గురించి చెప్పలేదు.

శ్రీ కె.రోశయ్య:- నేను మొత్తం అంతా చదవలేదు. గాంధీ హాస్పిటల్‌కు సంబంధించినంత వరకు 25.8.2005 న Managing Director, A.P. Health, Medical Infrastructure Corporation has been requested to procure multi-slice C.T. scanner and M.R.I. equipment to Gandhi Hospital, Secunderabad and to meet the expenditure from Rs.165 loan obtained from HUDCO. అంటే దీనికి సంబంధించినంత వరకు కూడా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ప్రొసెస్ జరుగుతోంది. త్వరలోనే ఇన్‌స్టాల్ చేయడం జరుగుతుంది.

## జైలు శిక్ష అనుభవిస్తున్న నేరస్తులకు పెరోలు మంజూరు

ప్రశ్న నెంబరు 30 (4135)

సర్వశ్రీ పి. కేశవ్, ఎన్. అమరనాథ రెడ్డి,(పుంగనూరు) కె. అచ్చన్నాయుడు, వి. నరేందర్ రెడ్డి,(మహబూబాబాద్) ఎ.ఎస్. మనోహర్ – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కొంతమంది అధికారులు ఖైదీలకు పెరోలు లేదా క్షమాభిక్ష (కారుణ్యా దరఖాస్తు) మంజూరు కోసం తప్పుడు నివేదికలను సమర్పిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, అట్టి అధికారులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి;

ఇ) గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్రంలో మంజూరు చేసిన పెరోలు లేదా క్షమాభిక్ష కేసుల వివరాలు ఏమిటి, అందుకు గల కారణాలు ఏమిటి?

**హోం శాఖా మంత్రి (శ్రీ కె.జానారెడ్డి):**

అ) అట్టి సంఘటనలు ఏవి ప్రభుత్వం దృష్టికి రాలేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) 2004 లో పెరోల్ మీద విడుదలైన ఖైదీలు 1.1.04 నుంచి 1.4.05 వరకు 192, 1.6.04 నుంచి 1.12.04 వరకు 218 మొత్తం 410.

శ్రీ ఎ.ఎస్. మనోహర్:- అధ్యక్షా, మేము ప్రశ్నలో చాలా స్పష్టంగా అడిగాము. మొదటి ప్రశ్నకు సమాధానం ప్రభుత్వ దృష్టికి రాలేదని అన్నారు. అయితే ఈ ప్రశ్నకు గత రెండు సంవత్సరాల నుంచి పెరోల్ క్షమా భిక్ష చేసిన కేసుల వివరాలు, వాటికి కారణాలు ఏమిటి అంటే ఆన్సర్ షీట్‌లో లేదు. దీనికి డీటెయిల్డ్ ఆన్సర్‌తో నెక్స్ట్ మీటింగ్‌లో పెట్టమని కోరుతున్నాను. పోస్ట్‌పోన్ చేయండి. డీటెయిల్డ్ ఆన్సర్ కావాలి.

MR.SPEAKER: Have you gone through the answer?

శ్రీ కె. జానారెడ్డి:- వారు అడిగిన మొదటి ప్రశ్న క్షమాభిక్ష (కారుణ్యా దరఖాస్తు) మంజూరు కోసం తప్పుడు నివేదికలను సమర్పిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అన్నారు. ఎటువంటి తప్పుడు నివేదికలు సమర్పించడం లేదని స్పష్టంగా చెప్పాను. అందుచేత దాని పైన చర్యలు అంటే చర్యలకు ఉత్పన్నం కాదు. కానీ గత రెండు సంవత్సరాల నుంచి పెరోల్ నుంచి వచ్చిన వారి సంఖ్య అన్నారు. నేను సంఖ్య చెప్పాను. ఇంకా డీటెయిల్స్ వ్యక్తుల లిస్ట్ కావాలంటే మొత్తం 192, 218, 410, 276. ఇప్పటి వరకు, రేపు డిసెంబరు వరకు కేసులు కానీ పేర్లు పెరోల్‌తో సహా జిల్లాల వారీగా ప్రవేశ పెడతాను.
ఉ.10.30

శ్రీ ఎ.ఎస్. మనోహర్: అధ్యక్షా, కేసులు వివరాలు అడిగాము, కారణాలు అడిగాము. మంత్రి గారు వాటికి సంబంధించిన ఆన్సర్ ఇవ్వలేదు, కేవలం నెంబర్స్ ఇచ్చారు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, వివరాలన్నీ అసెంబ్లీలో ప్రవేశపెడతాము. వారడిగింది పేర్లతో సహా కావాలన్నారు. పేర్లతో సహా జిల్లాల వారీగా ఖైదీ నెంబర్స్ ఎక్కడ ఉన్నారనే విషయాన్ని వచ్చే సమావేశాలలో ప్రవేశపెడతాము.

(తెలుగుదేశం పార్టీ తరపున అంతరాయం)

ఈ సెషన్ ఆఖరు నాటికి ప్రవేశపెడతాము.

## ప్రకటన

MR. SPEAKER : Now, I have to make an announcement to the House.

" I am to announce to the House that the following Bills will be taken up by the Assembly tomorrow the 8th December, 2005, in the Evening Sitting.

1) The Industrial Disputes ( Andhra Pradesh Amendment) Bill, 2005. (LA Bill No.22 of 2005).

2) The Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) Bill, 2005. ( LA Bill No.25 of 2005).

3) The Andhra Pradesh Bio-Fertilizers (Monitoring and Quality Control) Bill, 2005. ( LA Bill No. 30 of 2005).

4) The Andhra Pradesh Co-operative Societies (Third Amendment) Bill, 2005.( LA Bill No. 36 of 2005).

The amendments to the Bills will be received upto 10-30 AM tomorrow, the 8th December 2005.

**MR. SPEAKER : All the Papers deemed to have been placed on the Table of the House.**

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1) A copy of the 84th Annual Report and Accounts of the Singareni Colleries Company Ltd., for the year 2004-2005, as required under Section-619-A of the Companies Act, 1956.

2) A copy of the 33rd Annual Report of the Andhra Pradesh State Trading Corporation Ltd., for the year 2002-2003, as required under Section-619-A (3) of the Companies Act, 1956.

## సభాసమక్షంలో పెట్టిన పత్రములు

1) A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 6th December, 2005.

**MR. SPEAKER :Now, Zero Hour.**

## జీరో అవర్

శ్రీ కె. మోహన రావు,(పాతపట్నం): అధ్యక్షా, జీరో అవర్‌లో మేము లేవనెత్తిన అంశాల గురించి మాకెవరికీ సమాధానాలు రావడం లేదు. నోట్ చేసుకుంటున్నామని మంత్రులు అంటున్నారు. ముఖ్యమంత్రి గారు మూడు రోజులలో సమాధానం ఇవ్వాలని ఇంతకు ముందు చెప్పారు. మేము పేపర్‌లో చూసాము. అయినప్పటికీ ఇప్పటి వరకు ఏ ప్రశ్నకు కూడా సమాధానం రాలేదు. శ్రీకాకుళం జిల్లాలో కొత్తూరు మండలంలో ఈ నెల 11వ తేదీన మంత్రులు, తీర మండలం ఫేజ్ 2 రిజర్వాయర్‌కి ఫౌండేషన్ స్టోన్ గూనభద్ర దగ్గర వేయాలనే ఆలోచనతో ....

సార్, కన్సర్న్‌డ్ మినిస్టర్ గారు లేరు. ఎవరూ వినడం లేదు. నాకు ఆన్సర్ కావాలి.

అధ్యక్షా, అక్కడ చాలా మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. చాలా మంది ఇళ్లను కోల్పోయి, పొలాలు కోల్పోయి మొత్తం సర్వం కోల్పోయి లబోదిబో మంటున్నారు. రైతులకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. వారికి ఎకరానికి ఎంత ఇస్తారు? ఇంటికి ఎంత ఇస్తారు? ఏ విధమైన కాంపెన్‌సేషన్ పే చెయ్యకుండా, ఫౌండేషన్ స్టోన్ వేసి ఆ ప్రాంతాన్ని ముంచడానికి చూస్తున్నారు. దీని వల్ల రైతులు, ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం దీని మీద స్పందించి అక్కడ ఉన్నటువంటి నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. వారికి ఎకరానికి ఎంత ఇస్తారు, ఇళ్లు పోయిన వారికి ఎంత ఇస్తారు, పశువులు పోయిన వారికి ఎంత ఇస్తారో ....

సార్ ఎవరూ వినడం లేదు. మేము చెప్పడమే కాని ఎవరూ వినడం లేదు. అక్కడ ఫౌండేషన్ స్టోన్ వేస్తున్నారు. వాళ్లకు పేమెంట్ చేసిన తరువాత ఏ కార్యక్రమం చేసినా బాగుంటుంది. దీంట్లో మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు. రైతులకు న్యాయం జరగాలి. తీర మండలం ఫేజ్.2 లో జరుగుతుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకుంటాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి మీరు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, వాళ్లకు ఎటువంటి అనుమానాలు ఉండవలసిన అవసరం లేదు. స్పీకర్ గారి ఆదేశాల ప్రకారం ప్రతి జీరో అవరలో లేవనెత్తిన అంశాలకు మేము రిప్లై పంపించాలని స్వయంగా ముఖ్యమంత్రి గారు ఇటీవల మంత్రులతో, సెక్రటరీలతో సమావేశం పెట్టారు. జీరో అవర్‌లో ప్రతి అంశానికి మీ ఆదేశాల ప్రకారం మేము సమాధానాలు పంపిస్తాము.

SRI P. KESHAV: Sir, one submission.

MR. SPEAKER: What is your submission?

శ్రీ పి. కేశవ్: సార్, మేము గవర్నమెంట్స్ స్టాండ్‌ని అప్రిషియేట్ చేస్తున్నాము. ఖచ్చితంగా రిప్లై పంపిస్తామని మంత్రి గారు అంటున్నారు. మెంబర్ రెండు సార్లు ఈ ఇష్యూని హౌస్‌లో రెయిజ్ చేయడం జరిగింది. ఒకసారి క్వశ్చన్ రూపంలో మరోసారి జీరో అవర్ రూపంలో రెయిజ్ చేసారు. మళ్లీ ఇప్పుడు రెయిజ్ చేస్తున్నారు. ఇప్పటికైనా మాట నిలుపుకొని మూడు రోజులలో రిప్లై ఇవ్వాలని, తమరిచ్చిన డైరెక్షన్‌ను ఇంప్లిమెంట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI N. RAGHUVEERA REDDY: We reiterate our stand. ఖచ్చితంగా మీ ఆదేశాల ప్రకారం వారికి రిప్లై పంపిస్తాము.

**MR. SPEAKER: All the issues raised in the Zero Hour will be monitored by the Speaker's Office. So, the Cabinet is once again asked to ensure as to what has been assured on the Floor of the House.**

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి (ఆర్మూరు): అధ్యక్షా, రాష్ట్రంలో చెరుకు పండించే రైతులకు గిట్టుబాటుధర లేక దయనీయమైన పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారు. బోధన్‌లోని షుగర్ ఫ్యాక్టరీ ఒకప్పుడు ఆసియా ఖండంలోనే ప్రసిద్ధి గాంచిన షుగర్ ఫ్యాక్టరీ. నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయడం వల్ల డక్కన్ షుగర్ ఫ్యాక్టరీగా అది కొనసాగుతుంది. అక్కడ పదిహేను రోజులుగా రైతులు ఆందోళన పథంలో నిరాహారదీక్షలు చేస్తూ, ధర్నాలు చేస్తూ అనేక ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్రప్రభుత్వం తరపున ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడం లేదు. దాని మూలంగా అక్కడ అన్‌రెస్ట్ ఏర్పడింది. సమర్ధురాలైన మంత్రి గీతారెడ్డి గారు దయచేసి అక్కడికి వెళ్లి గిట్టుబాటు ధర ఇచ్చే విధంగా చూడాలని అదే విధంగా రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయడం వల్ల స్థానికంగా ఉన్నటువంటి వారిని తొలగించి స్థానికేతరులను ఉద్యోగాలు ఇవ్వడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సమస్యలను పరిష్కరించి రైతులకు పద్నాలుగు వందల రూపాయల గిట్టుబాటుధర ఇవ్వాల్సిందిగా నేను డిమాండ్ చేస్తున్నారు. డెక్కన్ షుగర్ ఫ్యాక్టరీ బోధన్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉండే చెరుకు రైతులకు వెసులుబాటు కల్పించాలి. పక్క రాష్ట్రాలలో పద్నాలుగు వందలు ఇస్తున్నారు కాబట్టి ఆవిధంగా చెయ్యలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.జె. గీతారెడ్డి: అధ్యక్షా, వారి ఆవేదనను నేను నోట్ చేసుకున్నాను. వారికి సరైన సమాధానాన్ని కూడా నేను తొందరలోనే తెలియజేస్తాను.

ఉ.10.40

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, ఈ విషయం గౌ.ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా వినాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రపంచంలోనే ఎంతో ప్రఖ్యాతిగాంచిన ప్రాజెక్టు. కోట్లాది మంది ప్రజలకు అన్నం పెడుతున్న ప్రాజెక్టు ఇది. 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రేపు పదవ తేదీన స్వర్ణోత్సవాలు కూడా పెద్దఎత్తున సాగర్‌లో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా గౌ.ముఖ్యమంత్రిగారు అక్కడ ఉన్నటువంటి కొన్నిసమస్యలను దృష్టిలోకి తీసుకుని, అక్కడి ప్రజలకు వరాలు ప్రకటించినట్లయితే అందరూ సంతోషపడతారు.

సార్, ఇప్పటికీ సాగర్ కింద స్థిరీకరించిన ఆయకట్టుకు నూటికి ఇరవై శాతం భూములకు కూడా నీరు అందని పరిస్థితి ఉంది. ఆ భూములన్నింటికి నీళ్లు అందించడానికి కావలసిన ప్రయత్నాలు-సప్లిమెంటరీ స్కీమ్స్ కాని, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు, టేయిల్‌పాండ్ వంటి ప్రాజెక్టులను చేపట్టి టేయిల్ ఎండ్ భూములన్నింటికి నీరు అందించే ప్రయత్నం చేయాలి. అట్లాగే నల్గొండ జిల్లా విషయానికి వస్తే, ఆనాడు ప్రాజెక్టు డిజైన్‌లోనే కొంత లోపం జరిగింది. కాబట్టి లక్ష ఎకరాలకు నీటిని లిఫ్టుల ద్వారా అందించాలనే ఉద్దేశ్యంతో ఆనాడు హైదరాబాద్, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్న మేరకు లిఫ్టులు కొన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని ప్రభుత్వమే నిర్వహిస్తుంది, అవి ప్రాజెక్టులో అంతర్భాగం అని నిర్ణయించారు. కాని సార్, ఇప్పటి వరకు ఆ లిఫ్టులను ప్రభుత్వం నడిపించడం లేదు. రిపేర్లకు మాత్రమే డబ్బులు ఇచ్చి, వాటిని వదిలివేయడం జరిగింది. అందుకని దయచేసి స్వర్ణోత్సవాల సందర్భంగా లిఫ్టులన్నీ ప్రాజెక్టులో అంతర్భాగంగా గుర్తించి, ప్రభుత్వమే నిర్వహిస్తుందంటూ ప్రభుత్వం తప్పనిసరిగా ప్రకటన ఇచ్చినట్లయితే అక్కడి రైతాంగం అంతా సంతోషంగా స్వర్ణోత్సవాల్లో పాల్గొనడానికి అవకాశం కల్గుతుంది. అట్లాగే అక్కడ పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేసినపుడు, విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీరు వృధాగా పోకుండా టేయిల్‌పాండ్ ప్రాజెక్టు అనే దానిని నిర్మిస్తామని చెప్పారు. దాని కొరకు రివర్సబుల్ టర్బయిన్స్ కూడా ఏర్పాటు చేశారు. కాని ఆ టేయిల్‌పాండ్ నిర్మాణం ఇంతవరకు ప్రారంభించలేదు. నీళ్లు వృధాగా పోతున్నాయి. టేయిల్‌పాండ్ నిర్మాణ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం జరుగుతున్నదో కూడా వెంటనే తెలియచేయాలి. అట్లాగే ప్రాజెక్టు నిర్మాణంలో అనేక మంది కార్మికులు, కూలీలు చనిపోయారు. కొంత మంది ఇంజనీర్లు కూడా చనిపోయారు. వారికి 50 లక్షలు మరియు లక్ష రూ.ల చొప్పున నష్టపరిహారం ఇస్తామని ఒప్పుకున్నట్లుగా తెలుస్తోంది. అంతేకాకుండా ఇంకా కొంత మంది ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేస్తూ మధ్యలో రిటైర్ అయిన వారికి కూడా పెన్షన్ రావడం లేదు. అటువంటి వారికి ప్రత్యేకంగా ఏదైనా ఒక ప్యాకేజ్ చేపట్టి, వారికి కొంత సహాయం చేసినట్లయితే ఉపయోగం జరుగుతుంది. అట్లాగే ప్రస్తుతం సర్వీసులో ఉన్న వారు కూడా గతంలో ప్రాజెక్టు నిర్మాణంలో కష్టపడ్డారు. కాబట్టి వారికి కూడా స్వర్ణోత్సవాల సందర్భంగా బోనస్‌లాంటిది ప్రకటిస్తే బాగుంటుంది. ముఖ్యంగా లిఫ్టుల విషయంలో దయచేసి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, సమైక్య రాష్ట్రం ఏర్పడి అయిదు దశాబ్దాలు గడిచిన తరువాత కూడా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలనే భావన ఏర్పడి కొన్ని ప్రాంతాల్లో ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఈ విషయం గురించి లోతుగా పరిశీలించాలి. ఈరోజున మా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు కొన్ని డిమాండ్లతో ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తోంది.

అందులో ప్రధానంగా, తెలంగాణ, రాయలసీమ,కోస్తా ప్రాంతాల్లో అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసి, వాటిని చట్ట సంస్థలుగా మార్చి, వివిధ ప్రాంతాల్లోని రెవిన్యూ, ఇతర ఆదాయ వ్యయాలను , ఆరు సూత్రాల పథకం అమలును పర్యవేక్షించేందుకు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సూచించడం, మరో 30 నుండి 40 సంవత్సరాలపాటు సాగునీరు అందించడానికిగాను తెలంగాణ ప్రాంత నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చి, వాటిని వెంటనే పూర్తి చేయాలి, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం మూసివేసిన ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను పునఃప్రారంభించాలి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో తెలంగాణ ప్రాంత వాసులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఎన్టీఆర్ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నంబరు 610 ను అమలు చేయాలి, తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం 10 వేల కోట్ల రూ.లను ప్రత్యేక అభివృద్ధి నిధులను ఏర్పాటు చేయాలి, ఈ డిమాండ్లన్నింటి గురించి కూడా మేము డిసెంబరు, 15, 2004వ తేదీన ప్రకటించాము. అప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మేము ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాము. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, అంతకు ముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయాన్ని నేను మీ ద్వారా సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అందువల్ల ఈ సమస్యలన్నింటిని పరిష్కారం చేయగల్గితే ఈ రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధంచడానికి అనేక అవకాశాలుంటాయి. మా పార్టీ వైపు నుండి తమరి ద్వారా మా సూచనల్ని ప్రభుత్వం ముందు ఉంచుతున్నాము.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : కామ్రేడ్ వెంకటరెడ్డిగారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

Mohd. Mumtaz Ahmedkahn

جناب محمد ممتاز احمد خان ۔ شہر حیدرآباد کے اندر روڈ وائنڈنگ کے نام پر چھلہ' مسجد اور جہاں جہاں بھی مذہبی مقامات ہیں میونسپل کارپوریشن آف حیدرآباد اِن مقدس مقامات کو ہٹانے کی کوشش کر رہا ہے۔ 28 نومبر کو ٹائمس آف انڈیا میں ایڈیشنل کمشنر آف میونسپل کارپوریشن این۔ایس۔ریڈی نے کہا کہ :

"We are trying to persuade committee members of these religious structures to part with the land for public purposes. There is opposition from some quarters. But they have to be removed if the roads are to be widened." Chillas, dargahs on R.P. Road, Secunderabad and Sardar Patel Road ( at the foot of road brodge), Soddoa,bar Bazar mosque, mosque near abids circle, mosque opposite Kamath hotel, Saifabad, dargah opposite Secretariat, Patterghatti mosque, Ethebar chowk mosque ( middle of the road) have been identified for shifting.

گھوڑے کی قبر عاشورخانہ مسجد حسینی' بنجارہ ہلز کے متولی کے پاس جاکر انہیں ہراساں کررہے ہیں اور اُن پر دباؤ ڈال رہے ہیں کہ روڈ وائنڈنگ میں مسجد کی جگہ دے دیں نہیں تو تمہاری تولیت شپ کو ختم کردیاجائے گا اور اِس مسجد کی نگرانی کیلئے ایک انتظامی کمیٹی بنا دی جائے گی ۔ اُسی طریقہ سے ضلع ورنگل میں قبرستان کی زمین پر وہاں کا میونسپل کمشنر بس اسٹانڈ بنا رہا ہے جبکہ وہاں کی تنظیم United Muslim Forum نے اس کام کو رکوانے کیلئے ہائی کورٹ سے رجوع ہوکر حکم التوا حاصل کر لیا ہے لیکن میونسپل کمشنر کام کو جاری رکھا ہوا ہے ۔ اس زمین کی قیمت تقریبا چھ تا سات کروڑ روپیوں کی ہے۔ حکومت کو چاہیئے کے اس کام کو فوری رکوا دیں ۔ حال ہی میں ضلع میدک میں رودرا رم متنگی جو ممبی ہائی وے کے قریب روڈ وائنڈنگ کے نام پر مساجد کو شہید کردیاگیا ہے ۔ آپ کے ذریعہ میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ اس قسم کے اقدامات حکومت کو چاہیئے کے نہ کریں ۔ اگر اس کا دوبارہ اعادہ کیا گیا تو ہماری پارٹی مجلس اتحاد المسلمین اس کے خلاف سخت احتجاج کرے گی ۔ ہم وقف کی ایک انچ زمین بھی دینے کے لئے تیار نہیں ہیں اور میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ بلدیات کے کمشنروں کو ہدایات جاری کریں کہ وہ مساجد' چھلہ ' عاشور خانوں ' درگاہ اور قبرستانوں کو روڈ وائینڈنگ کے نام پر نہ توڑیں ۔

---

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

ఉ.10.50

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో అనేక మైన ప్రధాన సమస్యలు పరిష్కారం కాకుండా నిర్లక్ష్యానికి గురి కాబడుతున్నాయి. ట్రాఫిక్ సమస్య విపరీతమైపోయి, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ హైదరాబాదు నగరంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి గమ్యానికి చేరడానికి ఎన్ని గంటలు పడుతుందో తెలియని పరిస్థితి ఉంది. అలాగే లా అండ్ ఆర్డరు పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఇటీవల కాలంలో హత్యలు, దోపిడీలు, కిడ్నాపులు ఎక్కువైపోయినట్లు పత్రికలలో రిపోర్టులు చూస్తున్నాము. అదే విధంగా మెట్రో లైను హైదరాబాదులో ఏర్పాటు చేసే దానిని గురించి అనేక రోజులుగా చర్చలు జరిగినప్పటికీ ఏర్పాటు కాలేదు. ఇటీవల బెంగళూరులో పూర్తిగా ఎగ్రిమెంటు చేసుకుని, టెండర్సు అయిపోయి, పనులు కూడా ప్రారంభిస్తున్నారు. హైదరాబాదులో ట్రాఫిక్ పరిష్కారానికి మెట్రోలైన్ ఒకటే మార్గం. హైదరాబాదు నగరంలో వాంబే ప్రాజెక్టు ప్రారంభించి 4 సంవత్సరాలు అయినప్పటికీ ఇళ్లు ఇంకా పూర్తి కాక అలా మధ్యలోనే ఉన్నాయి. హైదరాబాదులో ఈ పనులు సత్వరం పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి గారు హైదరాబాదుకు సంబంధించిన ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నా రిక్వెస్టు ఏమిటంటే, వారు 4-5 అంశాలు చెప్పారు. ఏ ఇష్యూ అందులో ఇంపార్టెంటో మళ్లీ మీకు చెప్పమని చెప్పండి. దానికి జవాబిస్తాము. జీరో అవర్ దొరికింది కదా అని 10-20 అంశాలు చెబితే కష్టం అవుతుంది.

MR. SPEAKER : Yes. In the Zero hour one issue only.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, ఇంతకు ముందు నేను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చాను. విద్యావిధానం విషయంలో, ప్రభుత్వ కళాశాలకు, స్కూళ్లకు పోయే విద్యార్థులకు ఎవరికీ యూనివర్సిటీ మెడికల్ కాలేజీలలో గాని, ఇంజనీరింగు కాలేజీలలో గాని, ప్రొఫెషనల్ కాలేజీలలో గాని సీట్లు రావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారు, ప్రభుత్వ ఇంటర్మీడియెట్ కళాశాలల్లో చదువుతున్న వారి స్టాండర్డ్సు రోజు రోజుకు పడిపోతున్నాయి. కార్పొరేట్ కాలేజీల స్టూడెంట్సుకే మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, ప్రొఫెషనల్ కాలేజీలలో సీట్లు వస్తున్నాయి. ప్రభుత్వం ఏదైనాఒక విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి గారిని రిక్వెస్టు చేశాను. మంత్రులతో ఒక సంఘాన్ని కానిస్టిట్యూట్ చేసి, తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో, ఇంటర్మీడియెట్ కళాశాలల్లో స్టాండర్డ్సు కార్పొరేట్ స్థాయికి తీసుకురావాలని కోరుతున్నాను. ఇప్పుడు మెడికల్ కాలేజీ సీటు రూ.35 లక్షలుంది. అది కేవలం కార్పొరేట్ కాలేజీల వారికే దొరికితే ముఖ్యంగా వీకర్ సెక్షన్సు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు అవి లభ్యం కావని ముఖ్యమంత్రి గారికి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారికి రిక్వెస్టు చేస్తున్నాను. ఆ స్కూళ్లకు మంచి స్టాండర్డు వచ్చే ప్రయత్నం చేయండి. సీట్లు విషయం ఒకసారి ఎనలైజు చేయండి. బీదలకు సీట్లు రావడానికి కృషి చేయాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తాము.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): అధ్యక్షా, విశాఖ జిల్లా గిరిజన ప్రాంతాలలో గాని, పాడేరు, చింతపల్లి, అరకు వేలీ నియోజకవర్గాలలో గాని వందలాది మారు మూల ప్రాంతాలున్నాయి. వీటిలో 10-12 సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయల విలువైన విద్యుత్ వైర్లు చోరీకి గురయ్యాయి. దీని వల్ల విద్యుత్ సరఫరా సక్రమంగా జరగడం లేదు. దొంగతనం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసు అధికారులు ఏ రకంగానూ పట్టించుకోవడం లేదు, తగిన చర్యలు తీసుకోవడం లేదు. దీని వల్ల ఎఫ్ఐఆర్ నెంబరు లేకపోవడం, ఎఫ్ఐఆర్ నెంబరు లేదని తిరిగి నిధులు మంజూరు చేయడం లేదు. దీని వల్ల విద్యుత్

సరఫరాకు అవకాశం ఉండటం లేదు. ఆ తర్వాత లైన్‌మెన్ పోస్టులు కూడా చాల వరకు ఖాళీగా ఉన్నాయి. దొంగతనం జరిగినట్లు సంబంధిత డిపార్టుమెంటుకి సమాచారం అందే పరిస్థితి లేదు. దీని వల్ల ప్రజలకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతోంది. ఎఫ్ఐఆర్ నెంబరు లేకపోవడం వల్ల నిధులు మంజూరు చేయడానికి అవకాశం లేదని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. కాబట్టి ప్రభుత్వం దీని మీద చొరవ తీసుకుని ఎఫ్ఐఆర్ నెంబరు తో సంబంధం లేకుండా నిధులు మంజూరు చేసి, విద్యుత్ సదుపాయాన్ని పునరుద్ధరించవలసిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తక్షణమే దీని మీద చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం . మహీధర్‌రెడ్డి (కందుకూరు): అధ్యక్షా, వ్యవసాయ మంత్రి గారికి సంబంధించిన అంశం ఇది. ఇది ప్రకాశం జిల్లా లింగ సముద్రం మండలంలో చినభావన సీడ్ మల్టిప్లికేషను ఫారం ఒకటి ఉంది. ఇది సుమారు 500 ఎకరాల ఫారమ్. ఇది రాష్ట్రంలో సెకండ్ బిగ్గెస్ట్ సీడ్ మల్టిప్లికేషన్ ఫారమ్ అని అధికారులకు కూడా తెలుసు. ఇది గత కొన్ని సంవత్సరాలుగా మూలన పడి దీనిని గురించి పట్టించుకునే వాళ్లు లేకపోతే, గత ప్రభుత్వ హయాములో పేదలకు భూములను పంపిణీ చేయాలని అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారికి తెలియకుండా రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి ఆదేశాలు ఇప్పించారు. ఇప్పించిన ప్రతిపాదనలు ఎటు పోయాయో, ఎక్కడికి పోయాయో తెలియదు కాని, మధ్యలో రెవెన్యూ అధికారులు ఈ భూమి ఖాళీగా ఉందని, అగ్రికల్చర్ డిపార్టుమెంటు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, భవనాలను కూడా ప్రైవేటు వ్యక్తులకు పట్టాలు ఇచ్చారు. దీని మీద బ్యాంకు రుణాలు కూడా తీసుకున్నారు. ఇటీవలి కాలంలో రఘువీరారెడ్డి గారు ఆ ప్రాంతాన్ని సందర్శించి, ఈ ఫారమ్‌ను చూసి ఆశ్చర్యపోవడం జరిగింది. కొన్ని లక్షల రూపాయల విలువ చేసే యంత్ర సామగ్రి, భవనాలు కనీసం ఆనవాలు లేకుండా దొంగిలించ బడినాయి. ఇటుక రాళ్లు కూడా పెకలించబడినాయి. మంత్రి గారు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతవరకూ ఆ ఫారమ్ మీద కనీసం ఒక్క రూపాయి పెట్టి, దానిని సాగుబడిలోనికి తీసుకురాలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన అనాలోచితమైన భూమిని తిరిగి ఇవ్వాలనేది ఒక భావన.

అధ్యక్షా, ఈ భూమి ప్రకాశం, నెల్లూరు 2 జిల్లాలకు చెందిన రైతాంగానికి సంబంధించి, ఫేమస్ మొలకొలుకులు వెరైటీ సీడ్‌ని అందించి, ఈ 2 జిల్లాలలో డెవలప్ చేయాలని పెట్టిన ఫారం ఇది. దీనిని పూర్తిగా పేద ప్రజానీకానికి ఇచ్చే ఉద్దేశ్యం ఉందా? లేకపోతే మళ్లీ ఆ ఫారంను రివైవ్ చేస్తారా? ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు పడ్డాయి. అందువల్ల సాగుబడిలోకి తీసుకువచ్చే అవకాశం ఉందా? మంత్రి గారు స్పందించినా, డిపార్టుమెంటులో మాత్రం నిస్తేజంగా ఉన్నారు. మరి మంత్రి గారి స్పందనలో తేడా ఉందా లేక మొదటి నుంచి డిపార్టుమెంటులో ఉన్న ఆనవాయితీయేనా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులను, అధికారులను పిలిపించి, సార్టవుట్ చేస్తాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా ఆర్ అండ్ బి మంత్రి గారిని కోరేది, ఇటీవల నల్గొండ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో చాలా వరకు రోడ్లు, ట్యాంకులు పాడైపోవడం జరిగింది. ప్రభుత్వం ఇటీవల కొన్ని నిధులు విడుదల చేసి, ట్యాంకులను రిపేరు చేయడం జరిగింది. ముఖ్యంగా దేవరకొండ నుంచి మహబూబునగరుకు పోయే దారిలో కెనాల్ వద్ద వాగు మీద బ్రిడ్జి కూలిపోవడం వల్ల దాదాపు 20 మండలాలకు నల్గొండ జిల్లా కేంద్రాలకు లింకు కట్ అయిపోయింది. దీనికి సంబంధించి, ఈ బ్రిడ్జి లేకుండా పోయినందువల్ల దాదాపు 100 కిలోమీటర్లు చుట్టు తిరిగి మహబూబునగరు జిల్లాకు పోవలసి వస్తోంది. దేవరకొండ పోవాలన్నా, ఇంకా 15 మండలాల వారికి రోడ్డు లేకుండా పోయింది. కాబట్టి మీ ద్వారా ఆర్ అండ్ బి శాఖ వారిని కోరేది, వెంటనే తగు చర్యలు చేపట్టి, నాబార్డు నుంచి, హడ్కో నుంచి కాకుండా స్టేట్ గవర్నమెంటు నిధులతో టేకప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ గారి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ గారు 1947-57 సంవత్సరముల లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం మరియు 1962-67 సంవత్సరములలో తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట నియోజకవర్గమునకు శాసన సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2005 సంవత్సరము అక్టోబరు 20వ తేదీన మరణించారు. వీరి వయస్సు 87 సంవత్సరములు.
ఉ.11.00

### 2. ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సి.నారాయణ రెడ్డిగారి మృతి పట్ల

' ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సి.నారాయణ రెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తున్నది. '

శ్రీ సి.నారాయణ రెడ్డి గారు 1978-83 సంవత్సరాలలో కరీంనగర్ జిల్లా మంథని నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు అసెంబ్లీ ప్యానల్ చైర్మన్‌గా వ్యవహరించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసారు.

వీరు 2005 సంవత్సరము నవంబరు 4వ తేదీన మరణించారు. వీరి వయస్సు 83 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాం.

( సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది )

MR. SPEAKER: The House is adjourned for fifteen minutes tea break.

(Then the House adjourned at 11.01 a.m., for fifteen minutes tea break)

('టీ' విరామానంతరం సభ ఉ.11.25ని.లకు తిరిగి సమావేశమైనది. గౌ. శాసనసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEKER : Now, Short Discussion on Minority Welfare and Reservations.

(అంతరాయం)

**సభా కార్యక్రమము**

శ్రీ కె. కళావెంకటరావు (వణుకూరు) :- బి.సి.వెల్ఫేర్‌కి సంబంధించి షార్ట్ డిస్కషన్ మొదటి అంశంగా పెట్టారు. కానీ మీరు ఇప్పుడు మైనారిటీ వెల్ఫేర్ అంశాన్ని చర్చకు తీసుకొంటున్నారు. బి.సి. వెల్ఫేర్ అంశాన్ని ఎందుకు తీసుకోవడం లేదో సభకు తెలియజేయాలి కదా.

మిస్టర్ స్పీకర్ :- ఈ రోజు ఎజండాలో బి.సి. వెల్ఫేర్ మరియు మైనారిటీస్ వెల్ఫేర్ రెండూ లిస్ట్ అయ్యాయి. బి.సి. వెల్ఫేర్ మంత్రి గారు డిల్లీలో ఒక అత్యవసర సమావేశం ఉందని రిక్వెస్ట్ చేసి పోస్ట్‌పోన్‌మెంట్‌ని అడగడం జరిగింది. We will ake it up in the next working day.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, మీకు తెలుసు, నిన్న బి.ఎ.సి.లో We are very particular about BC Welfare and other related issues. అయితే, గవర్నమెంట్ తరఫున బి.సి.వెల్ఫేర్ అంశాన్ని సభలో చర్చించాలన్నప్పుడు ప్రభుత్వం రిలక్టెంట్‌గా ఉన్నది. మేము మా ప్రొటెస్ట్ చెప్పడానికి ప్రయత్నిస్తుంటే ముఖ్యమంత్రి గారు స్పందించి ఒప్పుకోవడం జరిగింది. ఇప్పుడు మళ్లీ మైనారిటీ వెల్ఫేర్ అంశాన్ని టేకప్ చేస్తున్నారు. ఇది కూడా తీసుకోండి. ఎజండా ప్రకారం తొలుత బి.సి.వెల్ఫేర్‌పై చర్చ జరిపి తరువాత ఈ అంశాన్ని తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ :- ఎజండాలో రెండు అంశాలు లిస్ట్ కాబడి ఉన్నాయి. కాకపోతే, because of some urgency the concerned Minister went to New Delhi.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. ముఖ్యమంత్రి గార్ని సమాధానం చెప్పమనండి.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, బి.ఎ.సి.లో చర్చించుకొన్న మాట వాస్తవమే. కాదని మేము అనడం లేదు. బి.సి. వెల్ఫేర్ మంత్రి గారు బి.ఎ.సి. లో మెంబర్ కాదు. కాబట్టి ఆయన అక్కడ లే రు. నేను, ముఖ్యమంత్రి గారు ఉన్నాము. మేము చర్చని వాయిదా వేశామని మాట్లాడడం సబబు కాదు. ఊహల్లో వెళతామంటే సరికాదు. అంగీకరించిన విధంగానే బిజినెస్ నడుపుకొందాము. కారణాన్ని మీరు అర్థం చేసుకొని మీరు ప్రజా సమస్యలను లేవనెత్తితే , ఏ మేరకు మేము పనిచేశాము అన్నది చెపుతాము, ఇంకా మీరేమైనా సూచనలను చేస్తే ఆ సూచనల ఆవశ్యకతను బట్టి చేయడమన్నది ప్రభుత్వ కర్తవ్యం. ఈ రోజు బి.సి. వెల్ఫేర్ మంత్రి గారు ఢిల్లీ వెళ్లారు. అందువల్ల చీఫ్ విప్ గారి ద్వారా మైనారిటీస్ వెల్ఫేర్ అంశం తీసుకొందామని కబురు పెట్టాము. దీంట్లో ఈ రోజు ఈ అంశం తీసుకోవడానికి, ఒక రోజు తరువాత తీసుకోవడానికి వ్యత్యాసం గానీ, ప్రభుత్వ ప్రిస్టేజీగా స్వీకరించిందని మీరు అనుకోనక్కర లేదు. అంగీకరించిన బిజినెస్ నడుపుకొందాము. ఒకరినొకరు అర్థం చేసుకొని, మీరు ప్రజా సమస్యలను లేవనెత్తితే, మేము ఏ మేరకు పనులు చేశామో చెపుతాము. ఇంకా మంచి సూచనలు ఏమైనా చేస్తే వాటిని తీసుకోవడం ప్రభుత్వ కర్తవ్యం. అందువల్ల ఈ రోజు మంత్రి గారు అఫీషియల్ డ్యూటిపై ఢిల్లీ వెళ్లారే తప్ప మరొకటి కాదు. అందువల్లే బి.సి.వెల్ఫేర్ అంశం తీసుకోవడం లేదు. మీరు వేరే అపోహలకు తావియనక్కరలేదు. నిన్ననే తెలిసి ఉంటే నిన్ననే చెప్పే వాడిని.
ఉ. 11.30

వాయిదా వేయాలని మంత్రి గారు ఢిల్లీ వెళ్లారనే మాట చెప్పారని వారు అంటున్నారు. ఆ విధంగా అపోహ పడవద్దు. వారు అఫిషియల్ డ్యూటీ ఉండి ఢిల్లీ వెళ్లారు తప్ప మరొకటి కాదు. నిన్న తెలిసి ఉంటే నిన్ననే నేను ఈ విషయం చెప్పి ఉండే వాడిని సార్ . ఇలా ఉంది, వారు ఢిల్లీ వెడుతున్నారని , అందువల్ల రేపు కాదని ముందే చెప్పే వాడిని. మిమ్మల్ని మభ్య పెట్టేందుకు ఇప్పుడు చెప్పింది కాదు. ఎజెండాలో ఉంది, మరల దానిని ఇవ్వాళ వాయిదా వేయమని చెప్పడం కానేకాదు.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారూ ఇబ్బంది ఏమీ లేదు. మనం మైనార్టీ వెల్ఫేర్ టేకప్ చేద్దాం . తర్వాత బిసి వెల్ఫేర్ ఎజెండాలోలిస్ట్ అయి ఉంది. We have enough working days.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మేము అడిగిన ప్రకారం మీరు పోస్ట్‌పోన్ చేశారు. అందులో తప్పు లేదు. డిబేటుకు తీసుకు రావడంలోనే తేడా వచ్చింది. అందుచేత మేము అనేది ఏమంటే , మేము నిన్న బి.ఎ.సి. నుంచి వాకౌట్ చెసి వచ్చేవరకూ ప్రభుత్వం దీనిని గురించి ఒప్పుకోలేదని. తర్వాతే ఒప్పుకుంది. అటువంటి పరిస్థితిలో ఈ రోజు డిబేట్‌కు అంశం రాకపోతే మేము ఈ రెండూ లింక్ చేసి చూస్తే అది కావాలని వెనుక వేసినట్లు అన్పిస్తున్నది అని తప్ప ఇంకోటి కాదు. ముఖ్యమంత్రి గారు సమర్థులు వారు ఉన్నారు. రోశయ్య గారు సమర్థులు, వారు ఉన్నారు. వీరు ఇద్దరిలో ఎవరు సమాధానం చెప్పినా బాగానే ఉంటుంది.

MR.SPEAKER: I want to make it clear that priority was given to the issue of BC Welfare followed by Minority Welfare. As the Minister concerned has gone to Delhi on an urgent official work, to day we will take-up the issue of Welfare of Minorities next Short Discussion on the BC Welfare will be

taken-up after wards. The Chief Whip has already informed to the Leader of the Opposition about the absence of the Minister concerned.

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఇచ్చిన నోట్ ఇంగ్లీషులో ఇచ్చింది. దీనికి తెలుగు కాపీ కావాలి. తెలుగులో కాపీ పెట్టకపోతే ఎలా? స్వర్ణోత్సవాలు అంటున్నారు. ఉర్దూకు సంబంధించింది అంటున్నారు. డిబేట్ పెట్టడంలో తెలుగులో నోట్ ఎందుకు పెట్ట లేదు?

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, I request that the credibility of the BAC should be maintained. During the course of the meeting of the BAC, it was decided as to which issues have to be taken-up for discussion and which issue should be first and which issue should be second. Fine. Now that the Number one item in the agenda has become as number two and the number two item has become as number one. The House is supposed to be informed about the change of agenda. This shows the seriousness of the Government towards public issues particularly towards the welfare of the Minorities in the State. All of a suddent, we were circulated a twelve page note on the Welfare of Minorities and reservations, but we need some time to prepare ourselves to speak on the issue. Yes, I do agree that this issue has been listed in the agenda, but not as number one but as number two and now that it has become as number one. Under these circumstances, without preparation on the subject, how can we go for a discussion. We have a very strong objection for it. Minority Welfare Department is involved, Wakf Board is involved and so many other issues are involvled in the suibject. Therefore, it is very difficult to speak on the very vast subject like this without preparation.

MR.SPEAKER: Both the issues have been listed in the agenda, but the first issue i.e. Welfare of BCs cannot be taken-up now as the Minister concerned has gone to Delhi on an official work and he has also requested for the postponement of the issue tomorrow.

SRI AKBARUDDIN OWAISI: If we had informed in advance about the change of agenda, we would have come prepared. Is it not the responsibility of the Government to inform us about it? This shows the seriousness of the Government towards the welfare of the Minorities.

SRI N.KIRANKUMAR REDDY: We have decided to finishe off the agenda that has been listed. Hence, you should have come prepared for it. We have already informed to all the parties including the Hon'ble Leader of the Opposition that the Minister concerned is not going to be here. So, it is only a matter of delay. Therefore, I request the Members not to make a non-issue as an issue.

SRI AKBARUDDIN OWAISI: You should have informed about it. Why are we having the BAC. You want to finish off your listed business, but how come the number two issue becomes as number one? We need time for preparation without wich it is very difficult to have a healthy debate.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మెడ్చెల్): స్పీకర్ సార్, నార్మల్‌గా ఎప్పుడైనా పోస్ట్‌పోన్ చేసినప్పుడు, ఒకటి వెనుకా ముందుగా గవర్నమెంట్ ఏదో చేసుకుపోతూ ఉండటం సహజం . దాని గురించి వారు ఇక్కడ చెప్పడం సాంప్రదాయంగా వస్తుంది. కానీ స్పెసిఫిక్ ఇష్యూలో తమరి సమక్షంలో నిన్న బిఎసిలో ఈ విషయమై చాలా డిబేట్ అయిన తర్వాత తెలుగుదేశం పార్టీగా మేము బిసి లకు జరుగుతున్న అన్యాయాలపై ముందు డిబేట్ జరగాలన్నందానికై చాలా ఇన్సిస్ట్ చేశాం. మీరు పోస్టింగ్ జరగలేదని చెప్పేది సెబ్జెక్ట్ మేటర్. నార్మల్‌గా సబ్జెక్ట్ మేటర్ ప్రకారం ఏది ముందు, ఏది వెనుక అన్నది ఉండదు. అయితే ఇక్కడ అది వచ్చింది. బిఎసిలో ఆ విషయం వచ్చింది. మేము క్వశ్చన్ వేశాము. క్వశ్చన్ రాలేదు. గత సెషన్‌లో కూడా దీనిని తెచ్చే ప్రయత్నం చేశాము. ఇప్పుడు ఖచ్చితంగా ఉండాలని మొట్టమొదటగా అది తీసుకోవాలని మేము ఇన్సిస్ట్ చేస్తే ముఖ్యమంత్రి

గారు , వారు వేరేవి ప్రాధాన్యం అయినవి ఉన్నాయని చెప్పిన విషయాలపై , దానిపైన నిన్న బిఎసిలో డిబేట్ అయింది. అప్పుడు మేము వాకౌట్ చేస్తామని చెప్పి, వాకౌట్ చేశాము. ఫస్ట్ ప్రాధాన్యం ఉన్నవి, ఇంపార్టెంట్ అయినవి జరిగిన తర్వాత చేయాలని చెప్పాము. ఈవేళ కనీసం ఈ విషయంలో ఇప్పుడు మీరు చెప్పిన దాని గురించి మాకు నోట్ రాలేదు. ఇప్పుడు చీఫ్ విప్ చెబుతున్నారు మీరు ఏదైనా సరే పోస్టు చేయడం జరుగుతుందని, కాబట్టి మేము ముందుగా ప్రిపేర్ అయివుండాలని అంటున్నారు. అసలు మీరు నోట్ ఇచ్చారా? ఇంతవరకు నేను ఇక్కడకు వచ్చినప్పటి నుంచీ క్వశ్చనవర్ అవుతున్నప్పటి నుంచీ అడుగుతూనే ఉన్నాను. నోట్ ఎక్కడ, ఏది అని ? అది లేకుండా మేము ఏమి ప్రిపేర్ కావాలి? ఏ విషయం వస్తుందని ప్రిపేర్ కావాలి? బిసిల కు సంబంధించినది వస్తుందనా, లేక మరోటి వస్తుందనా ? ఏది వస్తుందని దేనికి ప్రిపేర్ కావాలన్న అయోమయ పరిస్థితి మాది. బిసిలది వస్తుంది అంటే ఇంతవరకూ నోట్ ఇవ్వలేదు. బిజినెస్‌లో పోస్ట్ చేసినప్పుడు నోట్ ఇవ్వాలి కదా? అది వాళ్ల రెస్పాన్సిబిలిటీ కాదా? దయచేసి ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్నారు. వారు అన్నింటికీ సమర్థంగా చెబుతున్నారు కాబట్టి, ఇందులో కూడా మేము అడిగిన దానికి వారు జవాబు చెప్పాలి. ఇది చాలా ముఖ్యమైనది. బి.సి. లకు సంబంధించి అతి ప్రాధాన్యతగల ఇష్యూ. Kindly take the issue of Welfare of BCs first for discussion. తర్వాత ఏ ఇష్యూ తీసుకున్నా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. దయచేసి మళ్లీ పోస్ట్‌పోన్ చేయడం అంటూ, ఏవో కుంటి సాకులు చెప్పడం సరికాదు. దయచేసి ప్రాధాన్యత గల అంశాలు ముందుగా తీసుకోవాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సభా వ్యవహారాలకు సంబంధించి తమరి ముందు జరిగిన వ్యవహారం ఇది. రామకృష్ణుడు, దేవేంద్ర గౌడ్ గారు ఏమంటున్నారంటే ప్రతి ఒక్క దానికి సంబంధించి మేము ఏదో సభలో చర్చకు రావడానికి , బిసిలకు సంబంధించినదానికి తామే పట్టుబడుతున్నామని అంటున్నారు. ఈ ఒక్క అంశంతో నేను డినై చేస్తున్నాను. మీ ముందు జరిగిన విషయాలు మీకు తెలుసు. అది సమస్య కాదు. అందరూ అన్నారు. ఇంకా చాలా అంశాలు ఉన్నాయి కదా మేము తీసుకోమని మేము అంటే , మేము అడిగితే, ముఖ్యమంత్రి గారు వారు పెద్ద మనసు చేసుకుని తీసుకోవాల్సిందేనని చెప్పి నేను కొంత అక్కడ ఇరిటేట్ అయ్యాను తప్ప మేము వాకౌట్ చేయడం జరిగింది , మేమే వాకౌట్ చేయడానికి పోయామని మా సోదరుడు దానిని సొమ్ము చేసుకోవాలను కోవడం, అలా మాట్లాడటం న్యాయం కాదు. ఏది ఏమైనా ఒక అంశం ముఖ్యమైంది కాబట్టి , ఆ విషయం గురించి ఎవరో ఒకరు తమ భుజాల మీద వేసుకునే అంశం కాదు ఇది . ఈ రోజు కునారిల్లుతున్న చేతి వృత్తుల వారిలో మైనారిటీలు కూడా ఉన్నాయి. అందుకే వారు నోట్ కావాలని అడిగారు. ఇప్పుడు దేవేందర్‌గౌడు గారు చెప్పినా, నేను చెప్పినా , ఎవరు చెప్పినా నోట్ తయారు కావాలి. నోట్ ముందుగా వచ్చి ఉండాల్సింది. మా సబ్మిషన్ ఏమంటే, మా ఇబ్బందిని మీరు అర్థం చేసుకోవాలి. మైనారటీలకు సంబంధించిన 12 పేజీల నోట్ ఇప్పుడు ఇచ్చారు. ముందుగా ఆ నోట్ ఇచ్చారా? అలా ఇవ్వలేదు కాబట్టి ఆయన టైం సరిపోవడం లేదని అంటున్నారు అది వేరు. మేము అనేది, బిసి లకు సంబంధించిన దాని గురించి నోట్ తయారు చేయడంలో మంత్రి గారికి ఏమీ సంబంధం లేదు ఉండదు. ఎక్కడ నుంచి అయినా వారు నోట్‌కు సంబంధించి దానిని రిలీజ్ చేయడానికి ఒక కన్సర్ట్ ఇవ్వవచ్చు.
ఉ.11.40

అందుకోసం నోట్ ఇచ్చి కాస్త బిసిలకు, మైనారిటీస్‌లకు సంబంధించి కాని ఒక ఫలవంతమైన చర్చ, ఆర్థవంతమైన చర్చ జరగాలి. మేము విమర్శలు కాకుండా సూచనలు చేస్తాము. ఆ విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఎటువంటి అనుమానాలు వుండవలసిన అవసరం లేదు. ఈ రోజు బిసిలకు సంబంధించిన చర్చ గురించి లిస్టు అయినది, కాని చర్చకు రాలేదని గవర్నమెంటుకు ఆసక్తి లేదని ఆపాదించడం, మైనారిటిలకు సంబంధించి 12 పేజిల నోట్ ఇచ్చి ఇప్పుడే డిస్కషన్ చేయమంటే ఎట్లా అని, ఈ ప్రభుత్వానికి ఆసక్తి లేదని ఆపాధించడం సరైనది కాదు. మాకు రెండు అంశాల మీద ప్రాధాన్యత వున్నది. బిసిల సమస్యల పట్ల మైనారిటిస్ సమస్యల పట్ల చిత్తశుద్ధితో ఈ

ప్రభుత్వం చేయగల్గినటువంటివి చేస్తున్నాము. ఎస్.టి.లకు అన్ని సామాజిక వర్గాలకు సంబందించినవి చేస్తాము. దాని మీద ఎవ్వరికి అనుమానం వుండవలసిన అవసరం లేదు. ఈరాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం చేస్తున్నాము. నిన్న, మొన్న జరిగిన రెండు ఎలక్షన్సులో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలింపించారని ఈ రోజు గుర్తుంచుకోవాలి. నేను చెప్పేది ఏమిటంటే నోట్ విషయంలో బిసిలకు సంబంధించిన నోట్ ఇవ్వలేదు. మంత్రిగారి అప్రూవ్ చేయనదే నోట్ ఇక్కడకు రాదు. మంత్రిగారు ఢిల్లీ పోయిన విషయం మాకు ఆలస్యంగా తెలిసింది. అందుకోసం నోట్ రాలేకుండా పోయింది. We also have regard for that. దాని గురించి ఇస్యూ వెనక్కి పోవాలి అనేటటువంటింది కాదు. వాళ్లకి తెలియనటువంటిది కాదు. మేము అపోజిషన్‌లో ఉన్నప్పుడు మంత్రులు లేనప్పుడు మేము ఎప్పుడు ఇలా ఇస్యూ చేయలేదు. బిసిలకు సంబంధించిన చర్చ జరగాలి, ప్రభుత్వం కూడా ఏమి చేస్తున్నామో మేము కూడా చెప్పాలని మాకు కూడా ఆసక్తి తప్పకుండా వున్నది. కాలాహరణ చేయకుండా నా రిక్వెస్టు మైనారిటీస్‌కు సంబంధించి డిస్కషన్ తీసుకోండి. మరి బిసిలకు సంబంధించి రేపో, ఎల్లుండో మీరు ఎప్పుడు చర్చకు పెట్టినా ప్రభుత్వం తయారుగా వున్నది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, నిన్న బిఎసి మీటింగ్‌లో సుదీర్ఘంగా చర్చించాము. చేతివృత్తులు అంటే బిసి సంక్షేమంకు సంబంధించి జనాభాలో సగం వుంటారు కాబట్టి తప్పనిసరిగా ప్రయారిటీ తీసుకున్నమాట వాస్తవం . దాని మీద కొంత చర్చ జరిగింది. ఆ చర్చ మీద సిపిఎం, తెలుగుదేశం, మేము అన్ని పార్టీలకు సంబంధించిన కామన్ ఇస్యూను తీసుకొని చర్చ చేయాలని అనుకున్నాము. దానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. దానికి సంబంధించిన నోటు ఒక్క రోజు ముందు ఇస్తే మంచిది. నిన్న అనుకున్నాము కాబట్టి ఈరోజు మైనారిటిస్‌కు సంబంధించిన నోట్ ఇచ్చారు. బిసిలకు సంబంధించిన నోట్ కూడా ఇచ్చి వుంటే ప్రభుత్వం సిద్దంగా వుందని అనుకోడానికి అభిప్రాయం ఏర్పడేది. మేము ప్రెపేర్ అవకాడానికి ఆస్కారం వుంటుంది. దానిని ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్: మంత్రిగారు అదే క్లారిఫై చేశారు. నోట్ అనేది the concerned Minister has to approve అందుకు వారు లేరు after the consent of the Minister, the note will be circulated to the Members.

SRI AKBARUDDIN OWAISI: I would like to ask one thing. The Hon'ble Minister for Agriculture has just now stated that the Government is very serious about the welfare of the BCs i.e. about topic one and topic two of the agenda. On the other hand, he says that the Minister went to Delhi on an urgent official work. You please see the seriousness of the Government about the issues. What is the topic of reservations to the minority welfare. Reservations to the Minorities comes under BC Welfare and when the Minister himself is not available in the House, how can the Government give the reply. When the Minister is absent, how can have a meaningful debate and healthy discussion about the issue of reservations to the Minorities.

MR.SPEAKER: I will set the records straight. I request you to kindly resume your seats. The entire House is very serious about both the issues, but the things is that as to which issue has to be taken-up first, is the question here.

SRI AKBARUDDIN OWAISI: The Minister concerned must be there to give reply to the issue of reservations to the Minorities in the State.

MR.SPEAKER: Now, I am taking the issue of Welfare of Minorities and implementation of reservations to them for discussion. I hope the Minister for Minority Welfare, will reply to it.

SRI AKBARUDDIN OWAISI: Does the rule permit, Sir?

MR.SPEAKER: Definitely, I can understand that. But, I request the Members not to go into the technicalities. The Minister concerned has come and requested for postponement of issue of Short Discussion on BC Welfare as has to go on an urgent official work to Delhi and in his place, the Minister for Minority Welfare will give reply to the points to be raised by the Members. Therefore, I cannot postpone both the issues.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను మొట్టమొదటే మనవి చేశాను. నిన్న అంగీకరించిన మాట వాస్తవం . అప్పటికి మంత్రిగారు ఢిల్లీలో మీటింగ్ వుండి వెళుతున్నారని తెలియక చెప్పామని చెప్పాను. మిత్రులు అక్బరుద్దీన్ ఒవైసీ గుర్తు తెచ్చుకోండి, ముందు మైనారిటీస్ గురించి చర్చించాలి, రిజర్వేషన్ గురించి చర్చించాలని అప్పుడు ముఖ్యమంత్రిగారు, నేను కూడా ఒ.కె., అన్నాము. ఇదే ముందు చర్చిద్దామని చెప్పిన తరువాత బిసిలకు సంబంధించి గట్టిగా మాట్లాడి నరసింహయ్యగారు, చంద్రబాబునాయుడు అందరు కూడా దీనికి ప్రాధాన్యత ఇవ్వాలి టాప్ ప్రయారిటి అంటే అక్బరుద్దీన్ ఒవైసీని రిక్వెస్టు చేసి నేను టాపిక్ ఫస్టు అనుకున్నదానిని మారుద్దాము అంటే వారు కూడా పెద్ద హృదయంతో ఒ.కె. అన్నారు. వివాదం ఎందుకు అలాగే చేద్దాము అన్నారు. కనుక జరిగినటువంటి వాస్తవాన్ని కప్పిపుచ్చడం మా ప్రయత్నం కాదు. ఒక ఇన్‌కన్‌వీనియన్సు వచ్చింది, ఇది అనుహ్యంగా వచ్చింది. దీనిని మీరు మామూలుగా నోట్ చేసుకొని ఇది తప్పు ఇలా జరగవుండవలసింది కాదు, మంత్రి ఉండవలసింది లేకపోయినా నోట్ ఇవ్వవలసిందని చెప్పారు. నోట్ ఇంకా ముందే వచ్చి వుండవలసిందని చెప్పారు. అంతటితో వదిలి పెట్టేసి మనం చర్చ తీసుకొని ఈ రోజున మైనారిటీస్ వెల్ఫేర్ ప్లస్ రిజర్వేషన్ అన్ని కలిపి చర్చిస్తే ఒక టాపిక్ అవుతుంది. తరువాత ప్రోగ్రామ్ పెడితే దాని ప్రకారం బిసి వెల్ఫేర్ గురించి చర్చించుకోవచ్చు .

ఉ.11.50

MR. SPEAKER : You wanted a Discussion on the B.C.Welfare and on the Minorities Welfare. The concerned Minister was going to Delhi. As far as the Minorities reservation aspect is concerned, you have a point. But the Hon'ble Minister dealing with the Minorities Welfare will deal with the subject here. That is the issue here. Ultimately, the House should be seized of as to what we have to discuss.

SRI AKBARUDDIN OWAISI : There is no seriousness on the part of the Government. The Minister for Minorities Welfare cannot answer because the subject is not transferred to him.

MR. SPEAKER : Yes, I agree with you. But the fact is that because of the extraordinary situation, they are requesting. The Minister had to go.

SRI AKBARUDDIN OWAISI : The subject also has not been transferred. Even technically speaking, this should also be postponed. We were not even informed.

MR. SPEAKER : About not informing, yes, they could have informed. You are well prepared. The subject is on your finger tips.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, బి.సి. వెల్ఫేర్ గురించి బి.సి. వెల్ఫేర్ మంత్రి గారు లేరని పోస్ట్‌పోన్ చేశారు. We will agree. అదే విధంగా మైనారిటీ వెల్ఫేర్‌లో రిజర్వేషన్‌తో కూడుకున్నప్పటికీ కూడా బి.సి వెల్ఫేర్ మినిస్టర్ లేకపోయినా డిస్కషన్ వస్తుందన్నారు. ఇది సబ్జెక్ట్ ట్రాన్స్‌ఫర్ కాలేదు. దీనికి ఒకే ఒక సొల్యూషన్ ఉంది. ఏది చేపట్టినప్పటికీ కూడా సబ్జెక్ట్ ట్రాన్స్‌ఫర్ కాకుండా సమాధానం చెప్పగలవారు లీడర్ అఫ్ ది హౌస్ ఒక్కరే. అందుచేత, చీఫ్ మినిస్టర్ గారిని చెప్పమనండి. తరువాత మైనారిటీ వెల్ఫేర్ తీసుకుందాము.

మిస్టర్ స్పీకర్: మీరు నాకు సహాయం చేస్తారనుకుంటే, టెక్నికల్‌గా ఇబ్బంది పెడుతున్నారు. Now, first let the discussion begin.

SRI AKBARUDDIN OWAISI : For one issue the Minister is needed. For another issue, i.e. 5% Reservation to Muslims, Minister is not needed. This shows the seriousness of the Government.

MR. SPEAKER : It is not like that. Let the Discussion begin.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: బి.సి వెల్ఫేర్ అనేటువంటి దానికి బి.సి వెల్ఫేర్ మంత్రి గారు లేరు కాబట్టి తీసుకోలేదని అన్నాము. మైనారిటీ వెల్ఫేర్‌కి సంబంధించిన మంత్రి ఉన్నారు. అతను సమర్థవంతంగా సమాధానం చెప్పగలుగుతారు. దానికీ ఇబ్బంది లేదు. మాకు సీరియస్‌నెస్ లేదని కాదు. నిన్నటి రోజున మొదట ఇది తీసుకోవాలని చెప్పి, అక్బర్ గారు ఇప్పుడు పక్కకి పోవడం మంచిది కాదు. అక్బర్ గారికి సబ్జెక్ట్ తెలుసు. కాని, పక్క ప్రభావం ఎక్కువ అయ్యింది. రామకృష్ణుడి గారి లిటిగేషన్ ఎక్కువ తగిలినట్లు అయ్యింది ఆయనకు.

SRI AKBARUDDIN OWAISI : For one issue, Minister is not available. But for the issue pertaining to Muslims, even if the Minister is not here, there is no problem. Speaker Sir, the Minister should be here. Where is the seriousness? Who is the beneficiary of the reservations? Only Congress Party is the beneficiary. Not even a single Muslim is benefitted.

శ్రీ పి. కేశవ్: మాకు నోట్ కావాలి.

MR. SPEAKER: The note on B.C. Welfare will be circulated as soon as the Minister comes.

SRI P. KESHAV : When there is a listed Business, let them give in advance.

## లఘు చర్చ

## అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, రిజర్వేషన్లపై

MR. SPEAKER : A Note on B.C. Welfare will be circulated. Now, Owaisi Sahab, please take your seat.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, తమరిని ఇబ్బంది పెట్టాలనో లేక ఏవో టెక్నికాలిటీస్‌ని తీసుకురావాలనో మా ఉద్దేశ్యం కాదు. అక్బరుద్దీన్ గారు మాట్లాడినా, మేము మాట్లాడినా ఒక విషయం ప్రభుత్వం అర్థం చేసుకోవాలని మా రిక్వస్ట్. ముస్లిం మైనారిటీస్‌కి 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఈ ప్రభుత్వం ఆదరాబాదరాగా తీసుకొచ్చిన ఆర్డినెన్స్, యాక్ట్స్ ఇవన్నీ కూడా సభలో చర్చ జరుగుతున్నప్పుడు మొదటి రోజే నేను చెప్పాను. ఏమాత్రం కూడా సరైన ఎక్సర్‌సైజ్ చెయ్యకుండా, తొందరపాటుతో మున్సిపల్ ఎన్నికలను
దృష్టిలో పెట్టుకొని చేస్తున్నటువంటి రాజకీయ నిర్ణయమే తప్ప, దీంట్లో ఉన్నటువంటి న్యాయపరమైన విషయాలలోకి లోతుగా వెళ్లడం లేదని చెప్పాను. బి.సి. (ఇ) లుగా ఒక సబ్‌క్లాజ్‌ని క్రియేట్ చేసి పెడుతున్నారు. ఈ విషయం మీద లోతుగా వెళ్లడం లేదని ఆ రోజు చెప్పాను. గౌరవ ముఖ్యమంత్రి గారు, మినిస్టర్ గారు అప్పుడు హౌస్‌లోనే ఉన్నారు. మేము అన్నీ ఆలోచించాము, మాకు చిత్తశుద్ధి ఉంది, మేము ఖచ్చితంగా తీసుకొస్తామని ఆ రోజున వారు చాలా గట్టిగా చెప్పారు, వాదించారు. బి.సి కమీషన్ రిపోర్ట్‌ని ఆధారం చేసుకొని ఈ రిజర్వేషన్ కమీషన్ రిపోర్ట్‌కు లోపభూయిష్టంగా ఉందని కోర్టు వారు అక్షింతలు వేసారు. కనుక ఏ విధంగా అమలుచేయబోతున్నారో చెప్పవలసిన బాధ్యత ఆయనకు ఉంది. బి.సి. వెల్ఫేర్ మంత్రి గారు లేరు కాబట్టి ముఖ్యమంత్రి గారు క్లారిఫై చెయ్యాలి. ఈ హౌస్‌కే కాకుండా యావత్ రాష్ట్రానికి చెప్పాలి. ఎందుకంటే కొన్ని వేల మంది విద్యార్థులకు రిజర్వేషన్ వచ్చింది. హైకోర్టు వాళ్లకు కొంత టైం ఇచ్చారు. ఆ టైం కూడా అయిపోతుంది. కనుక ఈ రిజర్వేషన్ పొందిన విద్యార్థుల పరిస్థితి ఏమి కావాలో ఆలోచించాలి. ఇక్కడ మౌలికమైన టెక్నికాలిటీస్ ఉన్నాయని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి దానికి తగిన విధంగా జవాబు చెప్పాలి. ఈ విషయంలో వాళ్లు ప్రాపర్‌గా హోంవర్క్ చెయ్యడం లేదు. ఒకే ఒక్క హోంవర్క్ ఏమిటంటే, ముస్లిం

మైనారిటీలకు ఫస్ట్ టైం రిజర్వేషన్ ఇచ్చాము అని ఊరూరా చెప్పుకోడానికి, వాళ్ల ఓట్లు తీసుకోడానికి, వాళ్లకు చాలా మంచి చేసామని ప్రొజెక్ట్ చేసుకోడానికి, ఈ డిబేట్ కూడా అదే సందర్భంలో వాడుకోవాలనే రాజకీయ ఉద్దేశ్యం తప్ప, సామాజిక కోణం నుండి వారి యొక్క పరిస్థితి బాగుపరచాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని నేను నిర్మొహమాటంగా చెబుతున్నాను. ఈరోజు కాంగ్రెస్ పార్టీ 5 శాతం రిజర్వేషన్ ముస్లిమ్స్‌కి ఇచ్చామని చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. ముస్లింమ్స్ అనగానే 5 శాతం రిజర్వేషన్లు అంటున్నారు. కాని గత చరిత్ర ఒకసారి చూసుకోవాలి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలు అయ్యింది. ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని నేను అడుగుతున్నాను. ఈ రాష్ట్రాన్ని కూడా వాళ్లే పాలించారు. 58 సంవత్సరాలు తరువాత బ్యాక్‌వార్డ్ క్లాస్‌గా ముస్లిమ్స్‌ని మార్చడం మేము చేసినటువంటి అతి పెద్ద ప్రోగ్రెస్ గా చెప్పుకుంటున్నారంటే అది ప్రోగ్రెస్సా లేక వాళ్లు మమ్మల్ని బ్యాక్‌వార్డ్ క్లాస్‌గా మార్చండి మాకు స్కాలర్‌షిప్స్ వస్తాయి అని కలగజేసారు. ఈ విధంగా వాళ్ల పరిస్థితి ఎంత దిగజారింతో అర్థం చేసుకోవాలని సభ ద్వారా తెలియజేస్తున్నాను.

మ.12.00

ఇంతగా దిగజారిపోయిన పరిస్థితుల్లో వారు ఎన్నో ఇబ్బందులనెదుర్కొంటూ ఈనాడు తమకు రిజర్వేషన్స్ కావాలని అడిగే పరిస్థితి వచ్చిందంటే వారి పరిస్థితి ఎంత దయనీయంగా వుందో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ 58 సంవత్సరాల కాలంలో ముస్లిం మైనారిటీల పరిస్థితి విద్యాపరంగా ఎంతగానో దిగజారిపోయింది. నిరుద్యోగులు వారిలో విపరీతంగా పెరిగిపోయారు. విద్యావకాశాలు లేక వారిలో చాలామంది వివిధ వృత్తులకు సంబంధించిన పనుల్లో జీవనం కొనసాగిస్తున్నారు. ఒకప్పుడు ప్రభుత్వోద్యోగాల్లో ఎంతో పెద్ద సంఖ్యలో వున్న వారు ఈనాడు చూద్దామన్నా సరే కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఈ నాడు మన రాష్ట్రంలో కాని, దేశంలో కాని వారి వుపాధి అవకాశాలు దెబ్బతినిపోయాయి. కనీసం సాంఘిక భద్రత లేని పరిస్థితి వుంది. శాంతిభద్రతల సమస్య కూడా వారికి ఎక్కువగా తలెత్తుతున్నది. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా మన ముస్లిం మైనారిటీ మిత్రులనే ఇబ్బంది పెట్టే పరిస్థితులున్నాయన్న విషయాన్ని మనం మరచిపోవద్దని తెలియజేస్తున్నాను. ఇచ్చిన వివరాల ప్రకారం వారి సెన్సస్‌ప్రకారం చూస్తే 82 లక్షల 36 వేల మంది ముస్లిం మైనారిటీల జనాభా వున్నట్లుగా ఈనాడుచెబుతున్నారు. అంత పెద్ద సంఖ్యలో వున్న వారికి ఒక ఐదు శాతం రిజర్వేషన్ ఇచ్చి ఏదో బ్రహ్మాండమైన కానుకగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమో ఒకసారి ఆలోచన చేయమని నేను అడుగుతున్నాను. అదేవిధంగా వారికి మిగతా సదుపాయాల విషయాలలో కూడా ఆలోచన చేయాలి. ఈ రిజర్వేషన్స్‌పైన కూడా మీకు చిత్తశుద్ధి లేదు. మేము ఇదే హౌస్‌లో మా పార్టీ తరఫున చెప్పాము. మూడు శాతం ఇస్తే అది 50 శాతం లోపలే వుంటుంది . 50 శాతానికి క్రాస్ అయితే దానికి తగినట్లుగా యాక్ట్ చేయాల్సివుంటుంది. యాక్ట్ తెచ్చి రాజ్యాంగపరమైన ప్రొటెక్షన్ కల్పించవలసి వుంటుంది. అలాంటి మౌలికమైన అంశాలున్నాయని మేము మొదటి నుండి చెబుతూనే వున్నా మొండిగా మీరు ఐదు శాతం రిజర్వేషన్స్ ఇచ్చారు. దానివల్ల మొత్తం రిజర్వేషన్స్ 51 శాతానికి చేరుకున్నందువల్ల తీరా హైకోర్టు మొట్టికాయలు వేయడం మొదలుపెట్టిందంటే మీరు దీనిలో ప్రాపర్ ఎక్సర్‌సైజ్ చేసి సరియైన రీతిలో చేయలేదని మీ చిత్తశుద్ధిని ప్రశ్నించడం మొదలుపెడితే అప్పుడు వాళ్లు దీనికి ఏమి చెబుతారంటే అధ్యక్షా కావాలంటే ఆ ఒక్క శాతాన్ని తగ్గించండి అప్పుడు 50 శాతం పరిధిలోకి వస్తుంది. ఇంత కంటే గత్యంతరం లేదు మా ప్రభుత్వానికి అని చెప్పి హైకోర్టులో చెబుతున్నప్పుడు ఆ పరిస్థితి చూస్తే ఈ విషయంలో వీరిసీరియస్‌నెస్ ఎంత వుందో తెలుస్తుంది. హైకోర్టా అధ్యక్షా, వీటిని చేయవలసింది. ఎంత పర్సెంటేజి వుండాలన్నది నిర్ణయించవలసింది న్యాయస్థానాలు కాదు అధ్యక్షా. ఇది ఒక రాజకీయ నిర్ణయం. చట్టసభలు చేయవలసిన కార్యక్రమం. మేము చెబుతూనే వచ్చాము. మీరు డిఫెక్టివ్‌గా బిల్లు తెచ్చారు. కేవలం పొలిటికల్‌గా బెనిఫిట్ కావడానికే ఈడిఫెక్టివ్ బిల్లు పెడుతున్నారు. వారి అమాయకత్వాన్ని ఓట్ల రూపంలో సొమ్ము చేసుకోవడానికి చేసే ప్రయత్నం తప్ప మీకు చిత్తశుద్ధి లేదని మేము పదే పదే ఇదే హౌస్‌లో అనాడు చెప్పాము. ఈనాడు కూడా చెబుతున్నాము. ఈ రోజు కూడా మీకు చిత్తశుద్ధి లేకుండా కేవలం రాజకీయంగా బెనిఫిట్ కావడానికే మీరు తీసుకొస్తున్నారని గౌరవ ముఖ్యమంత్రి గారికి, వారి ప్రభుత్వానికి నేను తెలియజేయదలచుకున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఒకసారి ఆలోచన చేస్తే పెద్ద సంఖ్యలో వున్న ముస్లిం మైనారిటీల పట్ల మీరు1989 నుండి 1994 వరకు అధికారంలో వున్నప్పుడు చూపించిన ప్రేమ ఏమిటో ఒకసారి చెప్పాలని కోరదలచుకున్నాను. కనీసం వారి సంఖ్యాపరంగా అయినా సరే వారికి కావలసిన సౌకర్యాలు కల్పించారా? వారి వెల్ఫేర్ గురించి ఏనాడైనా చిత్తశుద్ధితో ఆలోచించారా? 1989 నుండి 1994 మధ్య కాలంలో మీరు వారి కోసం కేవలం కోటి 20 లక్షల రూపాయలు మాత్రమే మీరు బడ్జెట్‌లో పెట్టారు. దానిని మేము పెంచుకుంటూ వచ్చి రు. 38 కోట్లు చేశాము. లాస్ట్‌కు వచ్చేసరికి దానిని రు. 60 కోట్ల వరకు తీసుకొచ్చాము. అది కూడాచాలా పెద్ద బడ్జెట్ అని మేము గొప్పలు చెప్పడం లేదు. కాబట్టి మీరు వారి యొక్క సమగ్రమైన అభివృద్ధి కోసం ఆలోచన చేయాలి. మనం వారికి సౌకర్యాలు కల్పించే విషయంలో ఇంకా లోతుగా పోవడం లేదు. వాళ్లకు ఒక మసీదో, ఇంకొకటో ఇస్తే సరిపోతుందని అనుకుంటున్నాము. రాకీయంగా ఎన్నికలు వచ్చినప్పుడు వారి ద్వారా ఓట్లు ఏ విధంగా వేయించుకోవాలని చేసే ప్రయత్నమే తప్ప చిత్తశుద్ధితో మనం వారి సమస్యల పట్ల డెప్త్‌గా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఈనాడు మీరు పెట్టిన బి సి కమీషన్ పైన టోటల్‌గా హైకోర్టు తప్పు పట్టిన తరువాత మళ్లీ మీరు బి సి కమీషన్‌కు సర్వే చేయాలని చెప్పారు. అసలు వారు ఏమి సర్వే చేశారు? ఎంతమందిని, ఏ విధంగా వారి ఆర్థిక సరిస్థితిపై సర్వే చేశారు? What is the social condition of the Muslims in the State ? అనేది లోతుగా పరిశీలన చేశారా? వారు రాజ్యాంగబద్దంగా వున్న నియమాలను పాటించారా? ఏ విషయంలోనైనా నియమాలు పాటించారా అన్నది చెప్పవలసిందిగా నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరదలచుకున్నాను. ఏదో ఐదు శాతం రింజర్వేషన్ పెట్టాం, మాకు ఓట్లు వేయండని చెప్పుకుంటూ ఊరూరూ తిరగడమే కాని మీరు లోతుగా రిజర్వేషన్సే కాకుండా వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులపైన మీరు ఏచర్యలు తీసుకోదలచుకున్నారు? ఇప్పటికైనా జరిగిపోయిందేమీ లేదు. ఈ విషయంలో మీరు ఎలా వుండదలచుకున్నారు? ఏం చేయదలచుకున్నారు?

ఈ రోజు హౌస్‌లో ఒక నోట్ ఇచ్చారు అధ్యక్షా . వాటీజ్ ది నోట్ అధ్యక్షా? 12 పేజీల నోట్ అధ్యక్షా ఇది. క్లియర్‌కట్‌గా మేము నిన్న కూడా చెప్పాం. జరిగిన రిజర్వేషన్ ఏమిటి? వారికి వున్న వెల్ఫేర్ మెజర్స్ సంగతి ఏమిటి? తీసుకోబోయే వాటి సంగతి ఏమిటి? ఇవన్నీ మనం డిస్కస్ చేద్దామనుకున్నాం అధ్యక్షా. కాని ఇందులో ఏవిధంగా వుందంటే...... ఎవరైనా నిరుద్యోగులు ఏదైనా ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌కు పోతే ఆ డిపార్ట్‌మెంటు వారు ఇచ్చే లోన్స్, వెల్ఫేర్ స్కీమ్స్ గురించి, ఆ స్కీమ్స్‌లో 20 శాతం మేం సబ్సిడీ ఇస్తాం, 80 శాతం బ్యాంకులిస్తారు. Is this the way అండీ? శాసనసభ్యులకు తెలియజేయవలసిన నోట్ ఇదేనాండీ? అసలు టోటల్‌గా మీరు బడ్జెట్ కేటాయింపులు ఎంత చేశారు? వారికి ఎన్ని కేటాయింపులు చేసి వారి ఆర్థిక సరిస్థితిని ఏ విధంగా మెరుగుపరచి వారిని ఏ విధంగా ముందుకు తేదలచుకున్నారు? ఎన్ని స్కూల్స్ ఓపెన్ చేశారు? వున్న స్కూల్స్ సరిపోతాయా? భవిష్యత్తులో వారికేమైనా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తారా? ఈ రోజు ముస్లిం అమ్మాయిల పరిస్థితి దారుణంగా వుంది. చదువు లేకుండా చాలామంది వున్నారు. వారిలో వున్న అవిద్యను ఒకసారి చూసినట్లయితే అది చాలా ఎక్కువగా వుంది. వాళ్లలో విద్య అనేది దాదాపుగా జీరో పర్సెంటేజి వుంది. అలాంటి వివరాలు ఇస్తారనుకున్నాము. ఎంత లిటరసీ రేట్ వుంది? ఎంతమంది మాల్ న్యూ ట్రిషన్‌తో బాధపడుతున్నారు? ఎంతమందికి కనీసం పక్కా ఇళ్లు లేవు? వాళ్ల పరిస్థితి ఏ విధంగా వుంది? ఇది కావాలండీ మనకు ముస్లిం మైనారిటీల గురించి.

ఇది ఏదో ప్రతిసారి బడ్జెట్‌లో మొక్కుబడిగా చేసే కార్యక్రమాల గురించి ఒక టైపిస్టుకు చెబితే టైపు కొట్టి పంపించినట్లుంది. ఈ విషయంలో ప్రభుత్వానికి ఎంత సీరియస్‌నెస్ వుందో నేను చెప్పదలచుకున్నాను. కాని మీరు ఈ రోజు బి సి కమీషన్ ఇచ్చిన దానిపై ఎందుకు ప్రాపర్‌గా చేయలేదు? ఏదో చేయడానికి మీకు రిపోర్టు కావాలి కాబట్టి బి సి కమీషన్ నుంచి ఆదరాబాదరాగా ఒక రిపోర్టు తీసుకొని దానిని బేస్ చేసుకొని ఐదు శాతం రిజర్వేషన్ ఇస్తే అది కోర్టుల్లో నలిగి పోయి హైకోర్టులో ఇంకా తేలని పరిస్థితి ఏర్పడింది. ఈ నాడు కూడా కోర్టులలో ప్రాపర్‌గా ప్రెజెంటేషన్ చేసే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదని నేను మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను. ఈ రోజు మీరు ఒకసారి ఆలోచన చేయండి. టోటల్‌గా వారిలో ఈనాడున్న సమస్య వారిలో అవిద్య. వారిలో విద్యా శాతం తగ్గిపోతున్నది. వారిలో వున్న సోషల్ కండిషన్స్ మూలంగా వారిలో చదువుకునే వారి సంఖ్య

తగ్గిపోతున్నది.నిరక్షరాస్యులైన వారి పిల్లలు ఎక్కడ చూసినా మనకు కనపడతారు. పండ్లు, కూరగాయలు అమ్ముకుంటూ, ఇళ్లలో, దుకాణాల్లో పనిచేసుకుంటూ, మెకానిక్‌లుగా పని చేసుకుంటూ..... అసలు ప్రపంచానికి వారికీ లింకు లేకుండా తెగిపోయినట్లు టోటల్‌గా ఈనాడు no way, they are concerned because they are not getting anything out of the Government schemes. వారికి ఇప్పుడు కూడా ఏమీ రావడం లేదు. అలాంటి వివరాలు మీరు చెప్పండి.

అధ్యక్షా, మీకు కూడా తెలుసు. వారు ఎప్పుడు కూడా మాకు ఇది కావాలని చెప్పి ఎక్కడైనా గవర్నమెంట్ డిపార్ట్‌మెంటుకు వచ్చి అడిగే పరిస్థితిని కూడా మరచిపోయేలా చేశారు ఈ 50 ఏళ్ల పరిపాలనలో. వారు టోటల్‌గా ఏదో తమ కాళ్లమీద తామే నిలబడి వాళ్లకు తెలిసిన విద్యనో, వృత్తినో, వ్యాపారాన్నో పనినో నమ్ముకొని వాళ్ల జీవనోపాధిని పొందుతున్నారు. ఈనాడు హైదరాబాదులో కాని, ఇతర పట్టణాలలో కాని వాళ్ల కుటుంబాలు ఒక చిన్న రూములో ఐదారుమంది పిల్లలతో కలిసి జీవిస్తూ కనీసం వారికి మరుగుదొడ్ల లాంటివి కూడా లేకుండా భయంకరమైన వాతావరణంలోఅనాగరికమైన పరిస్థితులలో దుర్భరమైన స్థితి గతుల నడుమ తమ బ్రతుకులు వెళ్లదీస్తున్నారు. అలాంటి వారికి సంబంధించి వాళ్ల జీవితాలు మెరుగుపడడానికి శాశ్వతమైన కొన్ని కార్యక్రమాలు ఏవిధంగా తీసుకుందామో వాటి గురించి ఆలోచన చేయాలి తప్ప ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా ఏదో ఆదరాబాదరాగా ఐదు శాతం రిజర్వేషన్ ఇచ్చామని చెప్పి పదిసార్లు చెప్పుకోవడం కాకుండా దానిని సిన్సియర్‌గా చట్టపరంగా చేయాలి.

అధ్యక్షా, ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో మీకు సలహాదారులు లేరా? లాయర్స్ కరువయ్యారా? మీ అడ్వకేట్ జనరల్ కళ్లు మూసుకొని కూర్చున్నారా? మీకు ఎన్నోసార్లు హైకోర్టు మొట్టికాయలు వేస్తూ వుంటే కూడా జవాబు చెప్పలేకపోతున్నారు. ఏదోరకంగా చేశాము కనుక మమ్మల్ని వదిలెయ్యండనే ధోరణిలోమీరు పోతున్నారు తప్ప మీ పార్టీ కాని, మీ ప్రభుత్వం కాని ఈ విషయంలో ప్రాపర్‌గా సూచన చేయలేకపోయారా? లేకపోతే వారికి ఏదోరకంగా ఇచ్చేస్తే ఇది ఎట్లాగూ కోర్టులో నిలబడదు కాబట్టి ఆ తరువాత దానిని కోర్టుల మీద తోసేయొచ్చనే వుద్దేశం ఇందులో కనపడుతుంది తప్ప మీకు ఇందులో ఏమాత్రం సిన్సియారిటీ లేదని నేను స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచాను. కాని do it in a sincere way. కనుక ఇప్పటికే ముస్లిం మైనారిటీ ప్రజలు అనేకర కాలుగా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి వారి పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలి. ఇప్పుడున్న బడ్జెట్ కేటాయింపులు సరిపోవు కాబట్టి వారికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. వాళ్లకుఎక్కువ సంఖ్యలో ఉర్దూ మీడియమ్ స్కూల్స్, మరియు రెసిడెన్షియల్ స్కూల్స్, ఐ టి ఐ లు లాంటి టెక్నికల్ స్కూల్స్ లాంటివి మరింత ఎక్కువగాఏర్పాటు చేసి వారి పిల్లలుబా గాచదువుకునేవిధంగా ప్రోత్సహించాలి. కనుక ఇలాంటివన్నీ తప్పనిసరిగా మీరు చిత్తశుద్ధితో చేసినప్పుడు మేము తప్పకుండా అప్రిషియేట్ చేస్తాము.

మ 12.10

ఏదో కంటితుడుపుగా, రాజకీయ లబ్ధి కోసం చేసే కార్యక్రమాలు దయచేసి చేయవద్దు . 58 సంవత్సరాల తర్వాత వారిని బ్యాక్‌వర్డ్ క్లాస్‌గా మార్చడం జరిగిందని చెప్పుకోవడం సిగ్గుచేటు, తలవంపని ఈసందర్భంగా చెప్పదలుచుకున్నాను. రాజ్యాంగం అమలులోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలోనే దేశంలో ఉన్నటువంటి రిజర్వేషన్స్ పోవాలి, సమసమాజం ఏర్పడుతుంది, అప్పుడు ఎలాంటి రిజర్వేషన్స్ లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు, సంపదను సమానంగా పంచుకునే అవకాశం, అన్ని రంగాలలో సమాన అవకాశాలు ఈ దేశ ప్రజలకు దొరకాలని మన రాజ్యాంగ నిర్మాతలు ఆరోజు కలలు కన్నారు, ఆ దిశలో పని చేయాలని నిర్దేశించడం జరిగింది. కాని దౌర్భాగ్యమేమంటే, ఈ దేశానికి స్వార్థపూరితమైన నాయకత్వం రావడం, చట్ట సభలలో పేద ప్రజల రెప్రజెంటేషన్ లేని కారణంగా, సామాజికంగా అనేక రంగాలలో ఇబ్బందులు పడుతున్న ప్రజల ప్రాతినిథ్యం లేని కారణంగా, సమగ్రమైన ప్రణాళికలు తయారుచేయని కారణంగా ఈనాడు పేదరికంలో ఉన్న అన్ని సెక్షన్స్ వాళ్లు మేము బిసిలుగా మారిపోతాం, ఎస్‌సి, ఎస్‌టి లుగా మారిపోతామనే పరిస్థితికి దిగజారితే, ముస్లింలను బిసి లుగా మార్చి బ్రహ్మాండమైన పని చేశామని

చెప్పుకుంటే అది తలవంపైన, సిగ్గుచేటైన విషయం తప్ప మరొకటి కాదు. కనుక చేయదలుచుకుంది ప్రాపర్‌గా చేయండి. వారికి రిజర్వేషన్ కావాలని కోరుతున్న విషయాన్ని మేము వ్యతిరేకించడం లేదు, కావలసిందే. కాకపోతే ప్రాపర్‌గా చేయండి, చేసేదో పర్‌ఫెక్ట్‌గా చేయండి, చట్టబద్ధంగా చేయండి. అది కోర్టులలో పడిపోతే, వాళ్ల తంటాలేవో వాళ్లే పడతారు, మేము ఇద్దామనుకున్నా కోర్టులు అడ్డుపడ్డాయని వాళ్ల మీదే తోసేయడం సబబు కాదు. ఇప్పటికే వారిని చాలా సార్లు మోసం చేశారు. ఈ ప్రభుత్వానికి తెలిసో, తెలియకో, మరి కావాలనో బిసి లకు , మైనారిటీలకు మధ్య అగాధం ఏర్పడేలా ప్రయత్నం చేస్తోంది. కొన్ని స్టేట్‌మెంట్స్ చేస్తున్నారు, బిసి లంటే మైనారిటీలకు వ్యతిరేమనో, మేము మైనారిటీల మీద ప్రేమ చూపిస్తున్నాం దాన్ని బిసిలు వ్యతిరేకిస్తున్నారని చెప్పి తగాదాలు పెట్టడం తప్ప మరొకటి కాదు. వీరిద్దరి మధ్య తగాదాలు పెట్టడానికి ముస్లింలను బిసి లుగా మార్చాం కాబట్టి వీరికి కూడా బిసి ల బడ్జెటులోంచే ఖర్చు పెడతామని చెప్పి ఈ ప్రభుత్వం డెలిబరేట్‌గా కుట్ర చేస్తున్నారే తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. ఒకవేళ పర్సంటేజీ పెడితే సెపరేట్‌గా వారికి కేటాయింపులు ఇవ్వాలి. ఆ కేటాయింపులోంచి స్కాలర్‌షిప్స్ గాని, మిగతా ఆర్థికపరమైన బెనిఫిట్స్ పెంచాలే తప్ప ఏదో రకంగా ఉన్న బిసి బడ్జెటు నుంచే ఇస్తామంటే సమంజసం కాదు. అసలు బిసి లకే సరైన బడ్జెటు కేటాయింపులు లేవు. బిసి లకు అన్యాయం జరుగుతోంది. రేపు డిబేటులో ఆ విషయాలన్నీ మాట్లాడుతాం . ఒకవైపు బిసిలకు ఈవిధంగా అన్యాయం జరుగుతుంటే, మళ్లీ ఆ డబ్బులోంచే ముస్లింలకు కూడా కేటాయిస్తామని చెప్పి వారి ఇరువురి మధ్య తగాదాలు పెట్టి, వారిని ఓటు బ్యాంకుగా మార్చుకోవడం దారుణం . ఇవి రాజకీయంగా, బాధ్యతాయుతంగా చేసే కార్యక్రమాలు కాదని తెలియజేస్తున్నాను. రిజర్వేషన్స్ ప్రాపర్‌గా చేయండి, మోసం చేయవద్దు. రాజకీయ ఎత్తుగడగా దీన్ని వాడుకోవద్దు . దీన్ని ఘనకార్యమని చెప్పుకోవద్దు. మైనారిటీలకు బడ్జెటు కేటాయింపులు పెంచండి, వృత్తిపరమైన, విద్యాపరమైన సంస్థలు పెంచండి. వారికి ఎక్కువ విద్యను ఇవ్వండి, వారిలో ఉన్న పేదరిక నిర్మూలనకు ప్రత్యేకంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు ప్రకటించి అమలు చేయండి. కనీసం వచ్చే బడ్జెటులోనైనా ఆ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వ ఫిగర్స్ అన్నీ కూడా తప్పుగా ఉన్నాయి. వీళ్లు సిన్సియర్‌గా వర్క్ చేయరు. ఇప్పటికీ గట్టిగానే చెబుతున్నాను, ఈ యాక్ట్‌ను డెఫెక్టివ్‌గా తెచ్చారు. ఆరోజు ముఖ్యమంత్రిగారి సమక్షంలో అడ్వకేటు జనరల్ ఉన్నపుడే ఈవిషయాన్ని చెప్పాను. మీరు ప్రాపర్‌గా, సరైన ఎక్సర్‌సైజ్ చేయడం లేదని చెప్పాను. మీ ఏకైక ఆలోచన-ఎలాగైనా మేము చేశామని చెప్పి ఓట్లు వేయించుకోవాలనే ఆలోచన తప్ప మీకు సిన్సియారిటీ లేదని ఆరోజే చెప్పాం, ఈనాటి వరకూ అది తేలడం లేదు. ఇప్పటి వరకూ ప్రాపర్‌గా చేయకుండా ఇంకా మోసం చేసే పద్ధతిలోనే ప్రభుత్వం పోతోంది, చేయదలిస్తే సిన్సియర్‌గా చేయమని ఈ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు (తాడికొండ) అధ్యక్షా, ముస్లిం రిజర్వేషన్ పట్ల, ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ పట్ల గౌరవనీయులైన రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి, ధైర్యం ఈరోజు హౌస్ ఎజెండాలోనే దీన్ని మొదటి డిస్కషన్ క్రింద తీసుకరావడం లోనే ప్రస్ఫుటంగా గోచరిస్తోంది. అందుకు ప్రభుత్వాన్ని ముందుగా అభినందిస్తున్నాను. అధ్యక్షా, మనది ప్లూరలిస్టిక్ సొసైటీ. అనేక రకాలైన కమ్యూనిటీస్, కులాలు, మతాలున్నా అందరమూ కలిసి భరత జాతిగా మనగలుగుతున్నాం . ముస్లిం కమ్యూనిటీ బ్యాక్‌వర్డ్‌నెస్ గురించి పెద్దలు దేవేందర్‌గౌడుగారు చాలా విషయాలు చెప్పారు. అయితే ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి, ముస్లిం కమ్యూనిటి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏవిధంగా పాటుపడుతోందని చెప్పిన అంశాలలో పాజిటివ్ అంశాలను ఎంకరేజ్ చేసింటే, అది నాలాంటి యువకులకు చాలా ప్రోత్సాహకరంగా ఉండేది. మన సొసైటీలో అన్ని కమ్యూనిటీలు అభివృద్ధి చెందినపుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుంది. గత 56 సంవత్సరాలుగా ముస్లిం సోదరులు అనేక రకాల వెనుకబాటుతనాన్ని చవిచూసినప్పటికీ, గతంలో మన ప్రభుత్వాలు చిన్నచిన్న ఎంకరేజ్‌మెంట్స్ చేయడమే తప్ప వారి కన్సాలిడేషన్‌కు, వారి సమగ్రాభివృద్ధికి ప్రత్యేకమైన కార్యక్రమాలంటూ చేపట్టలేదు. ముస్లిం సోదరులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో రాజశేఖర్ రెడ్డిగారు ధైర్యంగా ప్రకటించి ఆ మేరకు ప్రభుత్వం వచ్చిన తర్వాత బిల్లు తీసుకరావడం జరిగింది. ముస్లిం రిజర్వేషన్ పట్ల తెలుగుదేశం సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉండివుంటే వాళ్ల మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చారో లేదో తెలియజేయాలని ఈ సభాముఖంగా కోరుతున్నాను. వాళ్లు మేనిఫెస్టోలో పెట్టుకోలేదు. వారి ఎన్‌డిఏ పార్ట్‌నర్స్ అందరూ కూడా ముస్లింలకు

వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా ఎంత అరాచకం, మారణకాండ సృష్టించారో మనకందరికీ తెలుసు . ముస్లిం సోదరులను మెయిన్‌స్ట్రీమ్‌లోకి తేవాలని, వారిని పైకి తీసుకరావాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ధైర్యంగా ఈరోజు ఈ రిజర్వేషన్‌ను తీసుకొచ్చారు.

అధ్యక్షా, ఇక రాజ్యాంగ విషయాలలోకి వెళితే, ఈ దేశంలో రిజర్వేషన్ అనే అంశం గురించి ఎపుడు పరిశీలించినా , చర్చించినా మనకు మహానుభావుడు అంబేద్కర్ గుర్తుకు వస్తారు. వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించాలని ఆ మహానుభావుడు మొట్టమొదటిసారిగా రాజ్యాంగంలో వారికి అనేక రాయితీలు కల్పించారు. ఆయన స్ఫూర్తిని ఈనాడు రాజశేఖర్‌రెడ్డిగారు తీసుకున్నారు. నేడు రాజశేఖర్‌రెడ్డిగారిని నేను 'అపర అంబేద్కర్' అని పిలుస్తున్నాను. దళితులు, బలహీన వర్గాలతోబాటు ముస్లింలను కూడా మెయిన్‌స్ట్రీములోకి తీసుకరావాలని, వారిని పైకి తీసుకరావాలనే ఉద్దేశ్యంతో అంబేద్కర్ విధానాన్ని ఎడాప్ట్ చేసుకుని వారికోసం రిజర్వేషన్ కల్పించారు. గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడు, అలాగే పెద్దలందరినీ అడుగుతున్నాను, మనలో చాలా మందికి తెలియదు . అంబేద్కర్ అనగానే ఆయన కేవలం ఎస్‌సి, ఎస్‌టిల కోసం మాత్రమే పని చేశారనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. కాని రాజ్యాంగంలో 343 అనే ఆర్టికల్ ఒకటుంది. ఆ ఆర్టికల్ ద్వారానే బిసి ల గురించి, వెనుకబడిన వర్గాల గురించి మనం చర్చిస్తున్నాం . పూనా ప్యాక్ట్ కంటే ముందే అంబేద్కర్‌గారు దళితుల కోసం, దళితుల సమస్యల మీద పోరాటం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 341, 342 ల ద్వారా అంబేద్కర్ ఎస్‌సి, ఎస్‌టి ల కోసం పోరాటం చేశారు. బిసి లకు సంబంధించి ఆర్టికల్ 343 పెట్టి, బిసి లకు రిజర్వేషన్ కల్పించి వారిని మెయిన్‌స్ట్రీములోకి తీసుకరావాలని చెప్పారు.

అధ్యక్షా, ఇక్కడ రెండు కేసులున్నాయి. ఒకటి – మురళీధర్‌రావు కేసు. ఈ కేసులో ఐదుగురు జడ్జీలు ఒక అంశాన్ని తేల్చారు. రెండోది – కుమారి అచ్యుతారెడ్డి కేసు, ఇది లేటెస్ట్‌గా వచ్చింది. అందులో ఐదుగురు జడ్జీలు మరొక అంశాన్ని తేల్చారు. రాష్ట్ర హైకోర్టులో రెండు కేసుల్లో రెండు విభిన్నమైన అంశాలను తేల్చడం వల్ల ఒక అస్పష్టత ఏర్పడింది. ఆ అస్పష్టమైన విషయాలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటోంది. ఇప్పుడు సుప్రీంకోర్టు జడ్జిమెంటు, హైకోర్టు జడ్జిమెంటు గురించి ఆలోచించే ముందు, గౌరవ సభ్యులు నేను చెప్పబోయే ఈ విషయాలను వినవలసిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ముస్లిం జనాభా 9.2శాతం ఉంది. అంటే చాలా ఎక్కువ జనాభే. ఈ 9.2శాతం జనాభాలో 80 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారే. చాలా dismay గా, చాలా అవస్థలు పడుతున్నారు. National Sample Survey అనే ఒక reputed organization ఉంది, అది ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజల గురించి అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించి సర్వే చేస్తుంది. చాలా మంచి స్టాండర్డ్స్ ఉన్న సంస్థ . ఈ సంస్థ మన రాష్ట్రంలో ఉన్న ముస్లిం ల గురించి సర్వే చేసింది. దాని ప్రకారం – పదవ తరగతి వరకు చదువుకున్న ముస్లింలు ఈరాష్ట్రంలో 6.93 శాతం ఉన్నారు. అలాగే ప్లస్ టూ అంటే ఇంటర్మీడియేట్ లెవెల్ వరకు చదువుకున్న వాళ్లు 6.6 శాతం మాత్రమే ఉన్నారు. అదే విధంగా డిగ్రీ కోర్సు వరకు చదువుకున్న ముస్లిం సోదరులు 6.17శాతం, బి.ఇడి లాంటి కోర్సులు చేసిన వారు 2.5శాతం మంది ఉన్నారు.

మ.12.20

అదే విధంగా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అయితే 1.32 శాతం నుండి 3.9 శాతం వరకు ఉన్నారు. ఎంబిబిఎస్‌లో అయితే 3.72 శాతం ఉన్నారు. అంటే 9.2 శాతం ముస్లిం సోదరుల్లో ఈ రోజున below one per cent, two per cent ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌ల్లో రిప్రజెంట్ చేస్తున్నారు అంటే దాని గురించి మనమందరం సీరియస్‌గా ఆలోచించవలసిన సమస్య. ఈ సమస్య గురించే రాజశేఖర్‌రెడ్డిగారు ఆలోచించారు. మరి ముఖ్యంగా ముస్లిం మహిళల యొక్క స్థితిగతులు గురించి బి.సి. కమీషన్ ఎంక్వయిరీ చేసింది. నాలుగు శాతం మాత్రమే ముస్లిం మహిళల్లో చదువుకున్న వారు ఉన్నారని ఆ కమీషన్ తేల్చి చెప్పింది. అదే విధంగా ముస్లిం సోదరులంతా సైకిల్ పంక్చర్లు వేసుకుంటూ, చిన్న చిన్న పాన్‌షాపులు నడుపుకుంటూ, చిన్న చిన్న కూలీపనులు చేసుకుంటూ, రిక్షాలు తొక్కుకుంటూ చాలా దౌర్భాగ్య జీవితాలను గడుపుతున్నారు. వారందరూ కూడా దారిద్ర్య

రేఖకు దిగువున ఉన్నారు. ఈ సమాజంలో దళిత వర్గాలు ఏ రకంగా అయితే కష్టాలు అనుభవిస్తున్నాయో, ముస్లింలు కూడా అదే విధంగా బాధలు పడుతున్నారు. కాబట్టి వారిని ఆ బాధల నుండి విముక్తి చేసి, మేయిన్‌స్ట్రీమ్‌లోకి తీసుకుని రావడానికి ప్రభుత్వ పరంగా ఒక యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. మరి ఆ అవసరాన్ని గౌ.ముఖ్యమంత్రిగారు రాజశేఖర్‌రెడ్డిగారు గుర్తించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన కమిట్‌మెంట్ మేరకు వారు కృషి చేస్తున్నారు. రాజకీయాల్లో మాట మీద నిలబడటం అంటే అది రాజశేఖర్‌రెడ్డిగారికే చేతనవుతుంది. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో మాట మీద నిలబడిన ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డిగారు ప్రజల ముందు ఉన్నారు......

(అధికార పక్షం నుండి హర్షధ్వానాలు )

ఏ మాటను అయితే గత ఎన్నికల్లో చెప్పారో, గత ఎన్నికల్లో ప్రజల వద్దకు వెళ్లి రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని, ఎంత కష్టమైనా ఇచ్చి తీరుతామని చెప్పి, అమలుచేస్తున్నారో, అదే విధంగా ముస్లిం సోదరులకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు. చెప్పడమే కాకుండా చేసి చూపించారు.

ఇక ముస్లిం సోదరుల్లో నిరుద్యోగ సమస్య గురించి వస్తే, అర్బన్ ఏరియాల్లో అయితే 67 శాతం, రూరల్ ఏరియాల్లో అయితే 16 శాతం ఉంది. 50 శాతం landless poor. ఇక డెసిషన్ మేకింగ్ అంటే పరిపాలనా రంగంలో ముస్లిం సోదరుల ప్రాతినిధ్యం గురించి రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు రిటైర్డు జడ్జి అయిన జస్టిస్ ధాళ్వా సుబ్రహ్మణ్యం నాయకత్వంలో నియమింపబడిన బి.సి. కమీషన్ వివరాలు సేకరించింది. నాకు తెలిసి బహుశా బి.సి.ల గురించి ఎంక్వయిరీ వేయించింది ఇది ఫస్ట్ టైమ్. గతంలో మురళీధరరావు కమీషన్, అనంతరాము కమీషన్‌లు బి.సి.ల గురించి ఎంక్వయిరీ చేశాయి. అయితే కేవలం బి.సి.ల గురించే రిటైర్డు హైకోర్టు జడ్జి చేత ఎంక్వయిరీ చేయించిన చరిత్ర మన రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వానికే దక్కింది. పరిపాలనా రంగంలో చూసినట్లయితే, ముస్లింల భాగస్వామ్యం ఎలా ఉందంటే, 320 మంది ఐఏఎస్‌లు ఉంటే, అందులో 8 మంది ముస్లిం సోదరులున్నారు. ఇదెంత షేమ్? అదే విధంగా 183 మంది ఐపిఎస్‌లుంటే, అందులో 5 మంది ముస్లింలు, ఇండియన్ ఫారెస్టు సర్వీసులో 133 మంది ఉంటే, అందులో ముగ్గురు ముస్లిం సోదరులు మాత్రమే. 294 మంది ఎమ్ఎల్ఏలుంటే, అందులో 11 మంది, 42 మంది ఎం.పి.లకు గాను కేవలం ఇద్దరు మాత్రమే ముస్లింలు ఉన్నారు. అయితే ఒక్క జెడ్‌పి ఛైర్మన్ కూడా లేరు. ఒక జిల్లాలో మాత్రమే ఒక వైస్ ఛైర్మన్ ఉన్నారు. జెడ్‌పిటిసి సభ్యులు 13, నల్గురు ఎంపిపి ఛైర్మన్లు, 259 మంది ఎంపిటిసి సభ్యులు ఉన్నారు. 217 మంది ముస్లిం సర్పంచులున్నారు. ఈ విధంగా నిర్ణయాలు చేసే ప్రతి చోట ముస్లిం సోదరుల పాత్ర, పార్టిసిపేషన్ చాలా negligible, చాలా బాధాకరమైన పరిస్థితి. కాబట్టి ముస్లిం సోదరులను ఈ పరిస్థితుల నుండి బయటపడేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇటువంటి విషయాల గురించి ఎంక్వయిరీలు చేస్తున్న కోర్టులు రకరకాలుగా ఆలోచిస్తాయి. కోర్టులు రకరకాల సందర్భాల్లో రకరకాలుగా interpret చేస్తుంటాయి. కోర్టు జడ్జిమెంట్లను, కోర్టుల యొక్క విజ్ఞతను నేను ప్రశ్నించడం లేదు కాని, రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం రాగానే బి.సి.లకు సంబంధించి రిజర్వేషన్ కల్పిస్తే, ఆ కేసులో రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలోని బెంచి బి.సి. కమీషన్‌ను కన్సల్ట్ చేసి, వారి అభిప్రాయాలను స్వీకరించడని చెప్పితే, హైకోర్టు ఆదేశం మేరకే బి.సి. కమీషన్ నేను ఇందాక చెప్పిన statistics సేకరించి, ముస్లిం సోదరులకు రిజర్వేషన్ ఇవ్వడం అవసరం, ఆ విధంగా రిజర్వేషన్ కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని చెప్పి బి.సి. కమీషన్ గుర్తు చేసింది. అదే విధంగా అయిదుగురు జడ్జీల బెంచ్ కూడా ముస్లిం సోదరులకు రిజర్వేషన్ కల్పించడం చాలా కరెక్టు, ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడంలో తప్పు లేదని చెప్పి, as a community whole, we can take into consideration in B.C. Quota అని చెప్పేసి చెప్పడం జరిగింది. ఆ తరువాత నిన్న అర్చనారెడ్డి కేసులో కూడా హైకోర్టు ఇంకొక view ప్రకటించింది. మత ప్రాతిపదిక మీద ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం మీద different opinion వచ్చింది. ఇద్దరు జడ్జీలు రాష్ట్ర ప్రభుత్వం యొక్క views ను సపోర్టు చేస్తే, మెజార్టీ జడ్జీలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఒక అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఈ రిజర్వేషన్ అన్నది ఒక్క మన రాష్ట్రంలోనే లేదు. కేరళలో 12 శాతం, కర్ణాటక రాష్ట్రంలో 8 శాతం, తమిళనాడులో 5.2 శాతం ముస్లిం సోదరులకు రిజర్వేషన్ కల్పించబడి,

కొనసాగుతున్నది. ఈ విధంగా రకరకాల దేశాల్లో, రకరకాల రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించబడుతుండగా, కేవలం మన రాష్ట్రంలోనే దానికి అభ్యంతరం పెట్టడం అవసరం లేదని గౌరవ సభ్యులందరికీ తెలియచేస్తున్నాను. అమెరికాలో అయితే affirmative action అంటారు, మన దేశంలో రిజర్వేషన్ అని అంటాము. ఈ రాష్ట్రంలో దళితులు, బలహీనవర్గాలు, ముస్లింలను, అన్ని వర్గాల ప్రజలు బాగుపడే విధంగా, వారిని మేయిన్‌స్ట్రీమ్‌లోకి తీసుకుని వచ్చినట్లయితే, మొత్తం సమాజం బాగుపడుతుంది. అలాంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఈ సమాజం బాగుపడుతుందని రాజశేఖర్‌రెడ్డిగారు ఆలోచించి, ముస్లిం సోదరుల కోసం కృషి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎన్.డి.ఏ. ప్రభుత్వ హయాంలో జస్టిస్ వెంకటాచలమయ్య నాయకత్వంలో Constitutional Review Committee ని వేశారు. ఆ రెవ్యూ కమిటీ ఏమి చెప్పిదంటే, ముస్లింలను బ్యాక్‌వర్డ్ క్లాసులో చేరిస్తే తప్పు లేదు, రిలీజియన్‌ను క్రైటేరియగా తీసుకుంటే తప్పు లేదు అని చెప్పింది. అదే విధంగా గతంలో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ ఇవ్వడంలో తప్పు లేదు అని చెప్పింది. దానినే మండల్ కమీషన్ కేసు అని మనం చెపుతాము. ఆ మండల్ కమీషన్ కేసులో కూడా జడ్జీలు మైనార్టీలకు రిలీజియన్ ప్రాతిపదిక మీద రిజర్వేషన్ ఇస్తే తప్పు లేదని చెప్పడం జరిగింది. ఆ విధంగా అనేక కేసుల్లో అనేక సందర్భాల్లో కోర్టులు రకరకాల జడ్జిమెంట్లు ఇచ్చాయి. ఆరు నెలల లోపల కమిటీ రిపోర్టు ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు, వీటన్నింటిని క్రైటేరియాగా తీసుకుని జస్టిస్ ధాళ్వా సుబ్రహ్మణ్యం నాయకత్వంలోని కమీషన్ బి.సి. కమీషన్ ఇచ్చిన రిపోర్టును తెప్పించుకుని,కూలంకషంగా పరిశీలించి, రిపోర్టును ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టు మేరకే రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి యాక్షన్ తీసుకుంది. ఆ యాక్షన్ మీద మన కోర్టులు రకరకాల
ఒపినీయన్లు ఇచ్చాయి. అయినప్పటికీ, దాదాపు మూడు రాష్ట్రాల్లో అమలు జరుపుతున్న రిజర్వేషన్‌ను మన రాష్ట్రంలో కూడా అమలుజరపాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దానిని తప్పకుండా సుప్రీంకోర్టు కూడా సమర్థిస్తుంది. ముస్లింలకు రిజర్వేషన్ వస్తుంది.

అధ్యక్షా, మీరంతా కూడా ఆలోచించాలి. రిలీజియన్ ప్రాతిపదికగా రిజర్వేషన్ వద్దని చెప్పి కోర్టులు రకరకాల ఒపీనియన్లు ఇచ్చాయి. మరి నేను అడుగుతున్నాను-- ఎస్సీల్లో దళిత క్రైస్తవులకు ఏ ప్రాతిపదిక మీద రిజర్వేషన్లు వర్తించవని కోర్టులు చెప్పాయి? కోర్టులను విమర్శించడం కాదు కాని, దళితులు హిందూ మతం తీసుకుంటే వారికి రిజర్వేషన్ ఉండదు. వారు బి.సి.-సి లు అవుతారు. అదే ముస్లిం మతం తీసుకుంటే ఓ.సి.లు అవుతారు. మరి దానిని ఏ ప్రాతిపదిక మీద తీసుకున్నట్లు? అది మత ప్రాతిపదిక మీద తీసుకున్నట్లు కాదా ! అందువల్ల కోర్టులు రకరకాల అభిప్రాయాలు చెపుతుంటాయి. రెండు నెలల క్రితం హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి బి.సి.లకు రిజర్వేషన్ ఉండటానికి వీల్లేదని చెప్పింది.

మ.12.30

కోర్టుల అభిప్రాయం తీసుకుని బి.సి.లకు రిజర్వేషన్ తీసేద్దామా? కోర్టులు ఇంటర్‌ప్రెటేషన్ చెప్పే సంస్థలు. పార్లమెంట్ మరియు లెజిస్లేటివ్ బాడీలు సమాజంయొక్క అవసరాన్ని గుర్తించి, సమాజంలోని బాధలను చూడగలగాలి. రిజర్వేషన్స్ 50% దాటకూడదని కోర్టులు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. అదేవిధంగా ఎక్స్‌ట్రార్డినరీ సిట్యుయేషన్స్‌లో 50% దాటవచ్చని చెప్పిన దాఖలాలు కూడా ఉన్నాయి. మండల్ కమిషన్ కేసు, ఇందిరాసహాని కేసు సమయంలో ఆవిధంగా చెప్పటం జరిగింది. ఇవనీ పరిగణనలోకి తీసుకుని రాష్ట్రప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్స్‌ను పెట్టటం జరిగింది.

దేవేందర్‌గౌడ్‌గారు ముస్లింలగురించి చాలా చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన పుట్టుస్వామి కమిషన్ 9 సంవత్సరాలు ఎగ్జామిన్ చేయటం జరిగింది. ఆరుసార్లు దానికి ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. ఏమైనా ఒక్క రిపోర్ట్ తెప్పించారా? అన్ని సంవత్సరాలు ఎంక్వైరీ చేయించి ఒక్క రిపోర్ట్ అయినా తెప్పించగలిగారా? ఎంత డబ్బు వృథాచేశారు? ఎన్.డి.ఎ. ప్రభుత్వం పోటాక్రింద వందలాది ముస్లిం సోదరులను కాల్చివేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి

వచ్చిన తరువాత ఎన్.డి.ఎ. చేసిన తప్పుడు నిర్ణయాలను సమీక్షించి పోటాను రద్దుచేయటం జరిగింది. ఆవిధంగా పేద ముస్లిం సోదరులను సోనియాగాంధీగారు ఆదుకోవటం జరిగింది.

గత ఎన్నికల్లో ఎంతమంది ముస్లిం సోదరులకు టి.డి.పి.వారు టికెట్స్ ఇచ్చారో ఒక్కసారి ఆలోచించండి, ఆత్మపరిశీలన చేసుకోండి. రాజశేఖరరెడ్డిగారు 5% కమిట్ అయ్యారు. మీరూ ఆశీర్వదించండి. ముస్లిం సోదరుల కోసం, రాజశేఖరరెడ్డిగారి నిర్ణయం కోసం, ఆయన నాయకత్వంక్రింద ముస్లింలను సపోర్ట్ చేద్దాము. ఆవిధంగా చేయటానికి ముందుకురావాలి. ప్రభుత్వంయొక్క మంచి ఆలోచనలను నీరుకార్చటం మంచిది కాదని తెలుగుదేశం గౌరవసభ్యులందరికీ తెలియచేస్తున్నాను.

మొన్న మునిసిపల్ ఎన్నికల్లో ఏమి జరిగింది? ఆ సందర్భంగా గౌరవ చంద్రబాబునాయుడుగారు మా మంగళగిరికి వచ్చారు. అక్కడకు వచ్చి ఎట్టి పరిస్థితుల్లో బి.జె.పి.తో పొత్తు పెట్టుకోనని, ముస్లిం సోదరులతోనే ఉంటానని అన్నారు. అంత అవసరం ఏమిటి? అంతగా మాట్లాడాల్సిన అవసరం లేదు. రాజశేఖరరెడ్డిగారు అటువంటి మాటలు మాట్లాడలేదు. ముస్లిం సోదరులు ఈ రాష్ట్రంలో వెనుకబడి ఉన్నారు, వారు చాలా అవస్థలుపడుతున్నారు, వారికి 5% రిజర్వేషన్ ఇస్తామని కమిట్టై ఆవిధంగా రాజశేఖరరెడ్డిగారు ముందుకువచ్చారు. వారిని మనందరం బలపరచాలి. మునిసిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో 21 మంది ముస్లింలకు రాజశేఖరరెడ్డిగారు అవకాశం ఇవ్వటం జరిగింది. వారు చాలా అడ్వాన్స్ అవుతున్నారు. అనేకమంది మెడికల్, ఇంజనీరింగ్ కాలేజ్‌లలో సీట్లు సంపాదించగలుగుతున్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ సాగిస్తూ ముందుకువెళుతున్నారు. వారిలో వెనుకబాటుతనంపోగొట్టి తాము కూడా మిగిలినవారితో సమానులే అనేవిధమైన భావన వారిలో కల్గించేవిధంగా సోనియాగాంధీగారి నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం, రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలోని రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నాయి. ఈ ఆలోచనలను, విధానాలను మనందరం బలపరచాలి.

ఈనాడు 200 మెడికల్‌సీట్లు ఇచ్చాము. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.వలన 4,000 ఇంజనీరింగ్ సీట్లు వారికి దక్కాయి. ఎంత అద్భుతం. ముస్లిం సోదరులలో రిక్షా త్రొక్కుకునేవారి పిల్లలు కూడా మెడిసిన్ చదుకుంటున్నారంటే అది రాజశేఖరరెడ్డిగారి చలువేనని తెలియచేస్తున్నాను. అదే రాజశేఖరరెడ్డిగారి అభిలాష . అందుకే గౌరవసభ్యులందరినీ కోరుతున్నాను. ఈ సభద్వారా మొత్తం దేశాన్ని, రాష్ట్రాన్ని కోరుతున్నాను. నానా అవస్థలు పడుతున్న ముస్లింలను, దళితవర్గాలను ఆదుకుంటున్న రాజశేఖరరెడ్డిగారి నాయకత్వాన్ని మనందరం బలపరచాలి. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ముస్లింల వెల్ఫేర్ కోసం అనేక స్కీమ్స్ అమలుచేయటం జరుగుతోంది. 1996-97లో కేవలం వారికి రూ.4 కోట్ల బడ్జెట్ మాత్రమే ఉండేది. నేడు 2005-06లో రూ.49 కోట్లు బడ్జెట్ కేటాయించటం జరిగింది. ఇటువంటి విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, వారి వెనుకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ముస్లింలకు మాట ఇవ్వటం జరిగింది. ఆ ఇచ్చిన మాటకు కట్టుబడి వారిని వెనుకబాటుతనంనుండి బయటకు తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారు. అటువంటి రాజశేఖరరెడ్డిగారిని అపర అంబేద్కర్‌తో పోలుస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

•శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి: అధ్యక్షా, ఈ ముస్లిం రిజర్వేషన్స్‌కు వ్యతిరేకంగా కోర్టులనుండి వచ్చిన తీర్పుకు సంబంధించి కోర్టులను తప్పుపట్టాల్సిన అవసరం లేదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. కోర్టులు ఎప్పుడూ కూడా రాజ్యాంగంలో, చట్టంలో ఉన్నవాటికి వ్యాఖ్యానాలు చేస్తుంటాయి. ఈ సభలో ముస్లిం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఒక్క కిషన్‌రెడ్డి తప్ప అన్ని పార్టీలవారు బలపరచారు. లొసుగులు లేకుండా ప్రవేశపెడితే బాగుంటుందని టి.డి.పి. మిత్రులు సలహా ఇచ్చారు. వెనుకబడిన, అణగారిన ముస్లిం సోదరులకు బి.సి. రిజర్వేషన్ కల్పించాలని 99% అన్ని పార్టీలు ఏకాభిప్రాయాన్ని

• An asterisk before the name indicates confirmation by the Member.

వ్యక్తంచేయటం జరిగింది. కోర్టులు ఏదైనా తప్పుపట్టినప్పుడు, రాజ్యాంగస్ఫూర్తికి అనుగుణంగా లేదని వ్యాఖ్యానించినప్పుడు ఇదివరకు అనేక సందర్భాలలో అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని ఈనాటి అవసరాలరీత్యా మార్చుకున్నాము, సవరించుకున్నాము. సుప్రీంకోర్టులో వ్యాజ్యాన్ని నడపటానికి సీనియర్ అడ్వకేట్స్‌ను రాష్ట్రప్రభుత్వం నియమించినట్లుగా తెలియవచ్చింది. ఒకవేళ సుప్రీంకోర్టు కూడా ఈ బిల్లును కొట్టివేస్తే అప్పుడు రాజ్యాంగాన్ని సవరించైనా సరే ముస్లింలకు 5% రిజర్వేషన్ ఖచ్చితంగా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని టి.ఆర్.ఎస్. తరఫునుండి కోరుతున్నాను. ఇంజనీరింగ్ లేక ఇతర వృత్తిపరమైన కోర్సులలో ఈ క్వోటాక్రింద ప్రవేశం పొందినవారి ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటుచేయాలి. ఈ చట్టం మరల అమలయ్యేంతవరకు వారి ప్రయోజనాలను కాపాడాలి. ఈ 5% రిజర్వేషన్ ముస్లింలలో క్రిమిలేయర్‌పైన ఉండేవారికి దక్కకుండా చేయటానికి అవసరమైన ఏర్పాట్లుచేస్తే బాగుంటుంది. ముస్లిం సమాజంలో ఇప్పటికే ఒక స్థాయికి ఎదిగినవారికి ఈ రిజర్వేషన్ సౌకర్యం కల్గించకుండా అణగారిన వారికి మాత్రమే ఇది చెందేట్లుగా దాంట్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయాలి. ముస్లింలను బి.సి.లక్రింద చేర్చి వారికి 5% రిజర్వేషన్ ఇచ్చినంత మాత్రాన సరిపోదు. ఏమేరకు బి.సి. రిజర్వేషన్ పెంచారో ఆ మేరకు బి.సి. సంక్షేమానికి నిధులను, బడ్జెట్‌ను కేటాయించినప్పుడే దీనికి సార్ధకత ఉంటుంది. ముస్లిం రిజర్వేషన్‌కు 99% మనందరం అంగీకరించాము, దానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నాము.

కం.

మ 12.40

ఇప్పటికీ కట్టుబడి ఉన్నాము. చట్టంలో ఉన్న లొసుగులను సరిదిద్దడానికి పాటుపడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వం కుడా ఆ దిశగా ప్రయత్నిస్తూ ఉంది. ఇది సక్సెస్ కావాలని కోరుతున్నాను. అన్ని పార్టీల వారు ఉన్నారు. అవసరం అయితే రాజ్యాంగం ద్వారా పార్లమెంటులో కుడా సవరణ చేయడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ముస్లింల సంక్షేమానికి సంబంధించిన విషయానికి వస్తే ముస్లిం సంక్షేమం అన్నది వారి యొక్క సామాజిక ఆర్థిక స్థితి చాలా దయనీయమైనది అని అందరికీ తెలుసు. దీనిలో భిన్నాభిప్రాయం లేదు. పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు ఉన్నారా, పెద్ద పెద్ద ఉద్యోగాలలో ఉన్నారా? లేదా ఇంకా వేరే క్షేత్రంలో అగ్ర భాగంలో ఉన్నారా అని చూస్తే ఎక్కడా లైటు వేసి చూసినా కనపడరు. ఒక సామెత ఉంది. కత్తి పడితే ఖాన్ సాబ్. చిప్ప పడితే ఫకీర్ సాబ్. అక్కాడా సాబే. ఇక్కడైనా సాబే. అక్కడైనా సాబే. మొత్తానికి సాబే. చాలా దయనీయమైన పరిస్థితి ఉంది. కాబట్టి ఈ సంక్షేమం గురించి వారిలో ఉన్న పేదరికం పోగొట్టడానికి ఉద్యోగాలలో వారి యొక్క స్థానాన్ని పెంచటానికి నేను ఈ సభలో చెబుతున్నాను.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు హైదరాబాదు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలలో ముస్లిమ్ పర్సెంటేజ్ 22 పైన ఉండేది. కానీ ఇవ్వాళ సమైక్య రాష్ట్రంలో ముస్లిం శాతం ఎంతో పడిపోయింది. ఈ నష్టాన్ని అధిగమించడం ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో జరుగుతుంది తప్ప సమైక్య రాష్ట్రంలో జరగదు అని చాలా స్పష్టంగా తెలుస్తున్నది. 50 సంవత్సరాల చరిత్ర చెబుతున్నది. అంకెలు చెబుతున్నాయి. విద్యా విషయంలో ప్రభుత్వం ఇచ్చిన ఈ నోట్‌లో ఒక విషయం ఏముందంటే ముస్లింల జనాభా ఆంధ్ర ప్రదేశ్‌లో 82.36 లక్షలుగా ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అయితే ఉన్న జనాభాలో ఎంతమంది విద్యావేత్తలు కావడం జరిగిందో అద్దం పట్టి చూసినట్లు కనపడుతోంది. ఖామేజబాన్ అనే మాసపత్రిక 10 వేలు అచ్చు వేస్తున్నది. 82 లక్షల మంది ఉన్న జనాభాకు ఈ పత్రిక ముద్రించేది 10 వేలు అంటే విద్య విషయంలో ఎంత అట్టడుగున ఉన్నారో, ఎంత వెనుకబడిపోయి ఉన్నారో స్పష్టంగా మన ముందు గోచరిస్తున్నది.

అదే విధంగా ఉపాధి రంగంలో కూడా కేవలం ప్రభుత్వ ఉద్యోగాలలో ఇతర పారిశ్రామిక రంగంలో కూడా వారు చాలా వెనుకబడి ఉన్నారు. దీనకి కారణం పేదరికం, విద్య లేకపోవడం, పెట్టుబడి లేకపోవడం, ఆర్థిక బలం లేకపోవడం. ఈ రంగాలలో

మరింత కృషి చేయవలసిన అవసరం, వారి సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించవలసిన అవసరం ఉందని మనకు ఈ సందర్భంలో చెప్పకనే చెబుతున్నది. ముఖ్యంగా ఉర్దూ భాష అభివృద్ధికి ఉర్దూ పాఠశాలలు సరిపడినన్ని లేవు. నా కాన్‌స్టిట్యుయన్సీలో హన్మకొండలో ఎక్కువ ముస్లింలు ఉన్నారు. వారి జనాభాకు తగిన విధంగా పాఠశాలలు లేవు. విద్యా సౌకర్యాలు లేవు. టీచర్స్ లేరు. వారి రీజన్స్ వారు చెబుతున్నారు. ప్రభుత్వ అధారిటీలో ఏవైతే లోపాలు ఉన్నాయో వాటిని సరిదిద్దాలని ఈ సందర్భంలో కోరుతున్నాను. కేవలం ప్రభుత్వమే అని కాకుండా ఇతర సామాజిక సంస్థలు ముఖ్యంగా ముస్లింలలో ఉండే సేవా సామాజిక సంస్థలు కూడా ఈ విషయంలో ముందుకు వచ్చి వీరి యొక్క అభివృద్ధికి, నవచైతన్యాన్ని కలిగించవలసిన అవసరం ఉంది. వారిలో అవేర్‌నెస్ తీసుకు రావాలంటే ప్రభుత్వమే చేయాలి. ప్రభుత్వం మీద బాధ్యత ఉంది కానీ కేవలం ప్రభుత్వమే చేయాలి అనుకోకుండా ఇక్కడ ఉండే అందరి మీదా బాధ్యత ఉంది. అలాగే సామాజిక సంస్థల మీద కూడా ఉంది. రెండవ విషయం. ముస్లింలలో పేదరికం అన్నది విద్య లేకపోవడం ఇంకా అనేక కారణాలతోబాటు చారిత్రక కారణాలతోబాటు ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురికావడం జరిగింది. గత 50 సంవత్సరాల నుంచీ, గత వందల సంవత్సరాల నుంచీ మనం చరిత్రలోకి పోయి చూస్తే ప్రపంచం అంతా సైన్స్ టెక్నాలజీ మారుతున్నది. మానవ మేధస్సు మారినప్పుడు అభివృద్ధి పథంలోకి ముందుకు పోతున్నాము. అధునాతన అభ్యుదయ భావాలు అలవాటు చేసుకోవాలి. ముస్లిం సమాజంలో అది ఎందుకో కొరవడి ఉంది. ఇంకా ఏదో ఏదో వారికి అడ్డం వస్తున్నది. వీటికి తోడు మత ఛాందస వాదాలు ఉన్నాయి. హిందూ మతంలో చాలా మత ఛాందసం ఉంది. అంటరాని తనం ఉంది. అంటరానితనమే కాకుండా మత మౌఢ్యాలు, దురాచారాలు అనేకం హిందూ సమాజంలో ఉన్నాయి. కానీ హిందూ సమాజం మడికట్టుకుని కూర్చోలేదు. మత మౌఢ్యాల నుంచి, దురాచారాల నుంచి సమాజాన్ని రక్షించడం కొరకు అనేకమంది సంస్కర్తలు హిందూ సమాజం నుంచీ బయటకు వచ్చారు. దయానంద సరస్వతి, గౌతమబుద్ధుడు, రామదాసు, నారాయణ్ గురు, కందుకూరి వీరేశ లింగం పంతులు ఇలాంటి వారు అందరూ కూడా ఈ దురాచారం నుంచీ మత మౌఢ్యాల నుంచి బయటపడవేయడానికి ప్రయత్నం చేశారు. అందుకని ప్రభుత్వమే కాకుండా ఆ సమాజం నుంచి సంస్కర్తలు పుట్టుకు వచ్చారు. వారికి చేయూతనిచ్చారు. సంతోషించవలసిన పరిణామం ఏమంటే దేశంలో ముస్లిం సమాజంలో కూడా అభ్యదయ భావాలు కలిగిన ముస్లిం సోదరులు చాలామంది వస్తున్నారు. పెరిగిన మానవ మేధస్సు, పెరిగిన సైన్స్ టెక్నాలజీ మానవ ఉపయోగంలోకి తీసుకు రావాలని, మతం యొక్క సెంటిమెంట్సు అడ్డం పెట్టుకుని సమాజాన్ని దూరం చేసుకోవద్దని అభ్యుదయ భావాలు కలిగిన ముస్లింలు చాలామంది ముందుకు వస్తున్నారు. పేదరికానికి కారణం బహు భార్యాత్వం ఒకటి. అధిక సంతానం కూడా ఉంది. అది చెప్పడానికి ఎందుకో వెనుకాడతారు. అధిక సంతానాన్ని అరికట్టాలని, కుటుంబ నియంత్రణ పాటించాలని మనం స్పష్టంగా చెబుతున్నాము. కానీ మనం ఆ వర్గాలలో ఎందుకు చెప్పలేకపోతున్నాము. ఏమి అడ్డం వస్తున్నది? ముస్లింలదు వోటు బ్యాంక్ కోసం చూస్తున్నామా? తోటి మానవులుగా, సమాజంలో ఒక అవిభాజ్యమైన అంగంగా భావిస్తున్నామా? లేక కేవలం వోటు బ్యాంకుగా భావిస్తున్నామా లేక వారిని తోటి పౌరులుగా, భారత మాత బిడ్డలుగావారు ఈ సమాజంలో విడదీయరాని అంగమే అన్న భావన మనకు ఉంటే ఫర్వాలేదు. ఓ పక్క చెడు ఉన్నది. కొంత మౌఢ్యం ఉంది. వాటి నుంచి మనం బయట పడాలి. ఈ దేశంలో స్వతంత్రం వచ్చిన తరువాత మొట్టమొదట పార్లమెంటులో నెహ్రూ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, బాబూ రాజేంద్ర ప్రసాద్ గారు రాష్ట్రపతిగా ఉన్నప్పుడు హిందూ కోడ్ బిల్ తీసుకు వచ్చారు. అంతకు ముందు హిందూకోడ్ బిల్ లేదు. హిందూ వివాహ చట్టానికి కాని ఇతర చట్టాలకు కానీ అనేక మార్పులు తెచ్చారు. ఆనాటి హిందూ సమాజం దానిని అంగీకరించింది. పార్టీలు ఏమైనా, సిద్ధాంతాలు ఏమైనా అందరూ దానిని అంగీకరించారు. ఈ రోజు ఆ పరిస్థితి ఈ సోదరులకు ఎందుకు కలిగించకూడదు? ప్రపంచంలో అనేక దేశాలలో ముస్లింలలో అభ్యుదయ భావాలు కలిగిన వారు, ప్రగతి కాముకులు ముందుకు వస్తున్నారు. దానిని మనం ఎంకరేజ్ చేయాలి. కేవలం ప్రభుత్వమే కాకుండా మనం కూడా జన జాగృతిని చేయవలసిన అవసరం ఉంది. కొన్ని సెంటిమెంట్స్ ఉంటాయి. సెంటిమెంట్స్‌తో వస్తున్న నష్టాన్ని అరికట్టడానికి వాటిని మనం విడగొట్టడానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా మైనారిటీలకు ప్రభుత్వం కొన్ని రాయితీలు కలిగించాలి. మైనారిటీలకు విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ కాలేజీలు, బిఇడి కాలేజీలు కానీ వారికి పర్మిషన్స్ ఇచ్చాము. వారు మైనారిటీ పేరు మీద

తీసుకుంటున్నారు. కానీ అడ్మిషన్స్ పేద ముస్లింలకు ఇవ్వడం లేదు. డబ్బు ఉన్న ముస్లిమేతరులకు అందుతున్నాయి. అనేక మైనారిటీ కాలేజీలు నడుస్తున్నాయి. వారు సీట్లు అమ్ముకుంటున్నది నిజమా, కాదా?

ను.12.50

హైదరాబాదులో పేరుకు ముస్లిం మైనారిటీ కళాశాలలు వున్నాయి. ముస్లిమ్స్ సముద్ధరణ కొరకు ప్రభుత్వం దగ్గర పర్మిషన్ తీసుకొని , డబ్బు లేని పేద ముస్లిమ్స్‌కు, మైనారిటీస్‌కు సీట్స్ యివ్వకుండా డబ్బు వున్న అగ్ర వర్ణాలకు సీట్లను అమ్ముకుంటున్న ఉదాహరణలు ఎన్ని లేవు? వీటిని మనం చూస్తూ వూరుకుందామా, అరికడదామా? తాము ముస్లిమ్స్ ప్రతినిధులం అంటున్న వారు ఆలోచించవలసిన అవసరం వుంది. కేవలం వారిని ఓటు బ్యాంకుగా మలచుకోవడం కాదు. ఇక్కడున్న ముస్లిం సోదరులలో అభ్యుదయ వాదులు, ప్రగతి కాముకులు వున్నారు. వారంతా ముందుకు రావాలి. కేవలం ప్రభుత్వం మీద బాధ్యత పెట్టడం కాకుండా మనం కూడా చేయాలి. సమాజం బాధ్యత వహించడమే కాకుండా యట్ ది సేమ్ టైమ్ బిల్‌లో లొసుగులు లేకుండా చూడాలి. పోయినసారి బిల్‌ను ప్రవేశపెట్టడంలో ఏవయితే లొసుగులు దొర్లాయో ఆ లొసుగులు మరలా దొర్లకుండా పకడ్బందీగా దాన్ని అమలుచేయడానికి అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసి అయినా సరే ముస్లిమ్ రిజర్వేషన్ చట్టాన్ని యథాతథంగా పరిరక్షించి ఆ వర్గానికి యిచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని మా పార్టీ తరఫున కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, సమయం పరిగెడుతూ వుంది. చివరిలో వాయిదా వేస్తారు. నేను ఉపన్యాసం చెప్పడం లేదు. గవర్నమెంట్ స్పెసిఫిక్‌గా ఆన్సర్ యివ్వవలసిన అవసరం వుంది. ఇదే సభలో ముస్లిమ్స్ రిజర్వేషన్స్ పైన గతంలో చర్చించాము. గవర్నమెంట్ ఒకసారి ఆర్డినెన్స్ చేసినా అది స్ట్రక్ డౌన్ అయింది. ఆ తరువాత మరలా ఆర్డినెన్స్ యిచ్చింది. దానిపై హైకోర్టులో ఆర్గ్యుమెంట్స్ జరుగుతున్న సమయంలోనే , మన ఆర్గ్యుమెంట్స్ వీక్‌గా వున్నట్లుగా పేపర్లలో వచ్చింది. హైకోర్ట్ ఫుల్ బెంచ్ అడిగిన ప్రశ్నలకు కొన్నింటికి సమాధానం యివ్వలేకపోయినాము. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌కు భిన్నంగా 51 శాతం రిజర్వేషన్స్‌కు పోతున్నారు కదా అంటే మన గవర్నమెంట్ తరపున అడ్వకేట్ జనరల్ కోర్టు వారికి చెప్పారు ' జడ్జ్ గారు కావాలంటే ఒక్క శాతం తగ్గించుకుంటాము' అని. దీన్ని బట్టి మన ఆర్గ్యుమెంట్స్ పకడ్బందీగా లేవని అర్థం అయింది. చట్టం చేసేటప్పుడు ఈ జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేకపోయినారు? ఆర్డినెన్స్‌ను యథాతథంగా యాక్ట్‌లో పెట్టడం వల్ల, ఆర్డినెన్స్‌ను స్ట్రక్‌డౌన్ చేయడమే కాకుండా యాక్ట్‌ను కూడా స్ట్రక్‌డౌన్ చేశారు. వరప్రసాద్ గారు ముఖ్యమంత్రిని బలపరుస్తూ పొగిడారు. మేము పొగుడుతాము. చిత్తశుద్ధి వుందా, లేదా అనేది పాయింట్ కాదు. నెట్ రిజల్ట్ ఏమిటి? హైకోర్టు స్ట్రక్‌డౌన్ చేసిన తరువాత నాలుగు వారాలు గడువు యిచ్చింది. నిన్నటితో ఆ గడువు అయిపోయింది. ఈ గడువును పెంచవలసిందిగా లాస్ట్‌లో గ వర్నమెంట్‌ను అడిగామని నోట్‌లో యిచ్చారు. హైకోర్టు 9 వ తేదీన విచారించవలసి వున్నది. విచారించేటప్పుడు పర్మిషన్ యివ్వవచ్చు, యివ్వకపోవచ్చు. నాలుగు వారాల గడువులో సుప్రీంకోర్టులో అప్పీలు చేయలేకపోయినాము. బిసి (ఇ ) కేటగిరీ క్రింద కొందరు విద్యార్థులు రకరకాల కోర్సులలో చేరారు. వీరికి ఆన్సర్ ఎవరు చెప్పాలి? గౌరవ ముఖ్యమంత్రిగారికి చిత్తశుద్ధి లేదని నేను అనడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారికి చిత్తశుద్ధి వుంది కాబట్టే ఒక ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆచరణలో విఫలం అవుతున్నాము. ఆంధ్ర రాష్ట్రంలో పుట్టడమే మా దురదృష్టమా? కర్నాటక, కేరళ, తమిళనాడులలో ముస్లిమ్స్‌కు రిజర్వేషన్ వుంది. వీరంతా ముస్లిమ్స్‌కు రిజర్వేషన్స్‌ను అమలుజరపగలుగుతున్నారు. కానీ ఆంధ్ర రాష్ట్రంలో అది నిలబడదు. ఇది చేయడంలో లోపమా? చట్టానికి అన్వయించడంలో లోపమా? హైకోర్ట్ జడ్జెస్ స్పెషల్‌గా తయారై ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్నారా? లోపం ఎక్కడ వుందనే దానికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ఇక్కడ మొట్టమొదటి సారిగా రిలీజియన్ ప్రాతిపదికగా రిజర్వేషన్స్ యివ్వాలా లేదా అనే ప్రశ్న ముందుకు వస్తే హైకోర్టు యివ్వవచ్చునని చెప్పింది. అయితే సోషల్‌గా, ఎకనమిక్‌గా ,

ఎడ్యుకేషనల్‌గా వీరు బ్యాక్‌వార్డ్ అని ఋజువు చేయవలసిందిగా వారు కోరారు. ఋజువు చేయడానికి ఏమిటి అభ్యంతరం ? యన్‌యస్‌యస్ రిపోర్టే ఆధారమా? మనం స్వంతంగా లెక్కించడానికి మనకు మెకానిజం లేదా? గవర్నమెంట్ అడ్మినిస్ట్రేషన్ 15 రోజుల్లో లేదా నెల రోజుల్లో కావలసిన సమాచారం సేకరించలేదా? మైనారిటీస్‌కు సంబంధించిన వ్యవహారం బిసి కమిషన్ పని. బిసి కమిషన్ చేయాలి అంటే బిసి కమిషన్‌కు వున్న యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి? వారి మెకానిజం ఏమిటి? నా దగ్గర బిసి కమిషన్ రిపోర్టు వుంది. బిసి కమిషన్ రిపోర్ట్ కష్టసాధ్యమైన పదజాలంతో ఒక ఫిలాసఫికల్ అర్గ్యూమెంట్‌ను ప్రొడ్యూస్ చేసింది తప్ప , యన్‌యస్‌యస్ స్టాటిస్టిక్స్ తప్ప మరేమీ లేదు. రాష్ట్రానికి సంబంధించిన స్టాటిస్టిక్స్ మనం ప్రొడ్యూస్ చేయలేకపోయినాము. ఆరు మాసాల్లో రిపోర్టు యివ్వండని హైకోర్ట్ స్పెసిఫిక్‌గా గతంలో చెప్పింది. ఆరు మాసాలు సరిపోకపోతే మరొక ఆరు మాసాలు కావాలని టైమ్ తీసుకొని అయినా సరే అన్ని వివరాలతో ఎందుకు రిపోర్టు సమర్పించలేకపోయినారు? మునిసిపల్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి తొందరపాటుతో వెళ్లారా? నేను ఆరోపణలు చేయాలని చేయడం లేదు. ప్రజల్లో అనుమానాలు వున్నాయి. వాటిని నివారించవలసిన అవసరం వుంది. మీరు తాత్కాలిక ప్రయోజనాలు పొంది వుండవచ్చు. రిజర్వేషన్స్‌ను నిలబెట్టకపోతే, ఈ కోటా క్రింద సీట్లు పొందిన వారికి అన్యాయం జరుగుతే చరిత్ర క్షమించదనే విషయం చెప్పదలచుకున్నాను. 1994లో యిట్లాగే జరిగింది. 1994లో జరిగిన దానినుండి ఎందుకు గుణపాఠం నేర్చుకోలేకపోయినాము? 2004లో జరిగిన దాని నుండి ఎందుకు గుణపాఠం నేర్చుకోలేకపోయినాము? కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో చేసిన విధంగా ఈ రాష్ట్రంలో కూడా చేయాలనే ఆలోచన ఎందుకు ఈ ప్రభుత్వానికి రాలేదు? కొత్త ప్రయోగాలు మా మీద చేసి ఎందుకు మాకు ప్రతిసారి అందని ద్రాక్షపండ్లు చూపుతారు? రిజర్వేషన్స్ మాకు అందని ద్రాక్ష పండ్లు అయినాయి. రిజర్వేషన్ తీయగా వుంటుంది, మాకు అందదు. నేను ప్రభుత్వాన్ని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మీరు ఎందుకు సుప్రీంకోర్టులో ఫైల్ చేయలేకపోయినారు? ఎప్పుడు ఫైల్ చేస్తారు? హైకోర్టు రేపు 9వ తేదీనాడు టైమ్ యివ్వకపోతే ఏమి చేయబోతున్నారు ? ఆల్‌రెడీ బిసి (ఇ) క్రింద చేరిన విద్యార్థుల భవిష్యత్తు గురించి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? వారి భవిష్యత్తుకు ఏవిధంగా భద్రత కల్పించబోతున్నారని నేను స్పెసిఫిక్‌గా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మరొక కొత్త ప్రశ్న తలెత్తింది. హైకోర్టు జడ్జిమెంట్‌లో ఆదం ఈవ్ కాలం నాటి సంగతులు చెబుతున్నారు. ఆదం ఈవ్ కాలం నాటి క్యాస్ట్ సిస్టమ్ గురించి వ్రాశారు. 58 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం ఏ తరగతి ప్రజలు పరిపూర్ణంగా వృద్ధి చెందారు? ఎవరు వెనుకబడిపోతున్నారు? వెనుకబడిన ప్రజలకు సామాజిక న్యాయం యివ్వాలా, వద్దా? ఈ బాధ్యత ప్రభుత్వానిదా, హైకోర్టుదా అనే విషయం అర్థం కావడం లేదు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం – ఒక్క కిషన్‌రెడ్డి తప్ప, ఆయన కూడా పార్టీ పరంగా కాకుండా వ్యక్తిగతంగా మాట్లాడితే అనుకూలంగానే మాట్లాడతారని అనుకుంటున్నాను – దాదాపు ఏకగ్రీవంగా సభ ద్వారా నిర్ణయించిన దాన్ని టెక్నికల్ గ్రౌండ్ మీద కొట్టివేయడం మొదలుపెడితే మనం ఎక్కడికి పోవాలి? దీన్ని ఎలా కాపాడుకోవాలి? సామాజిక న్యాయం ఎలా ఒనగూడుతుంది? బిసి కమిషన్ చెప్పిన దాన్ని హైకోర్టు ఒప్పుకోవడం లేదు. ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. దీన్ని సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం, పార్లమెంట్ ద్వారా రాజ్యాంగసవరణ చేయవలసిన అవసరం వుంది. రాజశేఖర రెడ్డి గారి మీద పూర్తి బాధ్యత వుంది. రాజశేఖరరెడ్డి గారు అధికారానికి వచ్చిన తరువాత చిత్తశుద్ధితో కృషి జరుగుతోంది. ఇంతకాలం చేయలేదు కనుక యిప్పుడైనా చేయాలి. ఆచరణలో ఏమిటి మా పరిస్థితి? ఈ రిజర్వేషన్స్‌కు సంబంధించి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ఎట్లా మమ్ములను కాపాడతారు? ముస్లిమ్స్ బ్యాక్‌వార్డ్‌నెస్ గురించి మాట్లాడదాము. ఏ కమ్యూనిటీలో అయినా తెలిసి, తెలిసి 70 సంవత్సరాలు పైబడిన వృద్ధునికి తమ ఆడపిల్లలను యిచ్చుకునే దుస్థితి వుందా అంటే అది ముస్లిమ్స్‌లో వుంది. ఓల్డ్ సిటీలోని ముస్లిమ్స్‌లో ఈ దౌర్భాగ్య పరిస్థితి వుంది. ఇంతకంటే తార్కాణం ఏమయినా కావాలా? చైల్డ్ లేబర్‌లో 45 శాతం ముస్లిమ్స్ అని హైకోర్ట్ చెబుతోంది. దొరల బిడ్డలు హైకోర్టులో కూర్చొని దేశాన్ని శాసించాలా? ప్రజలతో ప్రత్యక్ష సంబంధం లేని హైకోర్టు ప్రభుత్వ ఫంక్షనింగ్‌లో జోక్యం చేసుకోవలసిన అవసరం ఏర్పడుతోందని చెబుతున్నాను . గవర్నమెంట్‌కు బాధ్యత వుంది. గవర్నమెంట్ జవాబు చెప్పాలి. ముస్లిమ్ రిజర్వేషన్స్‌ను నిలబెట్టాలి. ఇప్పటికీ ముస్లిమ్ ప్రజలు ముఖ్యమంత్రిగారి మాటలను విశ్వసిస్తున్నారు. ఇప్పుడు వారు డోల్‌డ్రమ్స్‌లో వున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టడం కోసం ఏమి చర్యలు తీసుకుంటారో సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. మైనారిటీస్‌లో నెలకొన్న గందరగోళాన్ని నిర్మూలించడం కోసం రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

మ.1.00

ఇకపోతే అధ్యక్షా, మిగతా అంశాలకు సంబంధించి మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్‌గారు నోటు ఇచ్చారు. ఈ నోటు కొత్తదేమి కాదు. మీరు కనుక వరుసగా అయిదారు నోట్లు చూస్తే, ఈ నోటు రిపీటెడ్ అని తెలుస్తుంది. దీంట్లో కామాలు, ఫుల్‌స్టాపులు మారి ఉంటాయి తప్ప వేరే ఏమి లేదు . ఆ పద్ధతిలో నోటు ఇస్తే ఏమి లాభం? అటువంటి నోటు ఆధారంగా శాసనసభలో ఏమి చర్చ జరుగుతుంది? అందులో మీరు చేస్తున్న స్కీమ్‌ల గురించే ఉంది తప్ప, మీరు ఏమి చేయబోతున్నారు, ఏయే స్కీమ్‌ల ద్వారా ఈ రాష్ట్రానికి ఏయో ప్రయోజనం వచ్చాయి అనే దాని గురించి లేదు. బడ్జెట్ కేటాయింపుల గురించి నోటులో చెప్పారు. అందులో 1996-97, 2005-06 సంవత్సరాల గురించే చెప్పారు. ఎందుకు 2003-04 సంవత్సరం గురించి చెప్పరు సార్? 2003-04 సంవత్సరం ఫిగర్స్ చెప్పండి. ఎంత అలొకేట్ చేశారు, ఎంత ఖర్చు పెట్టారు? దాని నుండి పెరగాలి మీ గవర్నమెంట్ వచ్చిన తరువాత. దాని నుండి పెరగకుండా మాటలు చెప్పితే ఏమి లాభం? మనస్సంతా మా మీద అభిమానం ఉంది తప్ప, డబ్బులు ఇవ్వరు, ఖర్చు పెట్టరు. కేవలం మాటలు ఎవరికి కావాలి అధ్యక్షా? సానుభూతి మాటలు తప్ప ఆచరణలో ఏమి చేయడం లేదు.

ఈ రోజు గౌ.ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాము. చాలా సందర్భాల్లో రిపీటెడ్‌గా చెపుతూ వస్తున్నాము- మైనార్టీ వెల్ఫేర్ పట్ల మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీరు బడ్జెట్ అలొకేషన్ పెంచండి. బడ్జెట్ అలొకేషన్ పెంచకుండా మైనార్టీల సంక్షేమం ఆచరణలో సాధ్యం కాదు.

విద్యాపరంగా ముస్లింల్లో బ్యాక్‌వర్డ్‌నెస్ ఉందా లేదా చెప్పడానికి ఒక్క ఉదాహరణ చాలు. ఈనాడు రాష్ట్రంలోని 13 జిల్లాలో ఉర్దూను రెండవ అధికార భాషగా అమలుచేస్తామన్నారు. నేను మిగతా జిల్లాల గురించి పోను, ఈ 13 జిల్లాల గురించే చెపుతాను. ఈ జిల్లాల్లో ఉర్దూ భాష అమలు ఏ విధంగా జరుగుతున్నది, ఉర్దూ మాట్లాడే వారు ఎంత మంది ఉన్నారు, వారికి తగినన్ని ఉర్దూ స్కూళ్లు ఉన్నాయా, ఉర్దూ టీచర్లు ఉన్నారా అని ఒక్కనాడైనా ఎవరైనా పరిశీలించారా? మేము కింద నుండి మొత్తుకుంటున్నాము-అయ్యా, ఉర్దూ స్కూళ్లు లేవు, స్కూళ్లు పెట్టండి, యు.పి. స్కూళ్లు ఇవ్వండి, హైస్కూళ్లు ఇవ్వండని మేము ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఎవరైనా విన్నారా? అంతేకాదు అధ్యక్షా, రేషనలైజేషన్ అని పెట్టారు. దీని ద్వారా ఉన్న ఉర్దూ స్కూళ్లు మూతపడుతున్నాయి. డైట్ స్కూళ్లు మూతపడుతున్నాయి. అడిగితే వినే నాధుడు లేడు. పలకరించే వాడు లేడు. మొత్తం ఉర్దూ స్కూళ్లు మూతపడుతున్నాయి. సార్, ఈ రాష్ట్రంలో ఉర్దూ మాతృభాషగా కల్గిన వారు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని గవర్నమెంటే అంగీకరిస్తోంది. ఆ మాతృభాషలో వారు చదువుకోవడానికి ఏ మాత్రం స్కోప్ లేకుండా చేసి, ఎన్ని మాటలు చెప్పితే ఏమి లాభం సార్? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉందా? వారికి రిజర్వేషను పెంచదలచుకున్నారా? వాళ్ల విద్యాభివృద్ధి మీ గమనంలో ఉందా? సార్, చిన్న ఉదాహరణ చెపుతాను. కడపలో సైన్స్ అండ్ మ్యాథ్స్‌కు సంబంధించి జూనియర్ కాలేజ్ ఉంది. కడప అని ఎందుకు చెపుతున్నాను అంటే, కడప అంటే అటెన్షన్ వస్తుంది కాబట్టి. అక్కడ లెక్చరర్ లేడు. ఉన్న లెక్చరర్ హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ కావాలని ప్రయత్నం. కాబట్టి కడపలోని ఉర్దూ మీడియం జూనియర్ కాలేజ్ మూతపడింది. మిగతా జిల్లాల్లో పరిస్థితి ఎలా ఉందో తెలియదు. ఏమి సార్, మా పిల్లలు ఉర్దూ మీడియంలో బైపిసి, ఎం.పి.సి. కోర్సులు చదువుకోకూడదా? ఆ భాగ్యం మాకు లేదా? కర్నూలులో కె.వి.ఆర్. కాలేజ్ ఫర్ వుమెన్ ఉంది. అక్కడ కేవలం ఆర్ట్స్ సబ్జక్టే ఉంది. డిగ్రీలో ఆర్ట్స్ సబ్జక్టే, ఇంటర్మీడియేట్‌లో ఆర్ట్స్ సబ్జక్టే. ఎంపిసి, బైపిసి సబ్జక్టులు లేవు. డిగ్రీలో మ్యాథ్స్ లేదు, సైన్స్ సబ్జక్టులు లేవు. ఎందుకు మమ్మల్ని ఈ విధంగా వేధిస్తున్నారు? ఆ రకంగా మమ్మల్ని కార్నర్ చేసి సానుభూతి మాటలు అసెంబ్లీలో చెప్పితే ఏమి లాభం? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఉర్దూ మీడియంలో చదువుకునే వారికి సౌకర్యాలు కల్పించండి. ఎక్కడెక్కడ ముస్లిం జనాభా అధికంగా ఉందో అక్కడ సర్వే చేయించి, అక్కడ ఉర్దూ మీడియం జూ.కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఇవ్వండి. దీనికి హైకోర్టు అడ్డురాదే? ఏ కోర్టులు అడ్డు చెప్పవే? ఎందుకు చేయరు? రెండవది సార్.....

ఛైర్మన్ : కూర్చోండి. 15 నిమిషాలయిపోయింది.

శ్రీ ఎం.ఏ. గఫూర్ : సార్, ఇంతవరకు మాట్లాడిన వాళ్లు బయట నుండి మాట్లాడారు. నేను ఆవేదనతో హృదయం నుండి మాట్లాడుతున్నాను. నేను ఆ కమ్యూనిటీ నుండి వచ్చిన వాడిని. మీరు ఎక్కువ టైమ్ ఇవ్వాలి. మాట్లాడవద్దంటే కూర్చొంటాను.

సార్, నేను ఒక్కటే అడుగుతున్నాను. రిజర్వేషన్ విషయంలో హైకోర్టు ఈ రోజు అడ్డు వచ్చి ఉండవచ్చు. నేను అడుగుతున్నాను, if the Government is sincere, ఎస్సీ పిల్లలు చదువులో వెనుకబడి ఉన్నారు కాబట్టి వారికి హాస్టళ్లు పెట్టి చదివిస్తున్నారు. Yes, అవసరము. బి.సి. పిల్లలు వెనుకబడి ఉన్నారు, కాబట్టి హాస్టళ్లు పెట్టి మీరు చదివిస్తున్నారు. Very good. ఎస్టీ పిల్లల కోసం ఫెసిలిటీస్ ఇస్తున్నారు. Why can't for Miniorities? మైనార్టీల పిల్లల కోసం మీరు హాస్టళ్లు పెట్టారా? వారి పిల్లలను మీరు చదివిస్తున్నారా? పేదరికంలో మగ్గుతున్న ముస్లిం పిల్లల కొరకు మీరు హాస్టళ్లు పెట్టరు, సీట్లు ఇవ్వరు, కేవలం సానుభూతి మాటలు మాట్లాడి ఏమి ఉపయోగం? ఎందుకు హాస్టళ్లు పెట్టరు? హాస్టళ్లు పెట్టండి, రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టండి. ఉర్దూలో చదువుకునే వారికే కాకుండా తెలుగులో చదువుకునే వారికి కూడా మీరు అవకాశాలు కల్పించండి. ఆ విధంగా మీరు వారి యొక్క మేధాసంపత్తి పెంచితే మీకు మాట్లాడే నైతిక హక్కు వస్తుంది. ఉత్త సానుభూతి మాటలు మాట్లాడితే ఉపయోగం ఉండదు. కాబట్టి ముందుగా బడ్జెట్ అలొకేషన్ పెంచండి.

సార్, ఒక చిన్న ఉదాహరణ చెపుతాను. మైనార్టీల పట్ల అడ్మినిస్ట్రేషన్ ఎంత ఇన్‌డిఫరెంటుగా ఉందో చెపుతాను. ఈ మధ్య టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరిగింది 2003 డిఎస్‌సికి సంబంధించి. గౌ.ముఖ్యమంత్రిగారు వినాలి. 2003 డిఎస్‌సిలో ఉర్దూ మీడియంలో ఎస్సీ, ఎస్టీ, బిసి క్యాటగిరిల అభ్యర్థులు దొరకలేదు. అది మా తప్పు కాదు. ఉర్దూ మీడియంలో నేర్చుకున్న వారు రాలేదు. కాబట్టి డీ రిజర్వు చేయడానికి గవర్నమెంట్ జి.ఓ.నంబరు 45ను 2004 సంవత్సరంలో వచ్చింది. 2003 డిఎస్‌సిలో భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న పోస్టులను డీరిజర్వు చేసి, అవేలబుల్‌గా ఉన్న అభ్యర్థులతో ఫిల్ అప్ చేయమని జిఓలో చెప్పడం జరిగింది. గవర్నమెంట్ జిఓకు భిన్నంగా డైరక్టరు ప్రొసీడింగ్స్ ఇస్తారు--అటువంటి ఖాళీలు ఏమైనా ఉంటే, మూడు consecutive డిఎస్సీల వరకు వేచి ఉండవలసిందే, ఫిల్ అప్ చేయడానికి వీల్లేదని. ఎవరికి చెప్పాలి సార్ దీని గురించి? గౌ. విద్యాశాఖ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. దయచేసి పరిశీలించడమ్మా . ఈ రకంగా ఇన్‌డిఫరెంటుగా ఉంటే, ముస్లింల పట్ల ఏమైనా శ్రద్ధ ఉందా? వారి సంక్షేమం పట్ల ఏమైనా చిత్తశుద్ధి ఉందా? డైయిట్స్‌లో ఉర్దూ చెప్పే టీచర్లు లేరు, లెక్చరర్లు లేరు. డైట్‌లో ఉర్దూ చెప్పే వారు లేకపోతే, అక్కడ ట్రైనింగ్ పొంది బయటకు వచ్చి ఎట్లా ఉర్దూ పాఠాలు చెపుతారు సార్? తెలుగుమీడియంలో పాఠాలు చెప్పితే, పిల్లలు ఉర్దూలో అర్థం చేసుకోవాలంటే? ఎంత చిత్రం సార్? గవర్నమెంట్‌లో ఇంత చిత్ర విచిత్రాలు చేసుకుంటూ, మైనార్టీల అభివృద్ధి కోసం ఏమి మాట్లాడుతారు సార్?

అట్లాగే అధ్యక్షా, మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది. నోటులో చెప్పారు ఎన్ఎమ్ఎఫ్‌డిసి నుండి డబ్బులు వచ్చాయని. నేను మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్‌గారిని అడుగుతున్నాను ఆంధ్ర రాష్ట్రంలో రెండు జిల్లాలకు గాను ఒక్కొక్క జిల్లాకు కోటి రూ.ల చొప్పున వచ్చాయి. వచ్చి ఎంత కాలమయింది? మీరు ఎందుకు వాటిని రిలీజ్ చేయరు? మీ డబ్బులు కలుపుకుని మీ స్వంత పేర్లతో స్కీమ్‌లు పెట్టుకుని చేయండి మాకేమి అభ్యంతరం లేదు. కాని ఢిల్లీ నుండి డబ్బులు వచ్చి ఎంత కాలమైంది? కర్నూలు జిల్లాకు ఇంతవరకు ఒక్క పైసా రాలేదు. పోయిన శాసనసభ సమావేశాల్లో గౌ.ఆర్థిక మంత్రిగారు చెప్పారు రెండు క్వార్టర్లు రిలీజ్ చేశామని. నేను సవాలు చేస్తున్నాను జిల్లాలకు మాత్రం చేరలేదు. మీరు ఎక్కడ రిలీజ్ చేశారో, ఎక్కడ ఖర్చు పెడుతున్నారో నాకైతే

తెలియదు.  ఎందుకంటే మేము గ్రాస్‌రూట్ లెవెల్‌లో రిప్రజెంట్ చేస్తుంటాము కాబట్టి మాకు తెలుసు.  బడ్జెట్ రిలీజ్ ఉండదు. బడ్జెట్‌లో కేటాయింపు జరగదు.

సార్, వక్ఫ్ ప్రాపర్టీస్ విషయం చెపుతాను.  గతంలో శాసనసభ కమిటీ వేసినపుడు, ఆ కమిటీ ఈ ప్రాపర్టీస్ అన్నీ అధ్యయనం చేసి గవర్నమెంట్‌కు ఒక రిపోర్టు ఇచ్చింది.  తెలుగుదేశం గవర్నమెంటే ఉంది.  తెలుగుదేశం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో మాకైతే తెలియదు.  ఆ హౌజ్ కమిటీ రిపోర్టును ఇప్పుడైనా చదివి వినిపించమనండి.  హౌజ్ కమిటీ ఒక పార్టీకి సంబంధించిది కాదు కదా! It reflects the entire House.   ఈరోజున కోట్లాది రూపాయల విలువ చేసే వాల్యుబుల్ ప్రాపర్టీస్ దురాక్రమణకు గురయ్యాయి.  వాటిని కాపాడటానికి ఎవరికీ శ్రద్ధ లేదు.  రాష్ట్రంలో వక్ఫ్ ప్రాపర్టీస్‌ను కాపాడానికి మీరు ఏమి చర్యలు తీసుకున్నారు?  సార్, వెస్ట్ బెంగాల్‌లో వక్ఫ్ చట్టానికి ఒక చిన్న సవరణ చేశారు.  ఎవరైనా వక్ఫ్ ఆస్థుల్ని దురాక్రమణ చేస్తే, cognizable offence కింద చర్య తీసుకోవచ్చు అని ఒక చిన్న సవరణ చేస్తే, వేలాది మంది ఎన్‌క్రోచర్స్ వచ్చేసి వక్ఫ్ బోర్డు ముందు నిలబడి పర్మిషన్ల కొరకు అప్లయ్ చేసుకుని లీజుహోల్డర్స్ అయ్యారు.  అటువంటి చర్య తీసుకోండి.  మేము  డబ్బులు ఇవ్వమని చెప్పామా?  దాని గురించి ప్రభుత్వం ఎందుకు ఆలోచించదు?  ఎవరూ ఆలోచించకపోవడం వల్ల యధాస్థితిగా పోతున్నది.  నిడమానూరులో వేలాది ఎకరాల వక్ఫ్ ల్యాండ్స్ ఉన్నాయి.  వీటి అమ్మకాల గురించి ప్రభుత్వం జి.ఓ. ఇచ్చింది. కోట్లాది రూ.లు విలువ చేసే భూముల్ని  అయిదు, ఆరు లక్షల రూ.లకు అమ్ముకోవచ్చునని జి.ఓ. ఇచ్చింది.  అవి ప్రభుత్వ ఆస్థులు కావు. అటువంటప్పుడు ప్రభుత్వం ఎట్లా అనుమతి ఇస్తూ జి.ఓ. ఇస్తుంది?   ఇది చాలా అన్యాయం.  కాబట్టి మీరు ఏమి చెప్పినా కాని చిత్తశుద్ధి ఉండాలని చెపుతున్నాను.

చివరగా అధ్యక్షా, ముస్లింల డైవర్స్‌డ్ వుమెన్ గురించి నోటులో చెప్పారు.  అయ్యా !  మీకు చిత్తశుద్ధి ఉంటే మీరు అటువంటి వారికి ఎంత మందికి డబ్బు ఇచ్చారో చెప్పండి.  అసలు మన రాష్ట్రంలో ముస్లిం డైవర్స్‌డ్ వుమెన్ ఎంత మంది ఉన్నారు? ఎంత మంది అడుక్కొని తింటున్నారు?
మ.1.10

కాని మీ వక్ఫు బోర్డులో పైస పెట్టరు.  ఒకసారి రూ.31 లక్షలు ఎలాట్ చేస్తారు.  అవి లాప్స్ అయిపోగానే మళీ రూ.31 లక్షలు ఎలాట్ చేస్తారు.  ఈ రకంగా పేరు చెప్పడానికే ఈ స్కీముని పెడతారు గాని, చిత్తశుద్ధితో దీనిని అమలు చేయడం లేదు. అసలు గవర్నమెంటుకి చిత్తశుద్ధి ఉందా?  ఖర్చు పెట్టడం లేదు.  అట్లాగే, మసీదులు, చర్చిలు నిర్మాణం కోసం కూడ .

మా దురదృష్టం ఏమిటో గాని ఓట్ల కోసం కాంగ్రెసు వారికి ప్రేమ ఉంటుంది, తెలుగుదేశం వారికి ప్రేమ ఉంటుంది. మసీదులు, చర్చిలు, షాదీఖానాలు పెంచుతామని అంటారు.  ఇప్పుడు ఈ గవర్నమెంటు వచ్చింది.  అయితే పాత గవర్నమెంటు ఏం చేసిందంటే, 2 సంవత్సరాల వరకూ తీసుకోలేనంత  శాంక్షను ఇచ్చారు.  డబ్బు ఇవ్వలేదు, శాంక్షను ఇచ్చారు.  అవి ఉన్నాయి కాబట్టి, కొత్తగా ఇవ్వము అని ఇప్పుడు వీరు చెబుతున్నారు.  ఆ  డబ్బులు ఆగిపోయాయి.  దుకాన్-మకాన్ స్కీము పోయింది. ఉండే రోష్నీ వంటి స్కీమ్సు పోతున్నాయి.  ఉండే డబ్బులు పోతున్నాయి.  ఉండే డబ్బులు ఖర్చు పెట్టడం లేదు.  బడ్జెటు పెంచరు. స్కూల్సులో టీచర్సును రిక్రూట్ చెయ్యరు.  కొత్త హాస్టల్సు పెట్టరు.  స్కూల్సు పెట్టరు.  మరింక మైనారిటీస్ కోసం ఏం పని చేస్తున్నారు?  దయచేసి ముఖ్యమంత్రి గారిని కోరేది, 8 శాతం రిజర్వేషనుపై ఒక స్పష్టమైన సందేశం, ఒక హామీ ఇవ్వాలని, అది మీ బాధ్యతగా ఏం చేస్తారో చెప్పాలి.  మిగతా ఈ బడ్జెటు రూ.200 కోట్లకైనా పెంచాలని అడుగుతున్నాను.  రూ.45 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాము.  రూ.200 కోట్లు అంటే ఆఫ్టరాల్ ఒక పాయింటు లోనే ఉంటుంది.  పాయింట్ 1 లేక పాయింట్ 3 ఉంటుంది. దయచేసి, ఆ రకంగా నిధులు ఇవ్వాలని అలాగే 'డైట్సు' లోను, టీచర్సు విషయంలోను న్యాయం చెయ్యాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ షేక్ నాసర్ వలీ (విజయవాడ, వెస్ట్) : అధ్యక్షా, ఈ నాడు మైనారిటీల రిజర్వేషను అందని ద్రాక్షలాగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేశామని చెబుతున్నారు. మరి ఈ రిజర్వేషన్సు ముందు రాష్ట్రంలో మైనారిటీస్ గురించి ప్రభుత్వం సర్వే కోసం పంపినపుడు వారు ఏ పద్ధతులలో రికార్డు సబ్మిట్ చేశారనేది హైకోర్టు చెప్పిన దానిలో మనకు తేటతెల్లం అవుతుంది. రాష్ట్రంలో ఎస్సిల కంటే సుబ్బరంగా ఉన్న పరిస్థితి మైనారిటీ వర్గాలకు ఉందని చెప్పినట్లు తేటతెల్లం అయింది. ఆచరణలో కర్ణాటకలో గాని, తమిళనాడులో గాని, కేరళలో గాని మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్సు కొనసాగుతూ ఉంటే కనీసం ఆ రాష్ట్రాల నుంచి సమాచారం తెప్పించుకుని దీనిని అమలు చేయడానికి ప్రయత్నించి ఉండాలి. కోర్టులలో పెడితే గతంలో చూశాము. అటువంటి పరిస్థితి రాకుండా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని వెళ్లివుంటే బాగుండేది. వేరే ఆలోచన ఏమైనా కాంగ్రెసుకు ఉందా అంటే ముఖ్యమంత్రి గారు లేదని, చిత్తశుద్ధితో మైనారిటీలకు ఈ రాష్ట్రంలో ముందుగా రిజర్వేషన్సు తీసుకురావాలని వారు కూడా కుతూహలంతో పని చేశారు. ఈ రోజు హైకోర్టు టైము ఇచ్చింది. దానికి ఈ టైము పాటించకపోవడానికి, సుప్రీం కోర్టుకు వెళ్లడానికి ఏ మోతాదులో ఆలోచనా విధానం చేయాలన్నది పకడ్బందీగా చేయాల్సిన అవసరం ఉంది.

ఈ వేళ మైనారిటీల స్కూల్సు ఏ పరిస్థితిలో ఉన్నాయో చూడాలి. బిసి, ఎస్సి, ఎస్టిలకు హాస్టల్సు 10వ తరగతి వరకూ ఉన్నా వీటి గురించి రాష్ట్ర ప్రభుత్వం నిక్కచ్చిగా మైనారిటీ హాస్టల్సు గురించి ఆలోచించి, చదువు చెప్పించడానికి విద్యావిధానంలో ఎంతో వెనుకబడి ఉన్న పరిస్థితి మైనారిటీలకు ఉంది. మైనారిటీ స్కూళ్లకు ఉంది. అలాగే ఉర్దూ టీచర్సు పోస్టుల్లో తెలుగు టీచర్సును వేస్తే, వారు తెలుగులో చెబితే ఉర్దూలో అర్థం ఎట్లా అవుతుందో ఆలోచించాలి.

మైనారిటీల దుస్థితి ఎలా ఉందో తెలుగుదేశం వారు మాట్లాడేరు. టిఆర్ఎస్ వారు మాట్లాడేరు. ఈవేళ వారి జీవన పరిస్థితి గురించి చూస్తే, ఒక చిన్న గదిలో 4 నుంచి 6 కుటుంబాలు నివసిస్తూ ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ రిజర్వేషన్సును మనం ఏ విధంగా కొనసాగించాలి, అమలు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేది చూడాలి. అంతకంటే ముందు సుప్రీం కోర్టు లో విజయం సాధించడానికి ఇతర రాష్ట్రాలలో ఉన్న నమూనాలను తీసుకుని వెళ్లి, ప్రయత్నం చెయ్యాలి. ఈవేళ గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది చేతివృత్తిదారులు ఉన్నారు. అనేకమంది బళ్ల మీద అరటికాయలు అమ్ముతూ, సైకిల్ మెకానిక్కులు గా ఉంటున్నారు. వారి జీవన విధానంలో మార్పు వస్తే, మెరుగు అయితే ఉద్యోగం సంపాదించే పరిస్థితి ఉంటుంది. విద్యావిధానం వెనకబడితే ఉద్యోగం లభించదని మనకు తెలిసిన విషయమే. ఈ రోజు ముఖ్యంగా మైనారిటీ వర్గాల విద్యార్థులకు రిజర్వేషన్సు కల్పించారు. ఇలా రిజర్వేషను కల్పించడం వల్ల మా పరిస్థితి ఏమిటని, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వారికి ఎటువంటి నష్టమూ కలగకుండా రిజర్వేషను విధానం వారు జాయిన్ అయిన స్కూల్సులో కొనసాగించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ ఆశతో ఉన్న మైనారిటీ వర్గాలకు ఈవేళ కోర్టులు చెప్పినట్లు మొత్తం మీద 50 శాతం అంటూ దృష్టిలో పెట్టుకుని రద్దు చేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న మైనారిటీ వర్గాల స్థితిగతులను ప్రభుత్వం లెక్కలు సేకరించవచ్చు. వారి ఆర్థిక పరిస్థితులను చూడవచ్చు. ఈ రోజు కొంతమంది చెబుతున్నారు, మునిసిపల్ ఎలక్షన్సు అని, మరొకటని. ఆ ఆలోచన సరి కాదు. ఇది తొందరపాటు చర్య. వారికి రిజర్వేషన్సు ఎలా కల్పించాలని ప్రభుత్వం చూస్తోంది. ఈవేళ చెప్పిన వారంతా రానున్న కాలంలో రిజర్వేషన్సు విషయంలో ఎంత గట్టిగా మాట్లాడేరో అంత గట్టిగా ఈ రిజర్వేషన్సు విధానంలో సమర్థిస్తారని, సపోర్టు చేస్తారని ఆశిస్తున్నాము. బిసిలు 51 శాతం కాదు. ఇతర రాష్ట్రాలలో కూడా జరుగుతోంది. ఆ విధానాన్ని ఈ రాష్ట్రంలో ఈ అణగారిన మైనారిటీ వర్గాలకు విద్యావిధానంలో గాని, ఉద్యోగ విధానంలో గాని రిజర్వేషన్సు కల్పించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది.

విజయవాడ నగరంలో పాపులేషన్ 2-3 లక్షలు ఉంది. వారికి ఒక్క హైస్కూలు మాత్రమే ఉంది. 10వ తరగతి వరకూ మాత్రమే అక్కడ ఉంది. 2 నుంచి 4 స్కూల్సుకు సరిపడా విద్యార్థులు పక్క ప్రాంతాలకు 10వ తరగతి చదివిన వాళ్లు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. కాబట్టి కాలేజీలను పెంచవలసిన అవసరం ఉంది. జూనియర్ కాలేజీలను పెంచాల్సిన అవసరం ఉంది.

మైనారిటీలకు బహుభార్యాత్వం ఉంది అని చెప్పారు. గతంలో ఉండేది. కాని ఇప్పుడు ముస్లిం స్త్రీలు అందుకు అంగీకరించడం లేదు. గతంలో 20-25 సంవత్సరాల పరిస్థితి అది. ఇప్పుడు ఇద్దరు పిల్లల తర్వాత ఆపరేషన్లు చేయించుకుంటున్నారు. లెక్కలు తియ్యాలి. ఓటింగ్ 50 శాతం అని జనాభా ప్రాతిపదికన చెప్పడం సరైనది కాదు. ఈ నాడు దేశంలో మైనారిటీ వర్గాలు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ పిల్లలను ఏ విధంగా పోషించుకోవాలి అని, ఏ విధంగా ఉత్తీర్ణులను చేయాలి అని పెద్ద ఎత్తున అనేకమంది బయటకు వచ్చి, ఇలాంటి విషయాలలో జోక్యం చేసుకుంటున్నారు.
మ.1.20

కాబట్టి ఈ రాష్ట్రంలో ఈ కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానాన్ని విజయవంతం చేయాలంటే, అన్ని పక్షాల సహకారాన్ని తీసుకుని సుప్రీం కోర్టులో మనం కేసును గెలిచే విధంగా పగడ్బందీగా చర్యలను తీసుకోవాలి. కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ వుంది, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ వుంది. తెలంగాణా రాష్ట్ర సమితి నాయకులు చెప్పినట్లుగా అవసరమైతే రాజ్యాంగాన్ని మార్చయినా సరే రిజర్వేషన్లను అమలు చేసే విధంగా చర్య తీసుకోవాలి. మైనారిటీల దుస్థితిని బాగు చేయడానికి సరియైన చర్యలు తీసుకోవాలి. మైనారిటీల స్థితిగతులను మెరుగుపరచడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఎటువంటి పథకాలను రచించాలనే విషయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టి రిజర్వేషన్ల అమలును కొనసాగించడానికి సరియైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా మైనారిటీలకు కల్పిస్తున్న రిజర్వేషన్లకు అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులను చేసి, అధిక నిధులను మంజూరు చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ఇతోధికంగా కృషి చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, మైనారిటీ రిజర్వేషన్ల మీద ఈనాడు ఈ విధంగా చర్చను ఏర్పాటు చేసినందుకూ, చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశం కల్పించినందుకూ తమకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మొన్న బి.ఎ.సి.లో చాలా క్లియర్‌గా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏ రోజు సబ్జక్ట్ ఆ రోజు కంప్లీట్ చేసుకోవాలని, మినిస్టర్ రిప్లయ్ కూడా అదే రోజు కంప్లీట్ అయిపోవాలని అనుకున్నాము. మరి ఇప్పుడు 1.30 అయిపోతోంది, మినిస్టర్ రిప్లయ్ ఇస్తారా లేదా ? మేము మొదటి నుంచీ చెబుతున్నాము, చాలా సబ్జక్ట్‌లు రావాలి. ఇవాళ మనకు ఎజెండాలో పోస్ట్ అయిన సబ్జక్ట్ బి.సి. వెల్ఫేర్ ఇంకా రాలేదు. అది మళ్లీ పోస్ట్‌పోన్ అయితే ఎప్పటికో కాని రాదు. ఎప్పటి సబ్జక్ట్ అప్పుడు క్లోజ్ చేసేస్తే చాలా సబ్జక్ట్‌లు వస్తాయి. మరి ఏం చేయబోతున్నారనేది కొంచం క్లియర్‌గా చెప్పండి.

శ్రీ కె.రోశయ్య : సర్, వారు చెప్పిన మాట వాస్తవం, అందరమూ అంగీకరించాము. ఏ రోజు సబ్జక్ట్‌లు ఆ రోజే కంప్లీట్ చేసుకోవాలని, మధ్యాహ్నం 1.30 కల్లా వాయిదా వేసుకోవాలని కూడా అనుకున్నాము. మనకున్న వ్యవధిలో ఇంకా ఎంతమంది సభ్యులు మాట్లాడవలసిన వాళ్లు వున్నారో నాకైతే ఐడియా లేదు. వెంటనే జవాబు చెప్పాలంటే, ప్రభుత్వం వైపు నుంచి 15 నిమిషాలు సమాధానం చెప్పి అనుకున్నట్లుగా ముగిస్తాము. ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, నేను గత అసెంబ్లీ సమావేశాలలోనే చెప్పడం జరిగింది. చాలా మంది సభ్యులు ఈ విషయాల మీద మాట్లాడారు. కాబట్టి నాకు కూడా సఫీషియంట్‌గా టైమ్ ఇవ్వాలని తమరిని కోరుతున్నాను. గత సమావేశాలలో ఈ

రిజర్వేషన్ల మీద చట్టం ప్రవేశపెట్టినపుడు నేను ఆ రోజే అడగడం జరిగింది. మీరు చాలా తొందరపాటుతో ఈ బిల్లును తీసుకొస్తున్నారు, ఇది న్యాయస్థానంలో నిలబడదు, ఆలోచన చేయండని ఆ రోజు చిలుకకు చెప్పినట్లుగా ఈ ప్రభుత్వానికి చెప్పాను. కాని ప్రభుత్వం ఆ రోజు వినలేదు. ఎంతసేపూ వారి దృష్టి మొత్తం మైనారిటీ సంక్షేమం మీద కాకుండా మైనారిటీ ఓట్ల మీద వుంది.

ఆ రోజున మీరు తొందరపడ్డారు. ముస్లింలకు మతపరమైన గుర్తింపు తప్ప, క్యాస్ట్ పరమైన గుర్తింపు లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (1) ప్రకారం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతోంది. క్యాస్ట్ ఆధారంగా, సామాజిక వర్గ ఆధారంగా రిజర్వేషన్లు వున్నాయి కాబట్టి మీరు చేస్తున్న చట్టం కాని, తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కాని కోర్టులో నిలబడదని ఆ రోజునే ప్రభుత్వానికి చెప్పాను. కాని అర్జునుడి దృష్టంతా చెట్టు మీద వున్న పిట్టపైన వున్నట్లుగా, ఆ రోజు ప్రభుత్వం దృష్టంతా ఓట్ల మీదే వుంది. కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఓట్లే కాబట్టి, అధికారమే కాబట్టి, పదవులే కాబట్టి, వారి లక్ష్యమంతా అక్కడే వుంది కాబట్టి నిజంగా సామాజికంగా ఇది నిలబడదని చెప్పినా వారు వినిపించుకోలేదు.

హైకోర్టు రెండు సార్లు దీనిని కొట్టేసింది. ఒకసారి ఆర్డినెన్స్‌ను కొట్టేసింది. ముందర జి.ఒ.ను, ఆ తరువాత ఆర్డినెన్సునూ కొట్టేసింది. హైకోర్టు రెండు సార్లు తీర్పునిచ్చింది. గతంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం కంటే మించకూడదని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన దృష్ట్యా మీరు తీసుకొచ్చిన రిజర్వేషన్లు చెల్లవని కోర్టు చెప్పింది. మీరు ఏర్పాటు చేసిన బి.సి. కమీషన్ సమగ్రంగా లేదని చెప్పడం జరిగింది. రెలిజియన్ ఆధరంగా ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం తప్పని హైకోర్టు చెప్పడం జరిగింది.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మిత్రులు కిషన్ రెడ్డి గారిని ఒక విషయం అడుగుతున్నాను. ఒకవేళ మేము డ్రాఫ్ట్ చేసిన దాంట్లో తెలిసో, తెలియకో పొరపాట్లు జరిగి వుంటే, మీ సలహా తీసుకుని రీ-డ్రాఫ్ట్ చేస్తాము. మీరు రిజర్వేషన్లకు అనుకూలంగా వున్నారా ? మీరు అనుకూలంగా వుంటే 5 శాతం రిజర్వేషన్లు ఇద్దామని అనుకుంటున్నాము. మీ సలహా తీసుకుని దానిని రీ డ్రాఫ్ట్ చేస్తాము. కోర్టులో అక్షింతలు పడకుండా వుంటేటట్లుగా మీరు సలహా ఇవ్వండి, ఆ ప్రకారంగా చేద్దాము. మీరు మీ పాయింట్ చెప్పండి, మీరు రిజర్వేషన్లకు అనుకూలమా, వ్యతిరేకమా ? బయట వార్తల్లో చూస్తే ఇది పనికి రాదని మీ అగ్ర నాయకత్వం చెబుతోంది. మీరు కూడా స్పష్టంగా మీ ధోరణి ఏమిటో చెప్పండి. మీరు ఎందుకు అట్లా అంటున్నారని నేను అనడం లేదు. మీ విధానం మీకు వుండవచ్చు. అసలు మీ ఆలోచన ఏమిటి ? డ్రాఫ్టింగ్ సరిగా వుండాలనా ? హైకోర్టు తప్పు పట్టకుండా వుండేలా చూడాలనా ? ఆ విషయం ముందు మీరు స్పష్టం చేయండి.

మ.1.30

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు చాలా తొందర పడుతున్నారు. నేను గత సమావేశాల్లో ఈ రిజర్వేషన్స్ కల్పించేప్పుడు మాట్లాడిన అంశాలను గుర్తు చేస్తాను. భారతీయ జనతాపార్టీ మత పరమైన రిజర్వేషన్స్‌ని వ్యతిరేకిస్తోంది. ఈ విధంగా రిజర్వేషన్స్ కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని చెప్పాము. నేను సభలో ప్రస్తావించిన అంశాలనే చాలా వరకు హై కోర్టు పునరుద్ఘాటించిందని చెపుతున్నాను. ముస్లీంలకు రిజర్వేషన్స్ కల్పించడం పొరపాటు అని హై కోర్టు చెప్పింది. ముస్లీంలను బి.సి. క్యాటగిరి క్రింద రిజర్వేషన్స్ ఇచ్చి, ఏ శాస్త్రీయమైన కారణాలు బి.సి. కమీషన్ హై కోర్టులో ప్రొడ్యూస్ చేయలేదని చెప్పింది. రాష్ట్ర హై కోర్టు తీర్పుతో ఈ ప్రభుత్వ ఒకసారి బోర్ల పడింది. మరోసారి వెల్లికిలా పడింది. ప్రభుత్వం సుప్రీమ్ కోర్టుకి వెళతామని అంటోంది. మీరు బి.సి.ల సెంటిమెంట్స్ అర్థంచేసుకోవాలి. సుబ్రహ్మణ్యం కమీషన్ రిపోర్టు వాస్తవాలకు విరుద్ధంగా ఉంది. అది తప్పుల తడకఅని తెలియజేస్తున్నాను. ఓట్ల కోసం, సీట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకి వెళతానంటోందే తప్ప మైనారిటీల సంక్షేమ కోసం కాదని తెలియజేస్తున్నాను. వాస్తవాలను గ్రహించాలని కోరుతున్నాను. మీరు చేస్తున్న ఈ మతపరమైన రిజర్వేషన్స్ వల్ల, మత విద్వేషాలు రగిలే ప్రమాదం ఉంది. దీన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. గత సమావేశాల

సందర్భంగాప్రభుత్వం యొక్క ఆలోచనలు మంచివి కావని చెప్పాను. ఇప్పటికైనా మీరు ఆలోచన చేయండి. మెజారిటీ ఉందని మీరు చట్టం చేశారు. కోర్టులో కేసు ఉన్నప్పటికీ, సబ్ జుడీస్ అవుతున్నా చట్టాన్ని చేశారు. ఆర్డినెన్స్ని ఇప్పటికే సవాలు చేయడం జరిగింది. సబ్ జుడిస్ అవుతున్నా సభలో చట్టం చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. 1947 లో డా. బి.ఆర్. అంబేద్కర్ గారు, ఆయన అధ్యక్షతన జరిగిన రాజ్యాంగ సభ చర్చలో మత పర మైన రిజర్వేషన్స్ని వ్యతిరేకించిన విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇది లౌకిక పరమైన, మత పరమైన రిజర్వేషన్ అని రాజ్యాంగ వ్యతిరేకమని తెలియజేస్తున్నాను. ముస్లీమ్ మైనారిటీల సంక్షేమానికి మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయి. వాటిని స్ట్రెంథెన్ చేయండి. వాటికి అన్ని విధాలైన సహాయం అందించి, ముస్లీమ్ పేదలకు విద్యా విషయమై అన్ని సహాయ సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని కోరుతున్నాను.

రోశయ్య గారు మీరు రిజర్వేషన్స్కి అనుకూలమా, కాదా అని నన్ను అడిగారు. భారతీయ జనతాపార్టీ రిజర్వేషన్స్కి అనుకూలమే. కానీ మతపరమైన రిజర్వేషన్స్ కాకుండా, ముస్లీమ్స్లో ఉన్న పేద వారిని గుర్తించి, వెనుకబడిన వారిని గుర్తించి, మిగతా కులాల వారి లాగానే వెనుక బడిన వర్గాల వారిని గుర్తించి ఇ.బి.సి. గా చేసి చట్టాన్ని తీసుకురండి. లౌకిక దేశంలో మతపరమైన రిజర్వేషన్స్ని తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధం. వీరి గురించి ఆలోచించి ఒక క్యాటగిరి క్రింద రిజర్వేషన్ తీసుకు రండి. అప్పుడు సమగ్రంగా ముస్లీమ్స్ని అభివృద్ధి చేసిన వారం అవుతాము.

బి.సి. స్కాలర్షిప్స్ విషయమై ఆలోచించాలి. రిజర్వేషన్స్ కారణంగా ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సుల ఫీజుల రీఇంబర్స్మెంట్ రూ. 30 వేల వరకు ఉంటుంది. బి.సి.లకు రూ. 2లక్షల 50వేలు సంవత్సరాదాయంగా పెట్టారు. బి.సి. సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ 12 పేజీల నోట్ ఇచ్చారు. వాస్తవంగా చూస్తే అందులో ఏమీ లేదు. బి.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ క్రింద నాలుగు పేజీలు వ్రాశారు. ఈ 12 పేజీల నోట్ చూస్తే ముస్లీం లకు అన్యాయం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రభుత్వం వచ్చి ఒకటిన్నర సంవత్సరాలైనా ఇంత వరకు ఒక్క సంక్షేమ కార్యక్రమమైనా తీసుకొందా అని అడుగుతున్నాను. హైదరాబాద్ నగరంలో మైనారిటీస్ వెల్ఫేర్కార్పోరేషన్ ద్వారా 2003-04వ సంవత్సరానికి తీసుకొన్న టార్గెట్ ఏమిటి? ఎంత ఎఛీవ్ చేసింది అన్న వివరాలు నా దగ్గర ఉన్నాయి. 2003-04వ సంవత్సరాన్ని తీసుకొంటే, డిస్ట్రిక్ట్ మైనారిటీస్ కార్పోరేషన్ ద్వారా 3320టార్గెట్గా పెట్టుకొంటే, అందు సాంక్షన్ చేసినవి1,278. అందులో గ్రౌండ్ అయినవి 900 మాత్రమే. 2005వ సంవత్సరంలో టార్గెట్ 2,311కాగా, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ హైదరాబాద్ వారి ద్వారా మంజూరైనవి 482, అందు గ్రౌండ్ అయినవి 'జీరో'. హైదరాబాద్లో ఒక్క స్కీమ్ కూడా గ్రౌండ్ కాలేదు. దీన్ని బట్టి చూస్తే మైనారిటీలపై ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్ధమౌతోంది. ప్రజల్లో చిచ్చు పెట్టడం తప్ప మరొకటి కాదు. మైనారిటీ పేదలకు కార్యక్రమాలు రూపొందించి అమలుచేయండి. ఈ దేశంలో సుహృద్భావ వాతావరణాన్ని తీసుకురావాల్సి ఉంది. ఆ రకంగా మీరేమి చేస్తున్నారని అడుగుతున్నాను. ఏ రకమైన సంక్షేమం కోసం పాటుపడుతున్నారు. గత 58 సంవత్సరాలుగా ముస్లీమ్స్ని మోసము చేశారు. ఇంకా మోసం చేయడానికే 12 పేజీల నోట్ ఇచ్చి చేస్తున్నారు. ఇప్పటికైనా వాస్తవ దృక్పథంతో ఉండాలని కోరుతున్నాను. మోసం చేసే ఆలోచనను విరమించుకొని సంక్షేమ కార్యక్రమాలను యింప్లిమెంట్ చేయాలి. వెనుకబడిన ముస్లీమ్ల సంక్షేమం కోసం కార్యక్రమాలను చిత్త శుద్ధితో అమలు చేయాలి. రిజర్వేషన్స్ ద్వారా జరిగేది ఏమీ లేదు. సుప్రీం కోర్టుకి మీరు ఏరకంగా వెళుతున్నారు. మీరు రిజర్వేషన్స్ తీసుకురావాలని అనుకొంటున్నారు. అది సుప్రీం కోర్టులో నిలవదని నేను సభా ముఖంగా చెపుతున్నాను. మీరు ఇ.బి.సి. క్యాటగిరి క్రింద ముస్లీం, పేద వారికి రిజర్వేషన్స్ కల్పించి అమలు చేయాలి. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

CHAIRMAN : The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Thursday, the 08th December, 2005.

(The House then adjourned at 1.38 p.m. to meet again at 8.30 a.m. tomorrow i.e. on Thursday, the 08th December, 2005.)